RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

తెలంగాణ తల్లి

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



వరద ప్రభావిత ప్రాంతాల్లో సిఎం రేవంత్ ఏరియల్ సర్వే

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :133 శుక్రవారం , ఆగుష్టు 29, 2025, పేజీలు -20 వెల :5/-

## ట్రంప్ టారిఫ్‌లకు కౌంటర్.. 40 దేశాల్లో భారత్ స్పెషల్ ప్రోగ్రామ్స్




న్యూఢిల్లీ, ఆగస్టు 28: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలు నిన్నటి నుంచి అమల్లోకి వచ్చిన వేళ భారత్ కౌంటర్ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ అదనపు టారిఫ్‌లు, జరిమానాలతో తక్షణం ప్రభావితమయ్యే రంగాలను రక్షించుకునేందుకు మోదీ సర్కార్ చర్యలు చేపట్టింది. మన జౌళి వస్తువులు, దుస్తులు, జెమ్స్, ఆభరణాలు వంటి ఎగుమతులపై 40 దేశాల్లో ప్రత్యేక ప్రోగ్రామ్‌లు నిర్వహించబోతున్నట్టు అధికారిక వర్గాలు వెల్లడించాయి. - మిగతా2లో

# అల్లుడు స్వాతిముత్యం.. మామ ఆణిముత్యం

- గోదావరి జలాల తరలింపులో శ్రీపాద కీలకం
- ఈ మూడింట్లో నిర్మాణ,నిర్వహణ లోపాలు ఉన్నాయి
- కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా అదే
- అల్లుడు స్వాతిముత్యం..మామ ఆణిముత్యం అంటూ సెటైర్లు
- వరద ప్రభావిత ప్రాంతాల్లో సిఎం రేవంత్ ఏరియల్ సర్వే



పెద్దపల్లి,ఆగస్టు 28 : గోదావరి జలాలను తెలంగాణలో ఎక్కడికి తరలించాలన్నా ఎల్లంపల్లి ప్రాజెక్టు కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌తో కలిసి వరదప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో వచ్చిన వరదలతో పలువురు చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం శ్రీపాద ఎల్లంల్లిని పరిశీలించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. స్ట్రాటజిక్ లోకేషన్‌తో



కట్టిన ప్రాజెక్టు శ్రీపాద ఎల్లంపల్లి అని.. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉందన్నారు. నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే ఎల్లంపల్లి దశాబ్దాలుగా నిలబడిందని పేర్కొన్నారు. మేడిగడ్డ పనికిరాకుండా పోయింది. మేడిగడ్డ రిపేరు చేయకుండా.. - మిగతా2లో

## భారీ వర్షాలతో ప్రాణనష్టం జరక్కుండా చర్యలు




మెదక్,కామారెడ్డిల్లో వదరల పరిస్థితిపై ఆరా అధికారులతో మంత్రుల వీడియో కాన్ఫరెన్స్

## భారీ వర్షాలపై ప్రభుత్వం అప్రమత్తం

2

## అల్పపీడనంతో అతలాకుతలం

- కామారెడ్డి,మెదక్ జిల్లాల్లో తీరని నష్టం రోడ్లు,
- కల్వర్లుకు గండ్లు..రాకపోకలు అంతరాయం
- నీట మునిగిన దాదపు అన్ని పంటలు
- ఊళ్లన్నీ చెరువుల్లా మారడంతో ప్రజల అవస్థలు
- డ్రోన్ల ద్వారా ఆహార పొట్లాల అందచేత ముమ్మరంగా సహాయక కార్యక్రమాలు



నిజామాబాద్,ఆగస్ట్28:అల్పపీడనం అతలాకుతలం చేసింది. అల్పపీడన ప్రభావంతో కామారెడ్డి, మెదక్, నిర్మల్ జిల్లాల్లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు కుంభవృష్టి కురియడంతో భారీ నష్టం జరిగింది. చెరువుల, కాలువులు పొంగిపొర్లాయి. కల్వర్లు, రోడ్లు తెగాయి. ముఖ్యంగా కామారెడ్డి, మెదక్ జిల్లాలు భారీ వర్షాలతో ఉక్కిరిబిక్కిరి అయ్యాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లోనూ అత్యంత భారీ వర్షాలు కురిశాయి. భారీ వర్షాల నేపథ్యంలో కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. కామారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి.



## రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా వినాయకచవితి

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రేవంత్ దంపతులు

జూబ్లీహిల్స్ నివాసంలో కుటుంబ సమేతంగా గణపతి పూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. 2

## ఆలస్యంగా విధులకు ఉద్యోగులు

### చర్యలు తప్పవని హెచ్చరించిన మంత్రి తుమ్మల



హైదరాబాద్,ఆగస్టు 28 : ఉద్యోగలు తరచూ ఆలస్యంగా విధులకు రావడంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో తన మంత్రిత్వ శాఖ పరిధిలోని శాఖలు మరియు కార్పోరేషన్ల ఉద్యోగుల హాజరుపై మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. ఉదయం 10.40 వరకు కూడా తమ విధులకు హాజరుకాక పోవడంపై మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరుకాని ఉద్యోగుల నుండి వివరణ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రేపటి నుండి ఉద్యోగులంతా ఉదయం 10.30 గంటలకు వరకు విధులకు హాజరుకావాలని, హాజరుకాని ఉద్యోగులపై శాఖ పరమైన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఉద్యోగులంతా రైతులకు అందుబాటులో ఉండేవిధంగా పనిచేయాలని, రైతులకు కావాల్సిన టార్పలిన్లు అందుబాటులో ఉంచాలని, పంటలు తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. యూరియా పరిస్థితులపై సమీక్ష నిర్వహించిన మంత్రి.. రాష్ట్రానికి వస్తున్న యూరియాను డిమాండ్ ఎక్కువగా ఉన్న జిల్లాల వారిగా కేటాయించాలని, అలాగే నిన్న జిల్లాలలో కురిసిన భారీ వర్షాలకు జరిగిన పంట నష్టం వివరాలు త్వరగా సేకరించాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపిని ఆదేశించారు.

## రెండ్రోజులు పాటు విద్యాసంస్థలకు సెలవులు

ఉమ్మడి జిల్లాలో భారీ వర్షంతో జలమయం

అసవరమైతే తప్ప బయటకు రావద్దన్న కలెక్టర్



## వరదల్లో చిక్కుకున్న ఐదుగురిని కాపాడిన ఆర్మీ

కరీంనగర్,ఆగస్ట్28 :సిరిసిల్ల జిల్లాలో వరదలో చిక్కుకున్న ఐదుగురిని ఆర్మీ సిబ్బంది రక్షించారు. గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఎగువ మానేరు ప్రాజెక్టుకు అవతలివైపు పశువులను మేపేందుకు బుధవారం ఐదుగురు వ్యక్తులు వెళ్లారు. ఒక్కసారిగా వరద రావడంతో వారంతా అక్కడే చిక్కుకున్నారు. విషయం తెలుసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ తక్షణమే స్పందించారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో మాట్లాడి రెండు హెలికాప్టర్లను తెప్పించారు. ఈక్రమంలో వరదలో చిక్కుకున్న వారిని గురువారం ఆర్మీ అధికారులు రెండు హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతానికి తరలించారు. సహాయక చర్యలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు.



తెలంగాణ డీజీపీ జితేందర్

## భారీ వర్షాలతో వేగంగా సహాయక చర్యలు

హైదరాబాద్, ఆగస్టు28 : రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉన్నామని తెలంగాణ డీజీపీ జితేందర్ పేర్కొన్నారు. భారీ వర్షాలతో ఇబ్బంది పడుతున్న వారిలో ఇప్పటివరకు రెండు వేల మందిని రెస్క్యూ చేశామని తెలిపారు. ఎయిర్‌ఫోర్స్, ఆర్మీ సహాయంతో రెండు హెలికాప్టర్ల ద్వారా రెస్క్యూ చేశామని వెల్లడించారు. రెండు వేల మంది సిబ్బందితో ఎస్డీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేసి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టామని చెప్పుకొచ్చారు, ఎన్డీఆర్ఎఫ్‌కు దీటుగా ఎస్డీఆర్ఎం టీమ్స్ పని చేస్తున్నాయని ఉద్ఘాటించారు డీజీపీ జితేందర్. తెలంగాణలో ఎన్డీఆర్ఎఫ్‌తో పాటు ఎస్డీఆర్ఎఫ్ కూడా రెస్క్యూ చేస్తోందని తెలిపారు. - మిగతా2లో

### రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం

## ఎదురుపడ్డ ప్రత్యర్థులు..




సిరిసిల్లలో వరద ప్రభావిత ప్రాంతాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పరిశీలించారు. అయితే ఈ సమయంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. నర్మాల ప్రాజెక్ట్ దగ్గరకు కేటీఆర్, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ (%దీుఖఅఇఆ వాఋయిఋఎ%) ఒకే సమయంలో వచ్చారు. ఈ సందర్భంగా నేతలు ఒకరినొకరు పలకరించుకున్నారు. బండి సంజయ్‌కు కేటీఆర్ షేక్ హ్యాండ్ ఇచ్చారు. పరస్పరం అభివందనం చేసుకున్నారు కేటీఆర్, బండి సంజయ్. ఘాటు వ్యాఖ్యలతో విమర్శించుకునే రాజకీయ ప్రత్యర్థులు ఒకేసారి ఎదురుపడడంతో ఈ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. - మిగతా2లో



## సహాయకచర్యలకు హెలికాప్టర్లు

### ఆర్మీ హెలికాప్టర్లు పంపాలను బండి ఆదేశం

కరీంనగర్,ఆగస్ట్28 :తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు జిల్లాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాల కారణంగా లోతట్టు- ప్రాంతాల ప్రజలు వరదల్లో చిక్కుకున్నారు. ఈ నేపథ్యంలో వరదల్లో ఉన్నవారిని రక్షించడానికి రాష్ట్రానికి మూడు ఆర్మీ హెలికాప్టర్లు రావాల్సి ఉంది. హెలికాప్టర్లు ఎంతకు రాకపోయే సరికి రక్షణ శాఖ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్ చేసి సమాచారం తెలుసుకున్నారు. హెలికాప్టర్లను సిద్ధం చేసినట్లు- కేంద్ర రక్షణ శాఖ అధికారులు చెప్పారని తెలిపారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో బాధిత ప్రాంతాలకు చాపర్లు రావడంలో ఆలస్య మవుతోందని వివరించారు. ప్రత్యామ్నాయ స్టేషన్ల నుంచి చాపర్లను రప్పించేందుకు చర్యలు చేపడుతు న్నట్లు పేర్కొన్నారు. - మిగతా2లో

## నిండుకుండలా మానేరు జలాశయం



మిడ్‌మానేరులోకి భారీగా వరదనీరు

వివరాలు 2లో

## మెదక్ జిల్లాలో బిఆర్ఎస్ నేతల పర్యటన

-వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు పరామర్శ

-సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు



2

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం
GENERAL NEWS

-మొదటిపేజీ తరువాయి

# భారీ వర్షాలపై ప్రభుత్వం అప్రమత్తం

**-పాడుబడ్డ ఇళ్లల్లో ప్రజలను ఖాళీ చేయించాలి -విద్యుత్ ప్రమాదాలు జరక్కుండా చర్యలు -వాగులు, కాజ్‌వేల వద్ద రాకపోకల పరిశీలన -తక్షణ చర్యలకు సిఎం రేవంత్ ఆదేశ్**

హైదరాబాద్,ఆగస్టు 28 : హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం అధికారులను ఆదేశించారు. వినాయక మండపాల సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లతో భక్తులకు ప్రమాదం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్ కో సిబ్బందిని ఆదేశించారు. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, పోలీసు సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం పేర్కొన్నారు. నదులు, వాగులపై ఉన్న లోతట్టు- కాజ్‌వేలు, కల్వర్టులపై నుంచి నీటి ప్రవాహాలు ఉంటే అక్కడ రాకపోకలు నిషేధించాలని సీఎం ఆదేశించారు. చెరువులు, కుంటలకు గండి పడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర పాలక, పురపాలక, గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి నిల్వ నీటిని తొలగించడంతో పాటు- ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ సిబ్బంది ఆసుపత్రుల్లో సరిపడా మందులు అందుబాటు-లో ఉంచుకోవడంతో పాటు- అవసరమైన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు- చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వర్షాలు ఎక్కువగా కురుస్తున్న కామారెడ్డి, మెదక్ జిల్లాల కలెక్టర్లను అలర్ట్ చేసిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్రెడ్డి. వెంటనే అక్కడ అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని, ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు అన్ని విభాగాల అధికారులు సిద్ధంగా ఉండాలని, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాల సాయం తీసుకోవాలని సీఎస్‌కు ఆదేశాలు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా వినాయకచవితి

హైదరాబాద్,ఆగస్టు 28 : వినాయక చవితి పర్వదినం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. వర్షాల కారణంగా మంటపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అయినా ప్రజలు ఉత్సాహంగా పూజల్లో పాల్గొన్నారు. ఎక్కడ చూసినా సందడి కనిపించింది. ఈ సందర్భంగా... జూబ్లీహిల్స్ నివాసంలో కుటుంబ సమేతంగా గణపతి పూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. వినాయక చవితి సందర్భంగా సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు పూజలు నిర్వహించారు.. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ, విఘ్నేశ్వరునీ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో సుభిక్షంగా ఉండేలా చూడాలని ప్రార్థించనన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అందరూ మట్టి గణపతులను పూజించాలని సూచించారు. క్ష తో తరుచేసిన విగ్రహాల వలన చెరువులు, జల వనరులు కలుషితం అవుతాయని, వాటిని కాపాడేందుకు మట్టి వినాయకులను నిమజ్జనం చేయాలి అని ఆయన సూచించారు. పది రోజుల పాటు- జరిగే ఈ ఉత్సవాలలో అందరు భక్తి శ్రద్ధలతో పాల్గొని ఘణంగా జరుపుకోవలని ఆయన కోరారు.

# ఉమ్మడి జిల్లాలో భారీ వర్షంతో జలమయం

నిజామాబాద్,ఆగస్టు 28 : అల్ప పీడన ప్రభావం నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను భారీ వర్షం అతలాకుతలం చేసింది. రెండు రోజుల పాటు ఏకధాటిగా కురుస్తూనే ఉంది. దీంతో జనజీవనం స్తంభించిపోయింది. ఈ క్రమంల పాఠశాలలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. రెండు రోజుల పాలు సెలవులు ప్రకటించారు. భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కామారెడ్డి పట్టణం నీట మునిగింది. లోతట్టు- ప్రాంతాల్లో భారీగా వరద నీరు చేరింది. దీంతో జిల్లా జలదిగ్బంధనంలో ఉంది. అలాగే నిజామాబాద్ నుంచి హైదరాబాద్ కు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రధాన రహదారులన్నీ జలమయ మయ్యాయి. ఉరుములు, మెరుపులతో మొదలైన వర్షం క్రమంగా భారీ వర్షంగా మారింది. దీంతో నగరం దాదాపు జలమయం అయింది. దీంతో భారీగా వరద నీరు చేరి రోడ్లు చెరువులను తలపించాయి. మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లాయి. పలు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచి భారీగా ట్రాఫిక్ స్తంభించింది. దీంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు. వర్షం కారణంగా రోడ్లపై నీరు నిలిచిపోవడంతో బయటకు వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు- పరిసర ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకురావొద్దని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే ఉమ్మడి జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. అదేవిధంగా తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో గురువారం జరగాల్సిన అన్ని పరీక్షలను అధికారులు వాయిదావేశారు. శుక్రవారం జరగాల్సిన పరీక్షలను యథాతథంగా నిర్వహిస్తామని వెల్లడించారు. శ్రీరామ్ సాగర్ కు ఎగువ నుంచి వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో ప్రాజెక్టు లోతట్లు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూపరింటెండెంట్ జగదీష్ హెచ్చరికలు జారీ చేశారు.

# భారీ వర్షాలతో వేగంగా సహాయక చర్యలు

ఇవాళ(గురువారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో డీజీపీ జితేందర్ మాట్లాడారు. తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయని.. ఎక్కడ కూడా ప్రజల ప్రాణాలు పోకుండా రెస్క్యూ చేస్తున్నామని వెల్లడించారు. గత ఏడాది నుంచి ఎస్డీఆర్ఎఫ్ మంచి ఫలితాలను ఇస్తోందని తెలిపారు. అన్ని జిల్లాల ఎస్పీలకు ఆదేశాలిస్తూ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఒకవైపు వినాయక చవితి ఉత్సవాలు జరుగుతున్నప్పటికీ వరదలపై పోలీస్ శాఖ వేగంగా సహాయక చర్యలు చేపడుతోందని తెలిపారు డీజీపీ జితేందర్. హైదరాబాద్‌లో రాత్రి పూటమే వర్షం కురుస్తోండటంతో ఇబ్బంది లేదని వెల్లడించారు. నగరంలో భారీ వర్షాలు, వరద వచ్చిన వాటిని ఎదుర్కోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పుకొచ్చారు. డీజీపీ కార్యాలయంలో సహాయక టీమ్స్‌ను సిద్ధం చేశామని తెలిపారు. కామారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ప్రధాన రహదారులు ధ్వంసం అయ్యాయని చెప్పుకొచ్చారు. ఒక రైల్వే ట్రాక్ కూడా పూర్తిగా ధ్వంసమైందని.. వాటిని పునరుద్ధరించడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని డీజీపీ జితేందర్ పేర్కొన్నారు.

# నిండుకుండలా మానేరు జలాశయం

కరీంనగర్,ఆగస్టు 28 : ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మెదక్, కామారెడ్డి జిల్లాల్లో కురుస్తున్న వర్షాలతో మానేరు వాగు ఉగ్రరూపం దాల్చింది. రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. నర్మాల వద్ద ఎగువ మానేరు జలాశయం నిండుకుండను తలపిస్తోంది. దీంతో దిగువకు వరద నీటిని విడుదల చేశారు. మరోవైపు మిడ్ మానేరులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. మధ్య మానేరు 17 గేట్ల నుంచి 33 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సిరిసిల్ల, కరీంనగర్, ఖమ్మం, సంగారెడ్డి, హనుమకొండ, వరంగల్, పెద్దపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. ఈ మేరకు వాతావరణశాఖ వెల్లడించింది. సిద్దిపేట, మెదక్, జనగామ జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. అల్పపీడనం ప్రభావంతో నేడు, రేపు తెలంగాణలో భారీవర్షాలు కురిసే అవకాశముంది. నేడు ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే వీలుందని వాతావరణశాఖ తెలిపింది. నేడు ఆదిలాబాద్, కుమురం భీం, మంచిర్యాల, కామారెడ్డి, మెదక్, భూపాలపల్లి, ములుగు, హనుమకొండ, వరంగల్, భద్రాద్రి, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశముందని వెల్లడించింది. ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

# అల్లుడు స్వాతిముత్యం..మామ ఆణిముత్యం

-మొదటిపేజీ తరువాయి అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయొచ్చు కదా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సీఎం సమాధానమిచ్చారు. అతి తెలివితేటలతో మామ, అల్లుడు .. ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారు. మేడారం, అన్నారం, సుందిళ్ల.. మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలి. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో లోపం ఉంది. ఏదైనా ప్రమాదం జరిగేతే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయి. మేం.. 80వేల పుస్తకాలు చదవలేదు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతున్నాం ఏం చేద్దామని. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ- సూచనల ప్రకారం వెళ్తాం. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తాం అని సీఎం స్పష్టం చేశారు. వరద పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న సీఎం.. పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయి. కుండపోతగా కురుస్తున్న వానలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతకుముందు కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలపై సమీక్షించారు సీఎం రేవంత్‌రెడ్డి. అనంతరం మెదక్, పెద్దపల్లి జిల్లాలో సీఎం బృందం ఏరియల్ సర్వే చేసింది. అనంతరం వరదలపై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు గోదావరి జలాలు గుండెకాయ అని ఉద్ఘాటించారు. కాళేశ్వరం ఘోష్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, మామ అల్లుడు ఎన్ని కుట్రలు చేసిన పాపాలు పోవని విమర్శించారు. అల్లుడు స్వాతిముత్యం.. మామ ఆణిముత్యమని ఎద్దేవా చేశారు. నీళ్లు నింపితే గ్రామాలే కొట్టుకపోతాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ అన్నారం, సుందిళ్ల ప్రాజెక్ట్‌లో లోపాలు ఉన్నాయని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో సాంకేతిక వైఫల్యం ఉందని తెలిపారు. డిజైన్లు, నిర్మాణం, నిర్వహణ లోపం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సిఎం, ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద నుంచి కామారెడ్డికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బయలు దేరారు. కామారెడ్డిలో ముంపు పరిస్థితులను పరిశీలించారు. 3 బ్యారేజీల్లో నీటినిల్వ, ఎత్తిపోత క్షేమం కాదని ఎన్డిఎస్ఎ చెప్పిందని, నిర్మాణం, నిర్వహణలో లోపం ఉందని నిపుణుల కమిటీ- చెప్పిందని అన్నారు. నీరు నిల్వ చేశాక మొత్తం కూలిపోతే.. గ్రామాలు కొట్టు-కు పోతాయని, కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# భారీ వర్షాలతో ప్రాణనష్టం జరక్కుండా చర్యలు

హైదరాబాద్,ఆగస్టు 28 : రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏ విధమైన ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా తగు చర్యలు చేపడుతున్నట్టు- రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిల్ల శ్రీధర్ బాబులు స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ వర్షాల పై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగు ఆదేశాలను జారీ చేస్తున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పరిస్థితులను సమీక్షించారు. ఈ -టె-లికాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గత రాత్రి నుండి భారీ వర్షాలు కురుస్తున్నందున మెదక్, కామారెడ్డి, నిర్మల్, సిరిసిల్ల జిల్లాలకు అదనంగా ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను పంపాలని ఆదేశించారు. అదేవిధంగా సహాయ పునరావాస చర్యలను చేపట్టేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని, ఇప్పటికే జిల్లా కలెక్టర్ల వద్ద విపత్తుల నిర్వహణకు సంబంధించిన నిధులు అందుబాటులో ఉన్నాయని, అవసరమైతే మరిన్ని నిధులను కేటాయించడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. మెదక్ జిల్లాలో పోచారం ప్రాజెక్టు డ్యాం పై నుండి నీరు ప్రవహిస్తుందని, ఈ విషయంలో నదికి సమాంతరంగా ఉన్న కాలువకు గండి కొట్టి నీటిని విడుదల చేసి తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. ఏవైతే ప్రాజెక్టులు చెరువులు పొంగి ప్రవహిస్తున్నాయో ఆయా పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్లు, ఇతర సీనియర్ ఇంజనీర్లు సంబంధిత ప్రాజెక్టుల నీటి వనరుల చెంతనే ఉండి పరిస్థితులను సమీక్షించాలని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ నుండి ఏవిధమైన సహకారం కావాలంటే, అందిస్తామని జిల్లా కలెక్టర్లకు తెలిపారు. ఏదైనా ప్రాజెక్టు, చెరువులు మత్తడి పోస్తే వెంటనే తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని , సంబంధిత శాఖల సీనియర్ ఇంజనీర్లు, జిల్లా ఉన్నతాధికారులు ఆయా ప్రాజెక్టుల స్థలాలలో ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కలవకుండా చర్యలు చేపట్టాలని, ముంపుకు గురైన బస్తీలు గ్రామాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి ఆహారం మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని. అన్నారు ముఖ్యంగా పోలీస్ శాఖ ద్వారా ఈ ఆహారం, మంచినీటిని అందించాలన్నారు అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ, భారీ వర్షాలు కురుస్తున్న జిల్లాలలో సహాయకురావాస చర్యలను పర్యవేక్షించడానికి, ఇతర సురక్షిత పనులను చేపట్టడానికి సీనియర్ ఐఏఎస్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమిస్తున్నట్టు- తెలిపారు. అదేవిధంగా, సచివాలయంలో 24గంటలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్టు చెప్పారు. భారీ వర్షాలు కురుస్తున్న ప్రస్తుత సమయంలో ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కల్గకుండ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా తమకు అండగా ఉంటుందని విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. మెదక్ కామారెడ్డి నిర్మల్ జిల్లాలకు అదనంగా ఎస్ డి ఆర్ ఎఫ్ బలగాలను పంపిస్తున్నామని, ఇప్పటికే నిర్మల్ కామారెడ్డి జిల్లాలో ఎన్టీఆర్ఎఫ్ బృందాలు కూడా సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటు-న్నాయని సీఎస్ తెలిపారు. వాతావరణ పరిస్థితులను బట్టి వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకుగాను ప్రత్యేకంగా హెలికాప్టర్లను కూడా పంపించేందుకు చర్యలు చేపట్టామని సిఎస్ వివరించారు. ఈ టెలికాన్ఫెన్స్ లో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ, పోలీస్ శాఖ అడిషనల్ డీజీ మహేష్ భగవత్, ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# ట్రంప్ టారిఫ్‌లకు కౌంటర్.. 40 దేశాల్లో భారత్ స్పెషల్ ప్రోగ్రామ్స్

-మొదటిపేజీ తరువాయి ఇంగ్లాండ్, రష్యా, బెల్జియం, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, జపాన్, దక్షిణ కొరియా, జర్మనీ, ఫ్రాన్స్, స్పెయిన్, నెదర్లాండ్స్, పోలండ్, కెనడా, మెక్సికో తదితర దేశాల్లో భారత్ ప్రత్యేక ప్రమోషన్ కార్యక్రమాలు నిర్వహించబోతోంది. ఆయా దేశాల్లో మన ఉత్పత్తులకు మార్కెట్‌ను మరింత విస్తరించేలా ఈ ప్రోగ్రామ్‌లు ఉండనున్నాయి. మన వస్తువుల నాణ్యత, సుస్థిరత గురించి ఆయా దేశాలకు చాటిచెప్పేలా ఈ ప్రోగ్రామ్స్ డిజైన్ చేస్తున్నారు. సరికొత్త టెక్స్‌టైల్ ఉత్పత్తులతో ఆయా మార్కెట్లలో మన దేశం ప్రధాన పాత్ర పోషించాలనే లక్ష్యంతో ఈ కార్యాచరణ ప్రతిపాదించారు. ప్రస్తుతం భారత్ 220 దేశాలకు ఎగుమతులు చేస్తోంది. ఇందులో ఈ ప్రతిపాదిత 40 దేశాలు కీలకమైనవి. ఈ దేశాలన్నీ కలిపి ఏటా 590 బిలియన్ డాలర్లకు పైగా విలువైన టెక్స్‌టైల్ ఉత్పత్తులను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా దేశాల్లో మార్కెట్ షేర్ పెంచుకుంటే అది మన పరిశ్రమలకు విస్తృత అవకాశాలు కల్పించనుందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. మార్కెట్ మ్యాపింగ్, డిమాండ్ ఎక్కువగా ఉండే ఉత్పత్తులను గుర్తించడం, సూరత్, పానిపట్, తిరుపూర్, బదోహి వంటి ప్రాంతాల్లో పేరొందిన స్వదేశీ ఉత్పత్తులకు ఈ 40 దేశాల్లో ప్రచారం కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టేందుకు ఇప్పుడు కేంద్రం సన్నాహాలు చేస్తోంది. ఈ క్రమంలో ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్లు, వాణిజ్య మేళాలు, అమ్మకం-కొనుగోలుదారులతో సమావేశాలు, యునిఫైడ్ బ్రాండ్ ఇండియా విజన్ కింద ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించబోతోంది భారత్. తద్వారా భారత వాణిజ్య రంగాన్ని రక్షించుకోవాలని చూస్తోంది.

# రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం.. ఎదురుపడ్డ ప్రత్యర్థులు..

-మొదటిపేజీ తరువాయి

**రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా లేదు: కేటీఆర్**

మరోవైపు.. కామారెడ్డి జిల్లా మాచారెడ్డిలోని వరద ప్రభావిత ప్రాంతాలను కేటీఆర్ పరిశీలించారు. సిరిసిల్ల నర్మాల ప్రాజెక్ట్ పర్యటనను ముగించుకుని మాచారెడ్డి మండలానికి కేటీఆర్ వచ్చారు. పాల్వంచ వాగు ఉధృతి, తెగిన రోడ్డును పరిశీలించారు. రోడ్డు తెగిపోవడంతో కామారెడ్డి వైపు రాకపోకలు నిలిచిపోవడంతో పాల్వంచ నుంచి తిరిగి సిరిసిల్లకు కేటీఆర్ వచ్చారు. పాల్వంచ వాగు వరదతో జన జీవనానికి ఏర్పడిన ఆటంకాలపై స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. భారీ వర్షాలపై తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తంగా లేదని విమర్శించారు. వర్షాలతో ప్రజలు నష్టపోతుంటే మూసీ సుందరీకరణపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష చేస్తారా? అని ప్రశ్నించారు. బాధిత కుటుంబాలకు రూ.25లక్షలు, ఎకరా పంటకు రూ.25వేలు పరిహారం ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**సిద్దిపేట పట్టణంలో భారీ వర్షం**

అలాగే.. సిద్దిపేట పట్టణంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో హరీష్‌రావు మాట్లాడారు. సిద్దిపేటలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షం పడిందని తెలిపారు. తొగుట మండలంలో 20 సెంటీమీటర్ల వర్షం పడి ప్రజలు తీవ్రంగా ఇబ్బందిపడ్డారని వెల్లడించారు. 20 ఏళ్లలో ఎప్పుడూ ఇంతగా వర్షం పడలేదని చెప్పుకొచ్చారు. భారీ వర్షం వల్ల సిద్దిపేటలో పలు కాలనీలు జలమయం అయ్యాయని వివరించారు హరీష్‌రావు. సిద్దిపేటలో వచ్చిన వరదను తగ్గించడానికి నర్సాపూర్ చెరువుకు ఒక మీటర్ గండి కొట్టామని హరీష్‌రావు వెల్లడించారు. నర్సాపూర్ చెరువు నీటిని శనిగరం మండపల్లి వైపునకు మళ్లించామని తెలిపారు. భవిష్యత్తులో వరద వచ్చినపుడు ఎలా తట్టుకోవాలనే విషయంపై నిపుణులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మళ్లీ ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి వచ్చినా ఇబ్బంది పడకుండా పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. ప్రజలు కూడా సహకరించాలని.. నాళాలు కబ్జాలు చేసి సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు కట్టడంతో ఇబ్బంది వస్తోందని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లు తక్కువ ధరకు వస్తున్నాయని.. ఇళ్ల నిర్మాణం విషయంలో ప్రజలు ఆలోచించుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో ప్రజలు సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు నిర్మించుకోకూడదని హరీష్‌రావు పేర్కొన్నారు.

# సహాయకచర్యలకు హెలికాప్టర్లు

-మొదటిపేజీ తరువాయి

నాందెడ్, బీదర్ స్టేషన్ల నుంచి చాపర్లను పంపేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు బండి సంజయ్ స్పష్టం చేశారు. భారీ వర్షాలతో ఎస్సారెస్పీ, మానేరు నదులకు విపరీతంగా వరద వస్తోందని పేర్కొన్నారు. వరద ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా తరలించే పక్రియను రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన తీసుకుని చర్యలు చేపట్టాలన్నారు. సహాయక చర్యలకు పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు ఎన్డీఆర్ఎఫ్ టీ-ంలు నిమగ్నమయ్యాయని ఆయన చెప్పుకొచ్చారు. వీలైనంత తొందరగా చాపర్లను పంపాలని కేంద్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ కోరారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ముప్పు ప్రాంతాల వారిని అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. ఏదైనా సమస్య ఎదురైతే.. వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని బండి సంజయ్ సూచిస్తున్నారు. తెలంగాణకు ఆర్మీ హెలికాప్టర్ల రాక ఆలస్యంపై రక్షణ శాఖ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫోన్ చేశారు. తెలంగాణకు మూడు హెలికాప్టర్లను రెడీగా ఉంచామని కేంద్ర రక్షణ శాఖ అధికారులు తెలియజేశారు. ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తుండటంతో వాతావరణం అనుకూలించక పోవడంతో బాధిత ప్రాంతాలకు చాపర్ల రాక ఆలస్యమవుతోందని అధికారులు వివరించారు.

ప్రత్యామ్నాయ స్టేషన్ల నుండి చాపర్లను రప్పించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారని పేర్కొన్నారు. నాందేడ్, బీదర్ స్టేషన్ల నుండి చాపర్లను పంపేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. భారీ వర్షాలతో ఎస్సారెస్పి, మానేరు నదులకు విపరీతంగా వరద వస్తోందని బండి సంజయ్ చెప్పారు. వరద ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా తరలించే పక్రియను రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన తీసుకునే చర్యలకు పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు.

# మెదక్ జిల్లాలో బిఆర్ఎస్ నేతల పర్యటన

మెదక్,ఆగస్ట్28(ఆర్ఎన్ఎ):

ఒకవైపు ప్రజల ప్రాణాలు పోతుంటే, రేవంత్ రెడ్డి ఏమో మూసీ సుందరీకరణ, ఒలింపిక్స్ ఆటల పోటీల మీద రివ్యూలు చేస్తున్నడని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. ఒక మంత్రి హెలికాప్టర్‌ను అత్యవసర పరిస్థితుల్లోనే వాడాలని అంటున్నాడు.. వాళ్లేమో పెళ్ళికి, బీహార్‌లో రాజకీయాలకు వాడుతారని దుయ్యబట్టారు. మెదక్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో హరీశ్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం పర్యటించింది. రాజీపేట గ్రామంలో వరదలో చిక్కుకొని చనిపోయిన సత్యం కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'మెదక్ జిల్లా రాజీపేట వరదల్లో చిక్కుకొని ఇద్దరు కరెంటు- పోల్ ఎక్కి నాలుగైదు గంటలపాటు- సహాయం కోసం ఎదురు చూశారు. జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగానికి సమాచారమిచ్చినా వారు పట్టించుకోలేదు.. మధ్యాహ్నం కరెంట్ పోల్ కూడా కొట్టుకుపోవడంతో వారు చనిపోయారు. హెలికాప్టర్ పంపించి ఉంటే వాళ్లు ప్రాణాలతో దక్కేవారు. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమే. చనిపోయిన రెండు కుటుంబాలకు రూ.25 లక్షల ఆర్థిక సహాయం చేయాలన్నారు. నష్టపోయిన పంట పొలాలకు ఎకరానికి రూ.25 వేల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలి. మెదక్ ముంపు ప్రాంతాలకు ప్రజలు సహాయక చర్యల కోసం ఎదురుచూస్తున్నారు. తాగునీరు లేకపోవడంతో వర్షం నీరు తాగుతున్నారు. ధూప్ సింగ్ తాండా ప్రజలు సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని' హరీశ్ రావు డిమాండ్ చేశారు. మెదక్ జిల్లాలో భారీ వర్షాలతో నీట మునిగిన ప్రాంతాల్లో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పర్యటించారు. ముంపు గ్రామాల్లో తిరుగుతూ తామున్నామంటూ బాధితులకు భరోసానిచ్చారు. ప్రజలను పరామర్శించారు. బూరుగుపల్లి గ్రామంలో తెగిపోయిన రోడ్డు పరిశీలించిన ఆయన గ్రామ ప్రజలతో మాట్లాడారు. అక్కడి నుంచి స్థానిక నాయకుల వాహనాలలో రాజాపేటకు బయలుదేరి వెళ్లారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# భారీ వర్షాలపై బీజేపీ ఎంపీ అరవింద్ ఆరా

-కలెక్టర్ సీపీలతో ఫోన్ లో మాట్లాడిన ఎంపి

నిజామాబాద్ బ్యూరో, ఆగస్టు 28, (తెలంగాణ పత్రిక)

నిజామాబాద్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలపై నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి ఆరా తీశారు. అకస్మాత్తుగా వచ్చిన భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్, సీపీ లతో ఫోన్లో మాట్లాడి, పరిస్థితిని తెలుసుకున్నారు. సిరికొండ, ధర్పల్లి, ఇందల్ వాయి మండలాల్లో వర్ష ప్రభావం తీవ్రంగా ఉన్నదని, చాలా గ్రామాలు నీట మునిగిపోయిన విషయాలను ఆయన కలెక్టర్, సీపీ దృష్టికి తీసుకెళ్లారు. వినాయక చవితి పండుగ సెలవు దినమైనప్పటికీ, అధికారులు బాధ్యతతో పనిచేశారని, రానున్న రెండు రోజులు జిల్లాకు రెడ్ అలెర్ట్ ఉన్నందున ఇదే స్ఫూర్తితో బాధ్యతలు నిర్వహించి ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరద బాధితులను సమీపంలోని పునరావాస కేంద్రాలకు తరలించి, కనీస సౌకర్యాలు అందించాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే అధికారులు ఆస్తి,పంట నష్టం పై నివేదిక అందజేసి, నష్టపరిహారంపై ప్రభుత్వానికి నివేదికలు అందజేయాలని కోరారు. నష్టపరిహారంపై తాను కూడా ముఖ్యమంత్రి కి లేఖ రాస్తానని, విపత్తు నిర్వహణపై హోం శాఖకి సైతం నివేదిస్తానన్నారు. మరోవైపు ప్రజలకు కూడా ఎంపీ అర్వింద్ కీలక సూచనలు చేశారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ప్రయాణాలు చేయకుండా అధికారులకు సహకరించాలన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు 39 గేట్లు ఎత్తినందున పరివాహక ప్రాంత ప్రజలు, పశువుల కాపరులు గోదావరి పరిసర ప్రాంతాలకి వెళ్లకుండా ఉండాలని కోరారు. వినాయక చవితి దృష్ట్యా, మండపాల వద్ద నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని కోరారు..



# ప్రజలకు ఎల్ల వేళలో అందుబాటులో ఉంటాం

-లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి

-కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో సన్మానం

లక్షెట్టిపేట, ఆగష్టు28,తెలంగాణ పత్రిక:

ప్రజలకు ఏ కష్టం ఎదురైనా 24 గంటలు అందుబాటులో ఉంటామని లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి అన్నారు. ఉత్తమ ఉద్యోగులుగా లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి మరియు ఎస్సై సురేష్ లకు ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు వచ్చిన సందర్భంగా స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజలు ఏ కష్టం వచ్చినా తమను సంప్రదించాలని ఎల్లవేళలా అందుబాటులో ఉండి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు వచ్చిన సందర్భంగా లక్షెట్టిపేట కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో వారికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ వ్యాపారులను ఉద్దేశించి మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించినట్లయితే తమను తాము కాపాడుకోవడమే కాకుండా తమ కుటుంబాలను కూడా కాపాడుకున్న వారవుతారన్నారు. మెడికల్ వ్యాపారులు రోగులకు మందులు అందించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కొత్త కిరణ్ కుమార్ ఆది సతీష్ కోశాధికారి జావేద్ గురుస్వామి పురుషోత్తమ శర్మ,షాపు యజమానులు రాజేష్, అనిల్, నరేష్,రాజు కేదారి తిరుపతి,రమేష్ తదితరులు పాల్గొన్నారు..





# కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వం పూర్తిగా విఫలం

-నిజామాబాద్ జిల్లాలో అలా కాకుండా చూడాలి

-మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి వ్యాఖ్యలు

నిజామాబాద్ బ్యూరో, ఆగస్టు 28, (తెలంగాణ పత్రిక)

గత రెండు మూడు రోజులుగా కామారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షాలతో ఏర్పడిన తీవ్ర ఇబ్బందులను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.. వర్షాలు కురుస్తున్నప్పుడు ముందుస్తుగా ప్రజలను అప్రమత్తం చేయడంలో ప్రభుత్వం యంత్రాంగం వైఫల్యం చెందిందని విమర్శించారు.. ముందస్తు ప్రణాళిక లేకుండా ప్రభుత్వం చోద్యం చూసింది. కనైనా నిజామాబాద్ జిల్లాలో అలాంటి పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని జిల్లా అధికార యంత్రాంగాన్ని ఏమ్మెల్యే వేముల డిమాండ్ చేసారు.. నిజామాబాద్ జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. BRS పార్టీ శ్రేణులు లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ లోతట్టు ప్రాంత ప్రజలు గోదావరి వద్దకు వెళ్లొద్దని సూచించారు. జిల్లా అన్ని శాఖల అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలనీ కోరారు. కామారెడ్డి జిల్లా లో కురసిన వర్షాల వల్ల నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి సుమారు 2 లక్షల పై చిలుకు వరద నీరు మంజీరా ద్వారా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ లోకి వస్తుందని చెప్పారు. నిన్నటి నుండి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని ఇప్పటికే శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి 2.50 లక్షల క్యాసెక్కులకు పైగా వరదను గోదావరి లోకి వదులుతున్నారని తెలిపారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ కి ఇంకా వరద పెరిగే అవకశాలు ఉన్నందున గోదావరి లోతట్టు ప్రాంత ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఏమ్మెల్యే కోరారు.. ప్రజలు గోదావరి వెంబడి వెళ్ళకూడదని, గట్టు వెంబడి ఏమైనా మోటార్లు ఉంటే ముందే తీసుకోవాలని సూచించారు. చెరువులు నిండి కట్టలు తెగే ప్రమాదం ఉంటుంది కావున ప్రజలు చెరువులు కుంటలు చూడటానికి ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో అటువైపు వెళ్ళకూడదు అని అన్నారు.. బాల్కొండ నియోజకవర్గంలోని కప్పల వాగు పెద్దవాగు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలియజేసారు. జిల్లా అధికార యంత్రాంగం నుండి గ్రామీణ స్థాయి వరకు రెవెన్యూ, ఎలెక్ట్రిసిటీ, ఇరిగేషన్ మరియు అన్ని శాఖల అధికారులు సామన్వయంతో పని చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఏమ్మల్యే కోరారు.. లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తరలించాలని అని అన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎక్కడికక్కడ అందుబాటులో ఉంటు లోతట్టు ప్రాంతాల్లో అవసరమున్నచోట ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. అవసరమైతే వారికీ భోజన వసతులు కూడా ఏర్పాటు చేయాలనీ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసారు.



# అప్పు ఎగ్గొట్టేందుకు హత్యాయత్నం

మందమర్రి టౌన్ ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక)

నిందితుడిని అరెస్ట్ చేసిన మందమర్రి పోలీసులు అప్పుగా తీసుకున్న డబ్బులు తిరిగి చెల్లించకుండా, అడిగిన వ్యక్తిని చంపి,ఆ అప్పు నుండి తప్పించుకోవాలని చూసిన ఒక పాత నేరస్తుడిని మందమర్రి పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుండి నేరానికి ఉపయోగించిన ఆయుధాన్ని, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మందమర్రి ఎస్సై కె. రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. కేసు వివరాలు: మందమర్రి పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన ఎన్నం మొండి భార్య, సుమారు రెండు సంవత్సరాల క్రితం మరణించింది. ఆమె జీవించి ఉన్నప్పుడు అదే ప్రాంతానికి చెందిన దేవసాని నరేందర్‌కు కొంత డబ్బు అప్పుగా ఇచ్చింది. ఆమె మరణానంతరం, బాకీ డబ్బులను తిరిగి ఇవ్వాలని ఎన్నం మొండి తరచుగా నరేందర్‌ను అడుగుతున్నాడు. ఈ నేపథ్యంలో, అప్పు తీర్చకుండా తప్పించుకోవడానికి ఎన్నం మొండిని అడ్డు తొలగించుకోవాలని నిందితుడు నరేందర్ నిర్ణయించుకున్నాడు. దీనికోసం, తేది 25.08.2025 రాత్రి సమయంలో ఎన్నం మొండి ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్నప్పుడు, ఒక స్టీల్ పైపుతో వెళ్లి అతనిపై విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈ దాడిపై బాధితుని కుమార్తె అయిన బాకం రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు మందమర్రి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా, ఈరోజు నిందితుడైన దేవసాని నరేందర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, అతను నేరాన్ని అంగీకరించాడు. నిందితుడి వివరాలు: పేరు: దేవసాని నరేందర్ తండ్రి పేరు: రాజయ్య వయసు: 40 సంవత్సరాలు వృత్తి: బైక్ మెకానిక్ నివాసం: విద్యానగర్, మందమర్రి. నిందితుడి పాత నేర చరిత్ర: నిందితుడు గతంలో కూడా పలు నేరాలకు పాల్పడినట్లు రికార్డులు ఉన్నాయి. మంచిర్యాల పోలీస్ స్టేషన్, Cr.No: 410/2007, U/s: 302, 380 IPC. మంచిర్యాల పోలీస్ స్టేషన్, Cr.No: 32/2008, U/s: 380 IPC.అరెస్ట్ చేసిన నిందితుడిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.




## సుంకిని గ్రామాన్ని సందర్శించిన బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో

పోతంగల్ తెలంగాణ పత్రిక ఆగస్టు 28.



పోతంగల్ మండలంలోని సుంకిని గ్రామాన్ని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో భారీ వర్షాలు కురవడంతో లోతట్టు ప్రాంతమైన సుంకిని గ్రామాన్ని తహసిల్దార్ గంగాధర్ తో కలిసి తనిఖీ నిర్వహించారు. ఆయన గ్రామ ప్రజలతో మాట్లాడుతూ.. నిజాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్లు ఎత్తడంతో లోతట్టు ప్రాంతమైన సుంకిని కొడిచర్ల గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలు కురవడంతో అత్యవసర పని ఉన్నప్పుడు బయటకు రావాలని గ్రామ ప్రజలకు సూచించారు. మంజీరా నది భారీగా ప్రవహించడంతో సుంకిని గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నచో అధికారులకు సమాచారం అందించాలని గ్రామ ప్రజలకు తెలిపారు. ఆయన వెంట పోతంగల్ తహసిల్దార్ కంబ్లె గంగాధర్ సుంకిని గ్రామ ప్రజలు రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వరద ప్రవాహం దృష్ట్యా జగిత్యాల ధర్మపురి రాకపోకలు బంద్

-జిల్లా కలెక్టర్





జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) ఆగస్టు 28

ఆనంతారం బ్రిడ్జ్ రోడ్డుపై నుండి వరద ప్రవాహం వల్ల జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు జగిత్యాల నుండి ధర్మపురి రాకపోకలు బంద్ చేయించడం జరిగిందని జగిత్యాల రూరల్ తహశీల్దార్ అరుణ్ కుమార్, గిర్దవార్ భూమయ్య తెలిపారు.

## అభివృద్ధి ప్రదాత ముధోల్ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

ముధోల్,28ఆగస్టు(తెలంగాణ పత్రిక)



అభివృద్ధిప్రదాత,ప్రజాసంక్షేమం,అభివృద్ధే లక్ష్యంగా నియోజక వర్గాన్ని ప్ర గతి పథంలో అన్ని రంగాల్లో ముందు కు నడుపుతున్న ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ జన్మదిన వేడుకలను గురువారం మండలంలో ని కారేగాం గ్రామంలో ఘనంగా బీజే పీ నాయకులు అభిమానులు వేడు కలను జరుపుకున్నారు.ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా స్థానిక ప్రభు త్వ పాఠశాల ఆవరణలో బీజేపీ నా యకులు మొక్కలను నాటి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహిం చారు.ఈ సందర్భంగా మండల కోఆ ర్డినేటర్ కాసారం శ్రీకాంత్ మాట్లాడు తూ నియోజకవర్గ ప్రజల కోసం నిరం తరంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో భగవం తున్ని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు విట్టల్ రావు,నారాయణ్ రెడ్డి, లస్మరెడ్డి, దేవేందర్,నారాయణ,దత్త రెడ్డితో పాటు అభిమానులు తదితరులు న్నారు

## కాసిపేట( 1 )గని మేనేజర్ కి వినతి పత్రం



మందమర్రి టౌన్ ఆగస్టు 2 8 (తెలంగాణ పత్రిక)

కాసిపేట 1 గని సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాలలో(కాసిపేట- 1):గనిపైన నల్ల బ్యాడ్జీలు ధరించి గని మేనేజర్ కి వినతి పత్రం అందించడం జరిగిందిఈకార్యక్రమంలో టీబీజీకేఎస్, మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, సెంట్రల్ ఆర్గనైజేషన్ నాయకులు బెల్లం అశోక్, బాపురావు, సీనియర్ నాయకులు కోరబోయన లక్ష్మణ్, ఏరియా నాయకులు సొల్లంగి శ్రీనివాస్, ఫిట్ కార్యదర్శి బైరి శంకర్, బండారి రమేష్, తోకల రమేష్, మాజీ ఫిట్ కార్యదర్శి బిక్షపాతి, దోమ్మట్టి రమేష్, అఫ్జల్ ఉద్దీన్, వెంకట్ రాజం,శ్రీనివాస్, అందే శ్రీకాంత్ ,బెల్లం అరుణ్, సంగి రవి, తిరుపతి,సుధాకర్ , మనోహర్, క్రిష్ణ యువ నాయకులు, సోషల్ మీడియా పాల్గొన్నారు.

## మట్టి గణనాథుల విగ్రహాలు పంపిణీ చేసిన ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

మందమర్రి టౌన్ ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక )



మన మంచిర్యాల జిల్లాలోని మందమర్రి పట్టణంలో ఈరోజు మట్టి గణనాథుల విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని మన ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ, ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి,ముఖ్య అతిథిగా మందమర్రి పట్టణ ఎస్సై రాజశేఖర్, రావడం జరిగింది.వారి చేతుల మీదుగా భక్తులకు ఈరోజు మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ కొనసాగించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ.మట్టి గణపతిని పూజించడం వలన నీటి వనరులు కలుషితం కాకుండా ఉంటుందన్నారు.దరసాయనిక రంగుల విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు పొంచి ఉంది అని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యత తెలియజేసే పండుగ వినాయక చవితిని, మట్టితో రూపొందించిన విఘ్నేశ్వరుడికి పసుపు, కుంకుమ, పూలతో అలంకరించి వివిధ రకాల పత్రాలతో పూజిస్తే పర్యావరణాన్ని కాపాడడంతో పాటు జీవరాశి మనుగడకు హాని కలగకుండా ఉంటుందన్నారు. ఇటు పండుగను ఆస్వాదించినట్లవుతుందన్నారు ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్, ఉపధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్, కార్యదర్శి గాండ్ల సంజీవ్, ఎండి జావిద్ పాషా, సుందర్, చిలుముల రాజు చందు,దిలీప్ మరియు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## ఎం.పి.ఒ హామీ తో ఆమరణ నిరాహార దీక్ష విరమణ



వాంకిడి, ఆగష్టు 28 (తెలంగాణ పత్రిక):-

ఎం పి డి ఓ కార్యాలయం ఎదుట గత 3 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న భారతీయ జనతా యువ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలగతి సుచిత్ ఎట్టకేలకు దీక్షను విరమించారు. ఈ సందర్భంగా సుచిత్ మాట్లాడుతూ... బుధవారం రాత్రి 11 గంటల సమయంలో మండల పంచాయతీ అధికారి (ఎం.పి.ఒ) దీక్ష చేస్తున్న శిబిరం వద్దకు చేరుకొని , మండలంలో ఇందిరమ్మ ఇండ్ల విషయం లో జరిగిన అవకతవకల గురించి జిల్లా ఉన్నతాధికారులతో చర్చించి ఈ విషయంపై ఒక కమిటీ వేసి, విచారణ జరిపించి అసలైన అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటాను అని హామీ ఇచ్చారని, దాంతో రాత్రి దీక్షను విరమించడం జరిగిందని ఆయన తెలిపారు. మరియు ఇది కేవలం దీక్ష విరమణ మాత్రమేనని, పోరాట విరమణ కాదని, నిరుపేదల పక్షాన ఎంతవరకైనా కొట్లాడతానని, పేదల కోసం ప్రాణ త్యాగానికి సిద్ధం అని పేర్కొన్నారు.

## గణేష్ నవరాత్రులు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

-శివాజీ యూత్ పెంబట్ల

సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక)ఆగష్టు 27



వినాయక చవితి పురస్కరించుకొని సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామానికి చెందిన శివాజీ యూత్ ఆధ్వర్యంలో విగ్నేశ్వరుడి మండపంలో ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా శివాజీ యూత్ అధ్యక్షులు గుడిపెల్లి.మధుసూదన్ రెడ్డి, బొమ్మకంటి సత్యచరన్లు మాట్లాడుతూ విఘ్నాలు తొలగించే విగ్నేశ్వరుడి నవరాత్రులను భక్తి శ్రద్దలతో పూజిస్తే ఆటంకాలు తొలగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో, సాయి, వినయ్, ఏ.పవన్, మహేష్, సంజయ్, విష్ణువర్ధన్, శ్రీనాథ్, న్నిఖిల్, రాజశేఖర్, మనోజ్, అక్షయ్, అజేయ, పవన్, శైలేష్ శివాజీ యూత్ సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోతంగల్ మంజీరా నది ప్రాంతాన్ని సందర్శించిన సీఐ కృష్ణ.

పోతంగల్ తెలంగాణ పత్రిక ఆగస్టు 28.



పోతంగల్ మండలంలోని మంజీరా నది ప్రాంతాన్ని సిఐ కృష్ణ డ్రోన్ కెమెరాతో పోతంగల్ శివారు నుండి సిర్పూర్ శివారు వరకు మంజీరా నది ప్రవాహాన్ని సందర్శించారు. మంజీరా పక్కన ఉన్న పంట పొలాల రైతులు భారీ వర్షాలు కురవడంతో పంట పొలాలకు రైతులు వెళ్ళవద్దని సూచించారు. సిర్పూర్ పొతంగల్ రైతులు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వెంట కోటగిరి ఎస్సై సునీల్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



వాంకిడి, ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక):-

మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాంకిడి మండల ఎస్సై దుర్గం మహేందర్ బుధవారం మండల ప్రజలకు సూచించారు. ఆయన మాట్లాడుతూ.. అత్యవసరం తప్ప బయటకు రావద్దని, ముఖ్యంగా వాహనదారులు, రైతులు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, ముట్టుకోకుండా జాగ్రత్త వహించాలని, ప్రయాణ సమయంలో రోడ్లు, వంతెనలు తెగిపోయిన రాకపోకలకు ఆటంకాలు ఎదురైతే పోలీస్ అధికారులకు తెలపాలని కోరారు. చెరువులు, వాగులు, కుంటలు, నీటితో నిండి ఉప్పొంగి ప్రమాద స్థాయిలో ప్రవహించినప్పుడు వాటిని దాటే సాహసం చేయరాదన్నారు. పాత పాడుబడ్డ ఇళ్లలో నివసించరాదని, బావుల వద్ద జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలు 100 కాల్ చేస్తే ప్రత్యేక సేవలు అందించేందుకు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉంటారని ఎస్సై దుర్గం మహేందర్ తెలిపారు.

# వినాయకచవితి ఉత్సవాలను ప్రశాంతంగా , జరుపుకోవాలని

మందమర్రి టౌన్ ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక)





మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, ప్రజలకు సూచించారు. రామగుండం పోలీస్ కమిషనర్,అంబర్ కిషోర్ ఝా, డిఐజి (ఐపీఎస్), మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్,ల ఆదేశాల మేరకు మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) శశిధర్ రెడ్డి గణేష్ మండప నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు పండుగను ఆనందంగా జరుపుకునే క్రమంలో భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. గణేష్ మండపాల ఏర్పాట్లు గురించి పోలీస్ వారికి సమాచారం అందించాలని, విగ్రహం సైజు, బరువు, ఉత్సవాల తేదీలు, నిమజ్జనం వివరాలు, కమిటీ సభ్యుల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లు జరగకుండా జాగ్రత్తలు తీసుకుని, అనుభవజ్ఞులైన వారి ద్వారా మాత్రమే విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేయించుకోవాలి. గ్రామ పంచాయతీ లేదా మున్సిపాలిటీ, విద్యుత్ శాఖల నుండి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. వివాదాస్పద స్థలాల్లో మండపాలు ఏర్పాటు చేయకూడదు. జాగ్రత్తలు పాటించాలి మండపాల వద్ద అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిర్వాహకులు పూర్తి బాధ్యత వహించాలి. రాత్రిపూట కనీసం ఇద్దరు కమిటీ సభ్యులు కాపలాగా ఉండి, చిన్న పిల్లలు, వృద్ధులను మండపాల వద్ద పడుకోనివ్వరాదు. మండపంలో మండే స్వభావం ఉన్న పదార్థాలు లేదా పటాకులు ఉంచకూడదు. అగ్నిప్రమాదాలు జరిగితే వాటిని అదుపు చేయడానికి ఇసుక, నీటిని సిద్ధంగా ఉంచుకోవాలి. ఉదయం 8 నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలి. ఇతర మతాలు, కులాలను కించపరిచే పాటలు లేదా అసభ్యకరమైన పాటలు పెట్టరాదు. గణేష్ మండపం వద్ద లేదా ఊరేగింపులో డీజేలను వాడటం పూర్తిగా నిషేధం. ఊరేగింపు సమయంలో ముస్లిం ప్రార్థనల వేళ మసీదుల వద్ద మైకులు ఆపి, ప్రశాంతంగా వెళ్ళాలి. మండపాలు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా ఏర్పాటు చేయాలి. నిమజ్జనం మరియు పర్యావరణ పరిరక్షణ నిమజ్జనం రోజున పోలీసులు సూచించిన మార్గాల్లో మాత్రమే ఊరేగింపు నిర్వహించాలి. ఊరేగింపు నిర్ణీత సమయంలోగా పూర్తయ్యేలా చూసుకోవాలి. ఊరేగింపు సమయంలో వాలంటీర్లను నియమించుకుని, కమిటీ సభ్యులు విగ్రహంతో పాటు ఉండాలి. మద్యం తాగి నిమజ్జనంలో పాల్గొనరాదు. సమావేశం సందర్భంగా పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టి గణపతులను పూజించాలని సీఐ శశిధర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మట్టి గణపతులను నిర్వాహకులకు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఐ రాజశేఖర్, ఎలక్ట్రిసిటీ ఏఈ, గణేష్ మండపాల నిర్వాహకులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిద్దిపేటలో నీటమునిగిన ప్రాంతాల్లో పర్యటించిన అధికారులు







- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక):

అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు పట్టణాలు, పల్లెలు వణికిపోతున్నాయి. బుధవారం పగలు, రాత్రి కుండపోతగా కురుస్తున్న వర్షానికి జిల్లా కేంద్రంలో నీట మునిగిన పలు కాలనీలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి, కమిషనర్ ఆఫ్ పోలీస్ అనురాధతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి మోడ్రన్ బస్టాండ్ మద్యలో రోడ్ వెంబడి బ్రిడ్జి పైన నీరు చేరిన ప్రాంతాలను పరిశీలించి నీటి ఉధృతి తగ్గేవరకు రాకపోకలు నిలిపివేయాలని, అందుకుగాను పోలీస్ అధికారులు బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో నీట మునిగిన ప్రాంతాన్ని ఒక ప్రవేట్ అపార్ట్మెంట్ పైన నుంచి వీక్షించి నీటమునిగినన కాలని వాసులను సురక్షిత ప్రాంతాలను తరలించడం కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రప్పించి పునరావాస కేంద్రాలలోకి మళ్లించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కోమటిచెరువు మత్తడి నుండి నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎన్సాన్ పల్లి నుండి కోమటి చెరువు వద్దకు నీరు వచ్చే బ్రిడ్జి గుండా కాలువనిండ నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. శ్రీచైతన్య స్కూల్ ముందు భాగంలో ఉన్న కల్వర్టు గుండా నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించి రోడ్ డ్యామేజ్ అయిన ప్రాంతంలో కోతకు గురికాకుండా ఇసుకనింపిన బస్తాలు అడ్డుగా వెయ్యాలని అధికారులకు ఆదేశించారు. శ్రీనివాస్ నగర్ కాలనీలో నీట మునిగిన ప్రాంతాన్ని,లోహిత్ సాయి ఆసుపత్రి పైనుండి నర్సాపూర్ చెరువు నీట మునిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తూ కింద ఉన్న నర్సాపూర్ చెరువు మత్తడి ప్రాంతాన్ని పరిశీలించి నీరు వేగంగా వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. వారి వెంట సిద్దిపేట ఏసిపి రవీందర్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, తహసీల్దార్ కిరణ్, పోలీస్ ఇతర శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# విద్యుత్ అమరవీరులు ఆదర్శ మూర్తులు

-సిపిఐ నేత ధనుంజయ నాయుడు

నేరేడుచర్ల: ఆగస్టు 28 తెలంగాణ పత్రిక



2000 సంవత్సరంలో పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని చేసిన పోరాటంలో బషీర్ బాగ్ కాల్పుల్లో వీర మరణం పొందిన రామకృష్ణ,విష్ణువర్ధన్ రెడ్డి,బాల స్వామి లు ఆదర్శ మూర్తులని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ధూళిపాళ ధనంజయ నాయుడు అన్నారు. గురువారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో విద్యుత్ అమరవీరులకు కొవ్వొత్తులను వెలిగించి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... నాడు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరిగిన విద్యుత్ పోరాటం ఫలితంగా విద్యుత్తు ప్రైవేటు పరం కాకుండా ఆగిపోయినదని, విద్యుత్ ఛార్జీలు పెంచేందుకు ఏ ప్రభుత్వానికి కూడా నేటికీ ధైర్యం చాలడం లేదని మహోన్నతమైన పోరాటం వల్ల నాటి నియంత ప్రభుత్వం గద్దె దిగిందని తిరిగి మళ్ళీ ఆ పార్టీ తెలంగాణలో పుంజుకో లేకుండా ఉప్పుగల్లు కు కూడా లేకుండా పోయిందని, రామకృష్ణ విష్ణువర్ధన్ రెడ్డి బాలస్వామి మరణం వృధా కాలేదని ఆయన అన్నారు. నేడు కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం కూడా ఈ దేశంలో కమ్యూనిస్టులు లేకుండా చేస్తామని వృధా ప్రకటనలు చేస్తున్నారని నాజీ నియంత హిట్లర్ అంతటివాడు కమ్యూనిస్టు పార్టీకి ఎదురు నిలబడలేక చివరకు ఆత్మహత్య చేసుకున్నాడనేది చరిత్ర చెబుతున్న సత్యం అని కమ్యూనిజం అనేది సమాజంలో అంతర్భాగవని మానవ మనుగడ ఈ భూమండలంలో ఉన్నత కాలం కమ్యూనిజం బ్రతికే ఉంటుందని అనేక పార్టీలు ఈ దేశంలో.... ఈ రాష్ట్రంలో మఘ లో పుట్టి,,,,పుబలో మాయమయ్యా అని ఆయన అన్నారు కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రాజు వెంకట్, నేరేడుచర్ల పట్టణ ఏఐవైఎఫ్ అధ్యక్షుడు పరికె భరత్ ఏఐఎస్ఎఫ్ నాయకుడు డి ఎన్ చక్రవర్తి పాల్గొన్నారు.

# యాదవ చారిటబుల్ ట్రస్ట్ కార్యవర్గం ఎన్నిక

పెద్దపల్లి జిల్లా ఆర్.సి.ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఎన్నికను పూర్తి చేసినట్లు,ఎన్నికలలో 34 మంది సభ్యులకు గాను 31మంది సభ్యులు ప్రత్యక్షంగా కార్యవర్గ ఎన్నికలో పాల్గొన్నారని ప్రధాన ఎన్నికల అధికారి నుచ్చు శ్రీనివాస్ యాదవ్,సహాయ ఎన్నికల అధికారి పడాల సత్యనారాయణ తెలిపారు. యాదవ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడిగా మారం తిరుపతి యాదవ్, ఉపాధ్యక్షుడిగా శిలారపు పర్వతాలు, ప్రధాన కార్యదర్శిగా గొడుగు రాజకొమురయ్య, ఉప కార్యదర్శిగా పర్శ బక్కయ్య, కోశాధికారిగా మేకల మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తమ్మడబోయిన ఓదెల యాదవ్ ను ట్రస్ట్ గౌరవాధ్యక్షుడిగా నియమించారు. ట్రస్టీలుగా గంట రాములు, సంధనవేని రాజేందర్, పెగడ రమేష్,ధారబోయిన నరసింహాం,మేకల కొమురయ్య, సల్పాల సుమలత,తాత రాజు యాదవ్,మల్లెత్తుల నాగరాజు లను ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. ఎన్నికైన కార్యవర్గానికి గురువారం ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను ప్రధాన ఎన్నికల అధికారి నుచ్చు శ్రీనివాస్ అందజేశారు. నూతనంగా ఎన్నికైన ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, ఎన్నికకు సహకరించిన యాదవ సంఘం పెద్దలు గంట రాములు యాదవ్, తొట్ల తిరుపతి యాదవ్, యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేని రాజేందర్ యాదవ్, సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మండపాలలో కొలువు దీరిన గణనాథుడు







**వాంకిడి ,ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక):-**

మండల కేంద్రంలోని హనుమాన్ బస్తీ, ఇందిరా నగర్, శివాకేశవ నగర్, రామ్ నగర్, అర్జుగూడ, బెస్తవాడ, లక్ష్మి నగర్, పెర్కవాడ, శివాలయం లతో పాటు, మండలం లోని అన్ని గ్రామాల్లో గణేష్ నవరాత్రుల ను పురస్కరించుకొని మండపాలలో గణనాథుడు కొలువుదీరాడు. మండపాలలో కొలువు దీరిన గణనాథుడి కి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు గావించారు. 21 రకాల కూరగాయలతో, పిండి వంటలు స్వామి వారికి నైవేద్యంగా సమర్పించారు. ప్రతి వాడ వాడాలో గణనాథుడి నామస్మరణ మారు మోగింది, రాత్రి వేళలలో మండపాలలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. మండపాల నిర్వాహకులు మండపాలను శోభయమానంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మండపాలలో నిర్వాహకులు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

## ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు



**లక్షెట్టిపేట, ఆగష్టు28,తెలంగాణ పత్రిక**

ఈరోజు లక్షెట్టిపేట పట్టణంలో విజిలెన్స్ అధికారులు ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా ఫర్టిలైజర్స్ ముఖ్యంగా యూరియా నిల్వలను, రైతులకు డీలర్స్ అందించిన బిల్స్, డీలర్స్ కి కంపెనీల నుంచి వచ్చిన స్టాక్స్ మరియు లైసెన్సులు అన్ని వెరిఫై చేయడం జరిగింది. తనిఖీలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జెండా వెంకటాపూర్ మరియు ప్రైవేటు ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది. ఇట్టి తనిఖీ విజిలెన్స్ ఎస్పి శ్రీ శ్రీనివాస రావు గారి ఆధ్వర్యంలో, సిఐ ప్రశాంత్, ఏఇ సి.హెచ్ సురేష్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ మరియు కానిస్టేబుల్ అనిల్ కుమార్ పాల్గొనడం జరిగింది.

## యూత్ క్లబ్ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎస్సై




**దేవరుప్పుల, ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక):**

మండలంలోని చిన్నమడూరు గ్రామ నవయుగ యూత్ అసోసియేషన్ నూతనభవనాన్ని గురువారం దేవరుప్పుల సబ్ ఇన్స్పెక్టర్ సృజన్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై యూత్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. యువత చేస్తున్న కార్యక్రమాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో యువతే కీలకమని అందుకు యువత ముందుండాలని సూచించారు. యువత ముందుండి సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు. యూత్ సభ్యులు సొంత భవనాన్ని నిర్మించుకోవడం ఆనందంగా ఉందని వారిని అభినందించారు. యూత్ ముఖ్యంగా డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, యువత మత్తు బారిన పడకుండా చూడాలన్నారు. గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని మంచి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి క్రాంతి, యూత్ అధ్యక్షులు మడికొండ మహేష్, యూత్ కమిటీ సభ్యులు, మాజీ అధ్యక్షులు, యూత్ సీనియర్ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ సరిపడా యూరియా సరఫరా చేయాలి

**పినపాక , ఆగష్టు 28 (తెలంగాణ పత్రిక)**





రైతులకు సరిపడా యూరియాను తక్షణమే సరఫరా చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం పినపాక మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, వినతి పత్రం అందజేశారు.మిర్చి,వరి,పత్తి మొక్కజొన్న,ఆకు కూరలు,కూరగాలు,ఇతర పంటలు సాగు చేసుకుంటున్న రైతులకు యూరియా సకాలంలో సరిపడి సరఫరా చేయకపోవడం వల్ల రైతులు నష్టాలభారిన పడే పరిస్థితులు ఏర్పడ్డాయని,అప్పులు చేసి సాగు ప్రారంభించిన రైతులకు యూరియా అందకపోవడంతో దిగుబడి సన్నగిల్లి భారీ స్థాయిలో నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు.తెలంగాణ రాష్ట్రం రైతాంగాకి సరిపడ 10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 5.32లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేసి చేతులు దులుపుకుంది.దీంతో రాష్ట్రంలో యూరియా కొరత ప్రమాదకర స్థాయికి చేరుకోవడంతో రైతన్నలు ఆందోళనలకు గురి అవుతున్నారు.తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి జిల్లా,పినపాక మండల రైతాంగానికి సరిపడ డిమాండ్ అనుగుణంగా యూరియా సకాలంలో సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని, యూరియా పంపిణీలో అవినీతి, పైరవీలు,దళారీ వ్యవస్తను అదుపుచేసి ప్రతీ రైతుకు యూరియా అందించాలని, అదేవిదంగా పూర్తి సబ్సిడీతో ఎరువులు,పురుగుమందులు,వ్యవసాయ పరికరాలు అందించాలని ఏఐకెఎస్ అనుబంద తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మండల తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశాము.ఈ యొక్క వినతిపత్రాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదించి యూరియా కొరత సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం మనోహర చారి సిపిఐ జిల్లా నాయకులు,తోగటి కుమార్ ఏఐటీయూసీ,మండల కార్యదర్శి ,పత్తిపాటినాగేశ్వరావు సిపిఐ జిల్లా నాయకులు,పద్మనాభ రాజు సిపిఐ మండల కార్యదర్శి,గడ్డం వెంకటాచారి సిపిఐ జాయింట్ సెక్రటరీ,మన్యం ఐలయ్య రైతు సంఘం మండల కార్యదర్శి,వర్స నరసింహారావు,గురజాల సుబ్రహ్మణ్యం,రమణాచారి,తంగేళ్లపల్లి వెంకన్న రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పొన్కల్ గ్రామ పంచాయతీ కార్యాలయం బోర్డుపై ఓటర్ల జాబితా ప్రదర్శన : ఈఓ రాహుల్



**జన్నారం భోజనపు సురేందర్ ఆగష్టు 28 (తెలంగాణ పత్రిక )**

జన్నారం మండలం పొన్కల్ గ్రామ పంచాయతీ కార్యాలయం బోర్డుపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాను ప్రదర్శించినట్లు ఈఓ రాహుల్ తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి ఓటర్ల జాబితాను గురువారం ఉదయం ప్రదర్శనకు ఉంచారు.ఓటర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకుల పరిశీలన కోసం ఈ జాబితాను ప్రదర్శించినట్లు ఈఓ తెలిపారు. జాబితాలోని వివరాలను ఓటర్లు సరిచూసుకొని అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అమీనాబాద్ లో ఘనంగా గణేష్ నవరాత్రుల ఉత్సవ సంబరాల ప్రత్యేక పూజలు

**-విగ్రహ దాత గోళ్ళ నవ్య నరేష్ కుమార్ -**




**అనంతగిరి : ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక)**

అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామ బస్టాండ్ సెంటర్ లో వినాయక విగ్రహ దాత గోళ్ళ నరేష్ కుమార్, నవ్య దంపతులు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గణేశు ని ప్రతిష్టించి పురోహితులు తీర్ధం వెంకటేశ్వర శర్మ వేద పండితుల మంత్రచారణతో గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా గోళ్ళ నరేష్ మాట్లాడుతూ ప్రశాంతత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని గణేశుని ఆశీస్సులతో గ్రామము సుభిక్షంగా ఉండాలని కోరుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, తదితరులు పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న 34 వ సంవత్సర వర్ష వాష్



**వాంకిడి, ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక):-**

వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో 34వ సంవత్సర వర్ష వాష్ 49 వ రోజు బుధవారం భంతే భరద్వాజ్ అంబేద్కర్ రచించిన బుద్ధ మరియు అతని ధర్మం పై ప్రవచనం చేశారు. బుధవారం ఖీర్ దాన్‌ను (ప్రసాదం) ఉపాసక్ ముంజమ్ లక్ష్మణ్, కె.బి.నగర్, వాంకిడి ఏర్పాటు చేశారు. బౌద్ధ సమాజం ఉపాసక్ ముంజమ్ లక్ష్మణ్ మరియు వారి కుటుంబానికి చాలా కృతజ్ఞతలు తెలిపారు.ఈ ప్రవచనానికి వాంకిడి అంబేద్కర్ యువజన సంఘం, విద్యార్థి యువజన సంఘం మరియు రమబాయి మహిళా మండలి నాయకులు హాజరయ్యారు.

## 12 ఏళ్లుగా గణనాథుని సేవలో జై భవానీ యూత్

**-ఇందూరు నగరంలో ఆదర్శంగా ఎల్లమ్మగుట్ట యువకులు**

**విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, ఆగస్టు 27, (తెలంగాణ పత్రిక)**



ఇందూరు నగరంలో ఈసారి కూడా భారీ ఎత్తున విగ్రహాలను ప్రతిష్టించారు.. మరోవైపు ఎల్లమ్మ గుట్ట లోని జై భవానీ యూత్ సభ్యులు ఆదర్శంగా నిలుస్తున్నారు.. 12 ఏళ్లుగా వినాయకుని సేవలో తరిస్తున్నారు.. ఎల్లమ్మ గుట్టలో జై భవాని యూత్ ఆధ్వర్యంలో యువకులు ఈసారి భారీ గణనాథున్ని ప్రతిష్టించారు.. ధూల్ పేట్ నుంచి తీసుకొచ్చిన భారీ వినాయకుడు ఆకట్టుకుంటున్నాడు.. 12 ఏళ్లుగా ఎల్లమ్మ గుట్టలో జై భవాని యూత్ ఆధ్వర్యంలో వినాయకుడిని ప్రతిష్టిస్తున్నారు.. ఈసారి కూడా అత్యంత భక్తశ్రద్ధలతో బొజ్జ గణపయ్యను తీసుకొచ్చి నెలకొల్పారు.. హిందూ ధర్మ పరిరక్షణ కోసం సనాతన ధర్మం కాపాడుతూ బాలగంగాధర్ తిలక్ ఇచ్చిన పిలుపును తూచా తప్పకుండా ఆచరిస్తున్నారు.. తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు చేరీ కొలుస్తున్నారు.. భారతీయులు అంతా గణపతులు ప్రతిష్టించాలని ఐక్యత చాటాలని జై భవాని యూత్ సభ్యులు అందరినీ కోరుతున్నారు..

## కొలువుదీరిన గణనాథులు

**-ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 28**



రాజన్న సిరిసిల్ల జిల్లా మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గణనాథులు కొలువుదీరాయి. వినాయక నవరాత్రి ఉత్సవాలు బుధ వారం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి.మండల కేంద్రంలోని గణేష్ మండపాల నిర్వాహకుల ప్రత్యేకంగా అందంగా ముస్తాబు చేసిన మండపాలలో గణనాథులను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా వేద పండితులు వేద మంత్రోచ్చరణల మధ్య గణనాథునికి పువ్వులు,గరక, ప్రీతి ప్రతమైన ఉండ్రాల పాయసాన్ని సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు తొమ్మిది రోజులపాటు గణనాథుని భక్తి శ్రద్ధలతో పూజలను భక్తులు నిర్వ హించనున్నారు.భక్తులు ఇండ్లలో వినాయక విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలను చేశారు. ఈ నవరాత్రి ఉత్సవాలల్లో ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు,అన్నదాన కార్యక్రమాలు చేపట్ట నున్నారు. వాడవాడలో గణనాథులు కొలువు తీరడంతో మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది.

## గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన

**-ఎస్ సి బి నగర్ ప్రజలు**



**కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కార్పొరేషన్ 12 వార్డ్ సుభాష్ చంద్రబోస్ నగర్ నందు ఏర్పాటుచేసిన సిద్ధి వినాయక మండపం లో బుధవారం గణనాథుడు కొలువు తీరడంతో ప్రత్యేక పూజలు భాగంగా నిర్వహించారు నవరాత్రుల్లో మొదటి రోజు ఘనంగా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో గణనాథనికి ఇష్టమైన పిండివంటలతో అర్చనలతో అత్యంత వైభవంగాపూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యడం జరిగినదని ఆలయ సిద్ధి వినాయక ఆలయ కమిటీ అభిప్రాయం వ్యక్తం చేశారు ప్రజలందరికీ విఘ్నేశ్వరుడి ఆశీస్సుల తో ఎల్లప్పుడూ సుఖశాంతు అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆ దేవున్ని వేడుకున్నట్లు తెలిపారు,ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తజనం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం

GENERAL NEWS

## పోతారం-ఇప్పపెల్లి మధ్య నిలిచిన రాకపోకలు

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 28



కథలాపూర్ మండలంలోని గ్రామాల్లో గురువారం ఉదయం నుంచి భారీగా వర్షం కురుస్తుంది పలు గ్రామాల్లో రోడ్లపై వర్షం నీరు ఉద్రిక్తంగా మారుతుంది మండలంలోని పోతారం-ఇప్పపెల్లి గ్రామాల మధ్య వాగు ఉధృతంగా ప్రవహించడంతో ఇరు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి అటువైపు ఎవరు వెళ్లకుండా రోడ్డుపై గ్రామపంచాయతీ సిబ్బంది వారు ట్రాక్టర్ అడ్డుపెట్టినట్లు గ్రామస్తులు తెలిపారు

## వాడవాడన కొలువుతీరిన గణనాథుడు

-ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు...

-పాల్గొన్న మహిళలు,యువకులు...



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

వినాయక నవరాత్రోవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు, అనంతరం స్వామివారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐక్యత, భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులను అందించాలని విఘ్నేశుడిని ఆకాంక్షించారు. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.కల్వకుర్తి మండలంలోని పెద్ద సంఖ్య లో యువకులు, వివిధ సంఘాల ప్రతినిధులు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. ప్రగతి యువజన సంఘం సభ్యులు మొక్తల మధు గౌడ్,గంజి గోపాల్, నాకినమోని ప్రశాంత్, బడుక మహేష్, గంజి ఆంజనేయులు, శ్రీకాంత్,శివ గౌడ్, బత్తుల జేశ్వంత్,గంజి శ్రీనాథ్, అర్సోజు శివ సాయి చారి,కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో ఎస్డిఆర్ఎఫ్ బృందాలతో సహాయక చర్యలు

– సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక):



గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా సిద్దిపేటలోని ప్రాంతాలు నీటిమయమయ్యాయి. ఎస్డిఆర్ఎఫ్ బృందాల సహాయంతో గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ ఆధ్వర్యంలో సహాయక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఎస్డిఆర్ఎఫ్ 8వ బెటాలియన్ బృందాలతో రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు కోమటి చెరువు ఉధృతంగా ప్రవహించి శ్రీనగర్ కాలనీ, భారత్ నగర్, హరిప్రియ నగర్, శ్రీనివాస్ నగర్ కాలనీలలో సందర్శించడం జరిగింది. ప్రజలకు ఎక్కడైనా నీటి ప్రవాహంతో సమస్యలు ఉంటే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని తెలిపారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్నా త్వరగా పరిష్కరించడానికి ఎస్డిఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. హైదరాబాద్ రోడ్డు నయాపూల్ బ్రిడ్జి పక్కన ఉన్న గోశాలను కూడా సందర్శించడం జరిగింది. గోశాలలో ఉన్న గోవులను సంబంధిత నిర్వాహకులతో కలిసి సురక్షిత ప్రాంతానికి తరలించడం జరుగుతుందన్నారు.

## మండలం లో జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికలకు ఎస్సిలకు ప్రాధాన్యత ఇవ్వాలి

మంగపేట,ఆగస్టు,28(తెలంగాణ పత్రిక)



వెనకపడిన ప్రాంతామైంటువంటి ములుగు జిల్లా మంగపేట మండలం కేంద్రంలో 2005లో స్థానిక ఎన్నికలు జరిగాయి అప్పటి నుండి ఇప్పటి వరకు మంగపేట మండలం లో స్థానిక ఎన్నికలు జరగలేదు సుమారు ఇరవై సంవత్సరాలు గడుస్తున్నవి ఇప్పటికైనా స్థానిక ఎన్నికలు జరుగే ల ప్రభుత్వం చోరువా తీసుకోవాలి మారుమూల వెనకబడిన ప్రాంతమైనటువంటి మంగపేట మండలంలో జడ్పీటీసీ ఎంపీటీసీ లు రిజర్వేషన్ ప్రకారం ఎస్సి లకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర ప్రభుత్వంను కోరుతున్నాం స్థానిక ఎన్నికలు లేక మంగపేట మండలం అభివృద్ధి లో వెనుక పడిపోతుంది స్థానిక ఎన్నికలు లేక అధికారులు మరియు పార్టీల నాయకులు ఇష్ట రాజ్యంగా జరుగుతున్నవి మంగపేట మండల కేంద్రం లో ఇంతకుముందు జడ్పీటీసీ ఎన్నికలో ఎస్టీ బీసీ జనరల్ పదవి కాలాలు ముగిశాయి గనుక ఇప్పుడు ఎస్సిలకు కచ్చితంగా ఇవ్వాలని, లేదు జడ్పీటీసీ ఎన్నికలు ఎస్సికి ఇవ్వకుండా పక్కదారి పట్టిస్తే మాత్రం మంగపేట మండలలో ఎస్సి సంఘాల నాయకులు ప్రజా సంఘాల నాయకులు ప్రజలతో ధర్నాలు రాస్తా రోకోలు కలెక్టర్ ఆఫీస్ ముట్టడించడానికి సిద్ధం అవుతామణి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమం లో దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు లంజపెల్లి సారయ్య కోలుకుల కిరణ్ ఇసంపెల్లి ఉదయ్ దాసరి విష్ణు దాసరి మహేష్ డిలీఫ్ కాట ఆదిలక్ష్మి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రగతినగర్‌లో బాబాయ్ హొటల్ కొత్త శాఖకు శుభారంభం

– ఎమ్మెల్యే కేపీ వివేకానంద

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 28:

రుచుల పరంపరకు కొత్త మైలురాయిగా నిలుస్తూ "బాబాయ్ హొటల్" తన నూతన శాఖను ప్రగతి నగర్ మిథిలా నగర్‌లో ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై కొత్త శాఖను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ఎనిమిది దశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాల భోజన ప్రియులను రుచుల పండుగతో అలరిస్తున్న బాబాయ్ హొటల్ ఇప్పుడు మిథిలా నగర్ ప్రజలకు మరింత చేరువ అవడం ఆనందకరమైన విషయమన్నారు.



సంప్రదాయం, నాణ్యత కలగలిపిన ఆహార విందుతో ఈ హొటల్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది" అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రేటర్ హైదరాబాద్ వడ్డెర సంఘం అధ్యక్షులు దండుగుల స్వామి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్‌రాజ్, అడ్వకేట్ కమలాకర్, శ్రీకర్ గుప్తా, సాంబశివ రెడ్డి, చిన్నా చౌదరి, వైఎస్, శివనాయక్, ప్రసాద్, అర్పితా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. మిథిలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రవీంద్రనాథ్ ఠాగూర్, చెంగల్ రాయుడు, పోతినేని ప్రవీణ్, చంద్ర మోహన్, విజయ్, శ్రవణ్, వెలగపూడి శ్రీనివాస్, రమేష్, వెంకట్. హొటల్ నిర్వాహకులు పవన్ కుమార్–స్వప్న, నవీన్ కుమార్–స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన కర్మల కు శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ ఆర్థిక సహాయం

-బాధిత కుటుంబానికి ఐదు వేల రూపాయలు అందజేసిన శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ సభ్యురాలు కొమరం ధనలక్ష్మి

మంగపేట,ఆగస్టు28(తెలంగాణ పత్రిక)

మంగపేట మండలం రాజుపేట గ్రామానికి చెందిన కర్రి పుల్లయ్య ఇటీవల అనారోగ్యం తో మరణించాడు.రోజువారీ హమాలీ పని చేస్తూ జీవనం గడిపే కర్రీ పుల్లయ్య చనిపోవడం తో వారి కుటుంబం దశ దిన కర్మలు చేయుటకు తీవ్ర ఇబ్బంది పడుతుంటే స్థానికులు శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ కు



సమాచారం అందిచగా శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ ఛైర్మెన్ బాడిశ నాగరమేష్ వెంటనే స్పందించి ట్రస్ట్ సభ్యురాలు కొమరం ధనలక్ష్మి చే బాధిత కుటుంబానికి ఐదు వేల రూపాయలు అందజేసి వారి కుటుంబాన్ని ఓదార్చి,అందజేశారు.ఆపదలో వున్నా బాధిత కుటుంబానికి అడగగానే అండ గా నిలిచిన శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ కు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో స్థానికులు కర్రి శ్రీను, జానపట్ల జయరాజు,జై భీమ్ రామ్మోహన్, కర్రి చందు,కరకపల్లి సత్యం,కర్రి వెంకటేశ్వర్లు,సాయి,కర్రి వెంకన్న,రాములు తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన గణనాథులు ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు

-గొల్లపల్లి పట్టణ పద్మశాలి సేవా సంఘంలో మట్టి గణపతి

గొల్లపల్లి ఆగస్టు 28 తెలంగాణ పత్రిక

గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గణనాథులు కొలువుదీరాయి. వినాయక నవరాత్రి ఉత్సవాలు బుధ వారం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి.మండల కేంద్రంలోని గణేష్ మండపాల నిర్వాహకుల ప్రత్యేకంగా అందంగా ముస్తాబు చేసిన మండపాలలో గణనాథులను ప్రతిష్టించారు.ఈ సందర్భంగా వేద పండితులు వేద మంత్రోచ్చరణల మధ్య గణనాథునికి పువ్వులు,గరక, ప్రీతి ప్రతమైన ఉండ్రాల పాయసాన్ని సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు తొమ్మిది రోజులపాటు



గణనాథుని భక్తి శ్రద్ధలతో పూజలను భక్తులు నిర్వహించనున్నారు.భక్తులు ఇండ్లలో వినాయక విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలను చేశారు. ఈ నవరాత్రి ఉత్సవాలల్లో ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు, కార్యక్రమాలు చేపట్ట నున్నారు. వాడవాడలో గణనాథులు కొలువు తీరడంతో మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది,ఈ కార్యక్రమంలో గొల్లపల్లి పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు అంకం భూమయ్య, కార్యదర్శి చౌటపల్లి తిరుపతి (బట్టల దుకాణం),ఉపాధ్యక్షులు గాజంగి హన్మద్లు, కోశాధికారి అంకం లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి చౌటపల్లి రఘునందన్, ఈ కార్యక్రమంలో చౌటపల్లి తిరుపతి, అందె లక్ష్మణ్, అంకం లింబాద్రి గాజింగి సత్తయ్య, గూడూరు రాజయ్య, సామల వీరస్వామి, సమ్మయ్య , వెంకటస్వామి, భూమేష్ , గణేష్ ,సాయి అరుణ్ కుమార్ ,పద్మశాలి కుల బాంధవులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## రైతాంగ హక్కుల కోసం అమరులైన వీరులను మర్చిపోలేము - సిపిఐ

-సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 28:

రైతాంగ హక్కుల కోసం 2000 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన బషీర్ బాగ్ పోరాటం వల్లనే నేటికీ విద్యుత్ ఛార్జీలు సామాన్యులకు అందుబాటులో ఉన్నాయని, నాటి పోరాటంలో అమరులైన రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి ల త్యాగాలు వృథా కాలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పేర్కొన్నారు. జగద్గిరిగుట్టలోని అమరవీరుల స్థూపం వద్ద సిపిఐ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనాటి కాలంలో రైతులు విద్యుత్ సమస్యలతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, కరెంటు ఛార్జీలు పెంచే



ప్రయత్నం చేసిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీలు పిలుపునిచ్చి వేలాది మంది రైతులు చలో హైదరాబాద్ ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. ఆ నిరసనను అణచివేయడానికి అప్పటి ప్రభుత్వం పోలీసులతో కాల్పులు జరిపించగా, మన ప్రాంతానికి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి, బాలకృష్ణలు వీరమరణం పొందారని బాధ వ్యక్తం చేశారు. అమరుల కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ, రైతులకు విద్యుత్ అందుబాటులో ఉండటం నేడు కమ్యూనిస్టు పోరాటాల ఫలితమని ఉమా మహేష్ స్పష్టం చేశారు. అమరవీరులు చూపిన పోరాట స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా ఉద్యమాలకు సిద్ధం కావాలని కార్యకర్తలను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, సీనియర్ నాయకులు సి. వెంకటేష్, కత్తుల దుర్గయ్య, ప్రజానాట్యమండలి బాబు, శాఖ కార్యదర్శి సహదేవ్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు దప్పు రామస్వామి, తొండ వెంకట్, సిపిఐ నాయకులు రాజు, చారి, ఇమామ్, మాముద్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం స్కాలర్షిప్లను విడుదల చేయాలని వినాయకునికి వినతి

పెద్దపల్లి జిల్లా,ఆర్సి ఆగస్టు 28 తెలంగాణ పత్రిక

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్స్ మరియు స్కాలర్షిప్లను విడుదల చేయాలని "వినాయకుని"కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి అజ్ఞానం తొలగించి,తగిన బుద్ధి చెప్పి విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్స్ స్కాలషిప్లను విడుదల చేసేలాగా దీవించాలని వినాయకుడిని వేడుకోవడం జరిగింది అని అన్నారు.ప్రభుత్వాలు మారిన విద్యార్థుల గోసలు మారడం లేదని,ఆరు పథకాల పేరిట రాష్ట్రాన్ని ఆగం చేసిండు అని మండిపడ్డారు.విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్స్ స్కాలర్షిప్లను విడుదల చేయకుండా కాలక్షేపం చేస్తున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని విద్యార్థులకు రావలసిన ఫీజులను 8300 కోట్లను పెండింగ్ ఉన్నవని అన్నారు.విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విదార్థుల దగ్గరి నుండి వసూలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.హాస్టల్లో కనీసం మౌళిక వసతులు లేకుండా విద్యార్థులు అనారోగ్యానికి గురై చనిపోతున్న ఈ ముఖ్యమంత్రి



నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం చాలా బాధాకరమని అన్నారు.పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్ లో వసతులు సరిగా లేని కారణంగా అద్దె భవనంలో విద్యార్థులు ఇరుకిరుకు గదుల్లో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మెస్,కాస్మోటిక్ ఛార్జీలు పెంచలేదని తద్వారా నాణ్యమైన భోజనం అందడం లేదని దీనికి ప్రభుత్వ వైఫల్యం మే కారణమని ఆరోపించారు.పరిసరాల్లో ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ గురుకులాల్లో టీచింగ్–నాన్ టీచింగ్ సిబ్బంది లేని కారణంగా విద్యార్థులే చదువుకోవాల్సిన దౌర్భాగ్యమైన స్థితికి దిగజారిందని అన్నారు. దీనితోపాటు గురుకులలో నిత్య కృత్యంగా మారిన ఫుడ్ పాయిజన్లను అరికట్టలేక పోయింది.అధికారులు మంత్రులు పేపర్ల ప్రకటనలకే తప్ప సమస్య పరిష్కారం జరిగిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు.మత్తు, మాదక ద్రవ్యాలు,గంజాయి విచ్చలవిడిగా పాఠశాలలో కళాశాలల కేంద్రంగా పెరిగిపోతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, విద్యార్థులను పట్టించుకునే బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు..?అదే విధంగా సకాలంలో ఫీజులు అందని కారణంగా కొన్ని ప్రైవేటు కళాశాలలో డిగ్రీ కళాశాలలో మూసివేసిన వైనం చోద్యం చూస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి వెంటనే మొండి బకాయలను విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు. అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై అధికారులు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.విద్యను పూర్తిగా వ్యాపారంగా మారుస్తున్న యాజమాన్యాలపై చట్టరిత్య చర్యలు తీసుకొని గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.మంత్రులు ఎమ్మెల్యేలు రాష్ట్ర ముఖ్యమంత్రి విషయాలన్నిటిపై చర్చించి నిర్ణయాలు తీసుకుని విద్యా సంస్థలను విద్యా రంగాన్ని అభివృద్ధి చేయాలని పెద్దపల్లిలో కొలువుదీరిన గణనాథునికి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి అజయ్ నాయకులు అరవింద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించిన...ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్..





**పెద్దపల్లి జిల్లా ఆర్.సి.ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక)**

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ.ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ అంతర్గం మండలంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించారు.ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నీటితో నిండిపోవడంతో,62 గేట్లు ఉండగా 40 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు ఎమ్మెల్యే కు వివరించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో సుమారు 3.5 మీటర్ల నీటి ఎత్తు నమోదు కాగా, దాదాపు7 లక్షల క్యూసెక్ల నీరు ఇన్‌ఫ్లో వస్తుండగా,6.5 లక్షల క్యూసెక్ల నీటిని ఔట్‌ఫ్లో ద్వారా విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సంబంధిత ఇరిగేషన్ అధికారులతో సమావేశమై,నీటి పరిస్థితులు మారుతున్న ప్రతిసారీ ప్రజలకు,గ్రామ పంచాయతీలకు, సంబంధిత విభాగాల అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆదేశించారు.అలాగే వరుసగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,నదీ తీర ప్రాంతాల్లో నివసించే వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అధికారులు,వివిధ విభాగల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# ప్రజల భద్రతే మా ప్రాధాన్యం - వరద నీటి సమస్యపై కట్టుదిట్టమైన చర్యలు

**-గాజుల రామారం డివిజన్ లోని ఆదర్శ్ నగర్ లో వరద నీటి ప్రవాహ సమస్యను పరిశీలిస్తున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 28:**



గాజుల రామారం డివిజన్ ఆదర్శ్ నగర్ కాలనీలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఇళ్లలోకి నీరు చేరినట్లు స్థానిక కాలనీ వాసుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కాలనీని సందర్శించి వరద నీటి ప్రవాహ సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి వరద నీటి ప్రవాహంతో పాటు మురుగునీటి సమస్యను పరిష్కరించామని, ఎత్తయిన కాలనీల నుంచి వస్తున్న వర్షపు నీటితో లోతట్టు ప్రాంతాలలోని ఇళ్లలోకి నీరు చేరడం వల్ల ఈ సమస్య తలెత్తుతుందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు ఎస్ఎన్డిపి క్రింద ఇప్పటికే అనేక నాలాలను అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో కూడా వర్షపు నీటి సమస్యను పరిష్కరించేందుకు పనిచేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన వర్షపు నీటి ప్రవాహ సమస్యను పరిష్కరించాలని, ఈ సమస్య శాశ్వత పరిష్కారానికై ప్రత్యేక ప్రణాళికలను రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సులముల గోపాల్, ప్రధాన కార్యదర్శి కె.సాగర్ రావు, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, సలహాదారు దయాకర్, కాలనీ వాసులు కృష్ణ, వి.గోపాల్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నవాబ్ భాయ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, చిన్నా చౌదరి, చందు సుంకరి, నవీన్, శివా నాయక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా జిల్లాలో కురిసినభారీ వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య .**

**సంగారెడ్డి ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.**





జిల్లాలో కురిసిన వర్షాలపట్ల అన్ని శాఖలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు . గురువారం సంగారెడ్డి పట్టణ పరిధిలోని రేణిగుంట ఎర్రగుంట, మాసాను కుంట చెరువులు వరదనీటితో పొంగిపొర్లుతున్న నేపథ్యంలో కలెక్టర్ స్వయంగా పర్యటించారు. రేణిగుంట చెరువులో ఏర్పడిన గండిని పరిశీలించిన కలెక్టర్ తక్షణ మరమ్మత్తులు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. చెరువు కట్టలు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని, నీరు సవ్యంగా కిందికి పారేలా మార్గాలు కల్పించాలని సూచించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ – వాగులు, చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్లకుండా ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని, రెవెన్యూ, పోలీస్, నీటి పారుదలశాఖ , మున్సిపల్ శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టంచేశారు.జిల్లాలో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నంబర్ 08455 – 276155 ఏర్పాటు చేయబడిందని కలెక్టర్ తెలిపారు. కొనసాగుతున్న వర్షాల దృష్ట్యా, సంబంధిత అన్ని విభాగాలు, తక్షణ చర్యలు తీసుకోవాలని కార్యకలాపాలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని చెరువులు, వాగులు భారీ వర్షాల కారణంగా పొంగిపొర్లే పరిస్థితి నెలకొంది, ప్రతి చెరువు కట్టవద్ద ఇంజనీర్లు, క్షేత్ర అధికారులు తనిఖీ చేయాలి.చెరువుల సమీప గ్రామాలకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వాలి. చెరువుల కట్టలు,వాగులవద్ద ఇంజనీర్లు తనిఖీలు నిర్వహించి భద్రత చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు . ఇంటింటికీ తిరిగి ఇంటెన్సివ్ జ్వర సర్వేలు నిర్వహించి, సత్వర చికిత్సఅందించాలని , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని ముఖ్యమైన మందులు అందుబాటులో ఉండేలాచూసుకోవాలని అన్నారు. తండాలలో గర్భిణీ స్త్రీలు (EDD - Expected Date of Delivery) నిశితంగా పర్యవేక్షణలో ఉండాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. ANMలు, ఆశా వర్కర్లు రోజువారీగా తండాలను సందర్శించి, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితుల నివేదికలను సమర్పించాలని తెలిపారు . తాండా లలో గర్భిణీ స్త్రీలు ఎటువంటి ప్రమాద పరిస్థితిని ఎదుర్కోకుండా ముందస్తు వైద్య చర్యలు చేపట్టాలని ప్రతి కేసును నిశితంగా పర్యవేక్షించి, తల్లీబిడ్డల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను అన్నారు . మునిసిపాలిటీలు – గ్రామ పంచాయతీ ప్రాంతాలలో వర్షపు నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దోమల పెరుగుదలను అరికట్టేందుకు ఆయిల్ బాల్స్ వదలడం, దోమల మందు పిచికారి నిర్వహించడం తప్పనిసరి అని ఆదేశించారు. అన్ని లోతట్టు ప్రాంతాలు , మురుగు కాలువలను వెంటనే శుభ్రం చేయాలని తెలిపారు . వాహకాల ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించడానికి పారిశుధ్య చర్యలను బలోపేతం చేయాలన్నారు . పట్టణ ,గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యమైన రహదారులు, జంక్షన్లలో గుంతలను వెంటనే పూడ్చే చర్యలు చేపట్టాలి. త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని RWS & మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామంలో రోజువారీగా నీటి నమూనాలు సేకరించి ల్యాబ్ పరీక్షలు చేయాలి. ప్రతీ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలో నీటి నిల్వ ట్యాంకులను క్లోరినేట్ చేసి శుద్ధి చేయాలి. మురికినీరు లేదా మట్టికణాలు కలిసిన త్రాగునీటిని శుద్ధి చేయడానికి అలమ్, క్లోరిన్ వాడకం తప్పనిసరని సూచించారు . ప్రధాన జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, గ్రామీణ రహదారులన్నీ క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని R&B & పంచాయతీ రాజ్ – అధికారులను ఆదేశించారు .వాహన రాకపోకలకు ఆటంకం కలుగకుండా, రహదారుల భద్రత, మరమ్మత్తుల తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు . వర్షాల కారణంగా రహదారులు దెబ్బతినడం, గుంతలు ఏర్పడటం, వాహన రాకపోకలకు ఆటంకం కలుగకుండా తక్షణ తనిఖీలు నిర్వహించి కలగడం సహజం. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని తెలిపారు . రోడ్లలో గుంతలు ఉన్న చోట తాత్కాలిక మరమ్మత్తులు 48 గంటల్లోపు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి , సంగారెడ్డి తహసీల్దార్ జయరామ్ , మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి , సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద క్రమేపీ పెరుగుతున్న గోదావరి నది నీటి ప్రవాహం**

**-అత్యవసరమైతే వెంటనే 100 కు ఫోన్ చేయండి**

**-ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

**కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక )**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. భద్రాచలం:-ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉదృతంగా ప్రవహిస్తున్నది.కావున గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ ఇతర శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతుందని తెలియజేశారు.అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని సూచించారు.ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయని తెలిపారు.ఉదృతంగా ప్రవహిస్తున్న చెరువులు,వాగులు,వంకల వద్దకు వీడియోల కోసం,సెల్ఫీల కోసం వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు.వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఎవరైనా విపత్కర పరిస్థితుల్లో ఉంటే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

## ఇంస్టామర్ట్ లో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

**కరీంనగర్ టౌన్, ఆగస్టు28(తెలంగాణ పత్రిక )**



కరీంనగర్ లోని ఇంస్టామర్ట్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.స్టోర్ మేనేజర్ దిలీప్, ఎఫ్ సి కుమార్ ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు.దిలీప్ మాట్లాడుతూ స్టోర్ లో గణపతి ని పెట్టడం చాలా సంతోషాకరంగా ఉందని అన్నారు.గణపతిని విశేషంగా అలంకరించి పీకర్స్ పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఇంస్టామర్ట్ రైడర్స్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో గణనాధుని పూజల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ వేణు



**పెద్దపల్లి జిల్లా,ఆర్సి ఆగస్టు28 (తెలంగాణ పత్రిక)**

పెద్దపల్లి జిల్లా కార్యాలయాల (ఐ. డి. ఓ. సి) ప్రాంగణంలో ఉన్న శ్రీ. వేంకటేశ్వర దేవాలయ కల్యాణ మండపంలో వినాయక చతుర్ధి సందర్భంగా నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుటకు ఉద్యోగులు గణనాథుడిని టి.ఎన్.జి.వో.ల ఆధ్వర్యంలో జిల్లా ఉద్యోగుల పక్షాన టి.ఎన్.జి.వో.సంఘం-పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, ఉద్యోగ,ఉపాధ్యాయుల జే.ఏ.సీ. ఛైర్మన్ సంఘం ఛైర్మన్ బొంకూరి శంకర్ గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించడం జరిగింది.పూజలకు జిల్లా అదనపు కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న దాసరి వేణు సతీ సమేతంగా విచ్చేసి పూజలో పాల్గొనడం జరిగింది.వారితో పాటు టి.ఎన్.జి.వో.సంఘం-పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఉద్యోగ, ఉపాధ్యాయుల జే.ఏ.సీ.ఛైర్మన్ , ఆలయ సంఘం ఛైర్మన్ బొంకూరి శంకర్ దంపతులు,వారి కార్యదర్శి పిస్క సత్యనారాయణ దంపతులు ఈ పూజలో పాల్గొనడం జరిగింది.ఆలయ ఆస్థాన అర్చకులు శ్రీ.రంగాచార్యులు ఈ పూజను ఘనంగా జరిపించారు.ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.వో.ల పట్టణ అధ్యక్షులు అయిరెడ్డి సందీప్ రెడ్డి ఆలయ కోశాధికారి శ్రీకాంత్,సరిత,రాజ్ కుమార్,జిల్లా పంచాయితీ సెక్రటరీ సంఘం అధ్యక్షులు నుశాంత్ రావు, శ్రీనివాస్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సన్మానం



**పెద్దపల్లి జిల్లా ఆర్సి ఆగస్టు 28 తెలంగాణ పత్రిక**

సుల్తానాబాద్ పట్టణంలో ఓదెల శ్రీ.మల్లికార్జున దేవాలయ అభివృద్ధి కమిటీ డైరెక్టర్గా ఇటీవల ఎన్నికైన సామల యమున – హరికృష్ణ దంపతులను గురువారం రోజున కాంగ్రెస్ నాయకుడు అజయ్ పడాల ఆత్మీయంగా కలిసి వారిని సన్మానించారు.ఈ సందర్భంగా అజయ్ పడాల మాట్లాడుతూ,దేవాలయాలు మన ఆధ్యాత్మిక కేంద్రాలు మాత్రమే కాకుండా,గ్రామ అభివృద్ధికి,ఐక్యతకు ప్రతీకలు.ఈ కమిటీ ద్వారా దేవాలయం అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను.ఎల్లప్పుడూ అవసరమైన సహా సహకారాలు అందించడానికి సిద్ధంగా అందుబాటులో ఉంటానని తెలిపారు.ద

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్**

**కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక )**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం కోర్ట్ లో సెప్టెంబర్ 13 వ తారీకు జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు.1.యాక్సిడెంట్ కేసులు 2.సివిల్ కేసులు 3.చీటింగ్ కేసులు 4.చిట్ పన్డ్ కేసులు 5.భూతగాదాలు కు సంబంధించిన కేసులు 6.వివాహ బంధానికి సంబంధించిన కేసులు 7.చిన్నచిన్న దొంగతనం కేసులు 8.ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 9. కుటుంబ తగాదాలు 10. బ్యాంకు లావాదేవీల కేసులు11. టెలిఫోన్ బకాయిల కేసులు 12. కొట్టుకున్న కేసులు 13. సైబర్ క్రైమ్ కేసులు 14. చెక్ బౌన్స్ కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## నా బాధను ఏ వారికి చేపుకొను





(తెలంగాణ పత్రిక ) న్యూస్ ప్రతినిధి సంగారెడ్డి జిల్లా .

పుల్కల్ మండల ఇసోజీ పేట లో గత 49 సంవత్సరాల క్రితం నీరుడు శ్రీనివాస్ పెంకుటిల్లు నిర్మించుకున్నాడు, అయితే గత నెల రోజులుగా కురుస్తున్న వర్షానికి ఇల్లు మొత్తం ఎటు చూసినా చినుకు చినుకు గా ఉరవడమే కాకుండా చిన్న చిన్న మట్టి పెడలు పడుతున్నాయి, పగలంతా కష్టపడి పనిచేసి సంతోషంగా తిని నిద్రపోదామంటే తినడానికి మరియు నిద్రపోవడానికి స్థలం లేకుండా ఉరుస్తుందని బాధితుడు బాధపడుతున్నాడు,ఉరువడం చూసి ఎపుడు ఏమిజరుగుతుందోనని నిద్రపోకుండా భయభ్రాంతులకు గురౌతున్నారు, ఇల్లు ఎప్పుడు కులుతుందొనని ఇంట్లో ఉన్న వస్తూలని పకింటివరి దగ్గర ఉంచి కాలం గడుపుతున్నామని నిరూడి శ్రినివస్ అన్నారు, జనవరి 27 నా ఇసోజిపెట లో జరిగిన గ్రామ సభా కు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యుల్ దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఆయన మాట్లాడుతూ ఇసోజిపేట గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసామని ఈ గ్రామంలో దాదాపు 123 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని ఆయన హామీ ఇచ్చారు, మంత్రి గారు చెప్పిన మరి అధికారులు ఎందుకు స్పదిచడం లేదని అన్నారు ,ఎన్ని రోజులు ఇలా బాధపడలని కంటికి నిద్ర లేకుండా కష్టలుపడుతున్నమని అధికారులకు ఏ నో సర్ల్ విన్నవించుకున అధికారుల్లో ఏ మాత్రం చలనం లేకుండా పోయారని నా బాధను ఏవరు పటించుకోవడము లేదని శ్రీనివాస్ అతని కుటుంబ సభ్యులు అవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుచున్నారు లేనియెడల 5 రోజుల్లో జిల్లా కలెక్టర్ గారికి విన్నపాలు వినిపిస్తనని అన్నారు.

## కొడిమ్యాలలో ఓటర్ల ముసాయిదా జాబితా ప్రదర్శన

-ఆగస్టు 30న రాజకీయ పార్టీలతో సమావేశం



కొడిమ్యాల, ఆగస్టు 28: తెలంగాణ పత్రిక..

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, కొడిమ్యాల మండల పరిషత్ కార్యాలయంతో పాటు అన్ని గ్రామ పంచాయతీలలో ఓటర్ల ముసాయిదా జాబితాను ఈరోజు ప్రదర్శించారు. ఓటర్లు తమ పేర్లను, వివరాలను సరిచూసుకోవాలని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 30వ తేదీ లోపు మండల పరిషత్ కార్యాలయంలో లిఖితపూర్వకంగా తెలియజేయాలని అధికారులు సూచించారు.?అదేవిధంగా, ఆగస్టు 30న ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ల జాబితా మరియు పోలింగ్ కేంద్రాలపై మండల స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు తప్పనిసరిగా హాజరుకావాలని ఎన్నికల శాఖ అధికారులు కోరారు.

## సంగారెడ్డి జిల్లా సింగూర్ ప్రాజెక్టుకు భారీ వరద నాలుగు గేట్లు ఎత్తివేత



సంగారెడ్డి ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్ట్ హైదరాబాద్కు మాంజీర నీటిని అందించడమే కాకుండా భారీ పంటలకు వరద ప్రాణిగా మారిన సింగూరు నిండుకుండలా మారడంతో, భారీ వర్షాలకు పైనుంచి వరద పోటెత్తడంతో బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తి దిగువకు మాంజీలలో 40.346 క్యూసెక్కులు వదిలినట్లు ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు. ఎగువ ప్రాంతం నుంచి 42.4 97 క్యూసెక్కుల వరద జలాలు ప్రాజెక్టుల్లో చేరుతున్నాయని అన్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 29 టీఎంసీలకు గాను, 18 పాయింట్ 037 టీఎంసీల నీటిమట్టానికి చేరుకుందన్నారు. నాలుగు గేట్లు ఎత్తడంతో దిగువన ఉన్నటువంటి ప్రాంతాలు అప్రమత్తంగా ఉండాలని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు మరియు మత్స్యకారులను పోనివ్వకుండా ప్రతి ఊర్లో సాటింపు చేయాలని హెచ్చరికలు జారీ చేశారు. చిన్నపిల్లలు గాని పెద్దవారు గానీ ప్రాజెక్టు ఉన్నది తీరానికి వెళ్లాలని ఎట్టి పరిస్థితుల్లో బయటకు రావద్దని ఇట్లాంటప్పుడు ఎవరు కూడా నది తీర ప్రాంతాలకు వెళ్ళరాదని తెలపడం జరిగినది.

# అమృతం మన తెలుగు తేనెలొలుకు తియ్యదనం!

కామారెడ్డి,ఆగస్టు28(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నేడు తెలుగు భాష దినోత్సవం తల్లి మొదటి గురువు ,అమ్మ ద్వారానే చిలిపి చిలిపి మాట లతో తల్లి ప్రేమలో నేర్చుకునే భాషే.ఈ రోజు తెలుగు భాష దినోత్సవం.ప్రపంచంలోవెయ్యి భాషలు ఉన్నాయి. మన దేశం లోనేఅనేకభాషలుఉన్నాయి.లిపి లేనిభాషలుకూడాఉన్నాయి గిరిజన, గోండు,ప్రత్యేక తెగల కు ప్రత్యేక భాషలు ఎన్నోఉన్నా యి.భారత రాజ్యాంగం లో 8 వ షెడ్యూల్ లో 22 భాషలు గుర్తింపు పొందినాయి. తను చదివింది ,బోధించేది రాజనీతి శాస్త్రం అయినప్పటికి తెలుగు పై మక్కువ తో తెలుగు బాషా భివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ వీలు దొరికినప్పుడల్లా విద్యార్థులకు తెలుగు ప్రాము కృతను తెలుపుతూనేఉన్నా రు.ప్రస్తుతం కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పౌరశాస్త్రము బోధిస్తున్నారు.తెలుగు ను ప్రేర ణాత్మకంగా తీసుకుంటు వృత్తి లోనుకొనసాగుతున్నారు.ఇంటర్ చదువుతున్నప్పటి నుండే తెలుగులోకవితలురాస్తూ ,రాయడం మనే పిచ్చి 60 సంత్స రాల వయస్సులో కూడా కొన సాగిస్తున్నారు.రవి గాంచని చోటు కవి గాంచును, ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమా జం కవితవస్తువులుగామార్చు కున్నారు.నవరసాలుఅందించే సాహిత్యం లో కనిపించని,విని పించని తన దేహం నిండా అంతర్వహిణిగా పెల్లుబికె భవనాలకు అక్షరం తో రూపం ఇవ్వడంనేర్చుకున్నాడు.వ్యావహారిక భాషలో జనుల భాషలో రాయడం,కళాశాల బస్వతి నుంచి ప్రారంభం అయిన నేడు తెలుగు దినపత్రికల లో రాయడం,సమస్యల పై వ్యా సాలు రాయడం జరిగింది. స్పందన ,ఎన్నికల ముచ్చ ట్లు,షి టీం వంటి కవిత సంపు టలు రాసారు.ఇతర సంకల నల్లో ప్రచురించ బడ్డాయి.రోజు కు ఏదో ఇతి వృత్తం పై రాస్తూ నేఉన్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన హరి తహారం,కాళోజీ జయంతి తెలంగాణ ఆవిర్భావ దినో త్సవం అధికారికంగా నిర్వ హించిన కవి సమ్మేళనం లో పాల్గొని అప్పటి కలెక్టర్ లు జితిష్వి.పాటిల్.సత్యనారాయణ వారిచే తన పుస్తకాలను ఆవిష్కరించి అభినందనలు పొందినారు.గాంధీ గ్లోబల్ ట్రస్ట్ హైద్రాబాద్ గాంధీ జయంతి నీటి పొదుపు అంశాలపై కవిత లు ప్రశంశలు ,బహుమతులు పొందినారు.సుధాత్రి తెలంగా సాహితి సంస్థ బాసర లో నిర్వ హించిన కార్యక్రమంలో ఉత్త మ ఉపాధ్యాయ రత్న అవార్డ్ ను,ప్రముఖ సాహితి సంస్థ పూడిమి వారి చే రమణ చారి చేతుల మీదుగా ఉపాధ్యా య పురస్కారంపొందినారు.విద్యార్థుల చే అనేక పర్యాయాలు సన్మానంపొందినారు. వేదిక ఏదీ ఆయిన తన వాగ్దాటి తో సభికులను కవితాత్మకంగా ఆకర్శిస్తారు.300 పైగా కవి తలురాసారు.నేటినిజం,సాహితి కిరణం,వాట్స్ ఆఫ్ సమూ హాలు మహతి కవి సంగమం, దర్పణం,మొదలగు సమూ హాలుపత్రికల్లోవ్రాస్తారు.ఉదాహరణకు కామారెడ్డి ని ఆగం చేస్తున్న వర్షం పై ఆవేదన అవసరం ఉన్నప్పుడు రావు ఆకాశం కై రైతు నీ వంకే చూస్తాడు నీ కరుణ కోసం కప్పకప్ప కావిడి ఆడం,పిలవని పేరంటానికి వచ్చిఉన్నదంతా ఉడుసుక పోతున్నావు నీకేమి న్యాయం చిల్లు పడకు ఆకాశమా! అగుము అగుముఇల్లు కూలి కొందరు నిరాశ్రయులు అవు తున్నారు.అమ్మ వానమ్మ దండం పెడుతాం ఆపు ఆపు మమ్ము కారుణించు కళ్ళల్లో అశ్రువులు కారుతూ అక్షరం ద్వారా వేదుకుంటున్నారు తన భార్య అంగన్వాడీ టీచర్ గా పనిచేస్తూ చిన్న చిన్న కవితలు రాస్తూ తెలుగులో ప్రోత్సహిస్తు న్నారు.ప్రపంచ తెలుగు మహా సభల్లో పాల్గొని మూడు వేల నగదు ప్రశంస పత్రం అందు కున్నారు.నేడు అగ్రగామి దేశా లుఅయినజర్మనీ,జపాన్,కొరియా,ఫ్రాన్స్ దేశాలువారిమాతృ భాష లొనే ఉన్నత విద్యను కొనసాగిస్తున్నారు.వారి మాతృభాష వారి అభివృద్ధికి అడ్డు తగుల లేదు.సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి రమణ,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు,ప్రపంచ ప్రసిద్ధి చెందిన చాలా మంది తెలుగుభాషలోనేచదువుకున్నవారే,బ్రౌన్ ధోరచే కీర్తించ బడ్డ, ఇటాలియన్ ఆఫ్ ఈస్ట్ గా కీర్తించ బడ్డ మన తెలుగుకు తెగులు పట్టించంకండి.ఏ భాషకులేనివర్ణమాల,అందమైననుడికారాలు,వచనం, పద్యం,గద్యం,నాటకం,బుర్రకథ ,హరి కథ అట్లే ఇమిడి పోయే బాషా మాండలికం ఏదీ అయిన ఆరో గ్యకరమైన కండరాల నరాల ఉత్తేజం కూడా తెలుగుఎంతో మేలు.చార్లెస్ జెడ్ చెప్పిన సూ త్రం ప్రకారం ఒక భాషనేర్చుకుం టే మరో బాషా సులువుగా వస్తుంది. ఇద్దరు తమిళులు కలిస్తే తమిళంలో మాట్లిడితే మన వాళ్ళు పరాయి బాషా మోజులోఇతరబాషామాట్లాడు తారు.ఇంగ్లీష్ వస్తేనే బతుకు అనే భ్రమ నుండి బయటకు రావాలి. ఇంగ్లీష్ ఒక భాష గా చూద్దాంమోజుగాకాదు.తెలుగు భాష ఇంటి నుండేప్రారంభం అవ్వాలి.అర్థం కాని కుతాల కన్న వ్యావహారిక తెలుగు ను మన ఊరు,మన ప్రాంతం మన రాష్ట్రం తెలుగు భాషను ప్రేమతో నేర్పుదాం,తెలుగు చరితం ఘనం.సల్ల ల ఎంత చితికినవెన్నవస్తూనేఉంటుందినెయ్యిల బలంఇస్తూనేఉంటుం .తెలుగునుప్రేమిద్దాం,లాలిద్దాం,ఆధారిద్దాం.

# క్షేత్రస్థాయిలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక):





వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాలలో కమిషనర్ అశ్రిత్ కుమార్ పలు వార్డుల కౌన్సిల్ సభ్యులతో కలిసి గురువారం పర్యటించారు. మొదటగా హరిప్రియ నగర్ వీధి నెంబర్ 4లో పర్యటించి.. భారీ వర్షాల నేపథ్యంలో ఎవరు కూడా బయటికి రావద్దని ప్రజలకు సూచించారు. అర్బన్ తహసీల్దార్ కార్యాలయం వెనుక వైపు ఉన్నటువంటి కెనాల్ లో నీటి ప్రవాహం ఉధృతంగా ఉందని సమాచారం రావడంతో హుటాహుటిన అక్కడికి వెళ్లి ఇళ్లకు కెనాల్ కు మధ్య వ్యత్యాసం ఏర్పడేలా భారీకేట్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కెనాల్ వద్ద ఉన్న నివాసితులతో మాట్లాడుతూ వర్ష ప్రభావం అధికంగా ఉన్నందున అనవసరంగా బయటకు రావద్దని చిన్న పిల్లలను, వృద్ధులను ఎట్టి పరిస్థితులలో బయటకి పంపవద్దని సూచించారు. అనంతరం లోహిత్ సాయి హాస్పిటల్ వద్ద వర్షపు నీరు సులభంగా తరలి వెళ్లేలా జేసిబిల సహాయంతో నీరు వెళ్లిపోయేలా కాలువ తవ్వించారు. అదేవిధంగా 5,20 వ వార్డులలో సైతం పర్యటించి లోతట్టు ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలకు తగు జాగ్రత్తలను తీసుకోవాలి తెలిపారు. శ్రీనగర్ కాలనీలో జేసీబి పైకి ఎక్కి వర్షపు నీటిలో స్తంభించిన ప్రజలతో మాట్లాడుతూ మెదక్ రామయంపేట్ గొలుసుకట్టు నీటి అధిక ప్రవాహం వలన పట్టణంలో నీటి ప్రవాహం పెరిగిందని నీటి ప్రవాహం తగ్గేవరకు ఎవరు కూడా బయటికి వెళ్ళవద్దని సూచించారు. నర్సాపురం చెరువు వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నప్పటికీ నీరు నెమ్మదిగా వెళ్లడం వలన నీటి మత్తడి నిర్మాణాన్ని జేసీబి సహాయంతో తొలగించి నీరు త్వరగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. ఒరుసల కుంట నీరు శ్రీ చైతన్య స్కూల్ వద్ద బాక్స్ డ్రైన్ దాటి బయటికి వస్తున్నాయని సమాచారం తెలిసిన వెంటనే కమిషనర్ వెళ్లి ఇసుక సంచులను అడ్డుకట్టుగా వేసి నీటి ప్రవాహాన్ని బాక్స్ డ్రైన్ గుండా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బావిస్కాన్ పూల్ వద్ద ప్రవాహపు నీరు నిలిచాయన్న సమాచారంతో వెంటనే జేసిబి సాయంతో సమస్యను పరిష్కరించారు. కార్యక్రమంలో పర్యటనలో నాయకులు రాజనర్సు(మాజీ మున్సిపల్ చైర్మన్), జంగిటి కనకరాజు (వైస్ చైర్మన్), మచ్చ వేణుగోపాల్ రెడ్డి, ఎడ్ల అరవింద్ రెడ్డి, వినోద్ గౌడ్, పాల సాయిరాం, తిరుమల్ రెడ్డి, బందారం రాజు,రియాజుద్దీన్ గార్లు మరియు అధికారులు డిఇఇ ప్రేరణ, ఎఇఇ పృథ్వీ, పిటీఓ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

- సింగరేణి జి,ఎం తో సమావేశమైన. ఐ ఎన్ టి యు సి, నాయకులు ఎండి, రజాక్

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం నందు నిర్వహించిన స్ట్రక్చర్ కమిటీలో ఏరియాలో ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కరించాలని జిఎం శాలెం రాజు మరియు ఏరియా అధికార బృందంతో ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మరియు ఐఎన్టీయూసీ బృందం సమావేశంలో పాల్గొన్నారు. ఐఎన్టియుసి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలు రుద్రంపూర్ సివిల్ డిపార్ట్మెంట్లో క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని , జే.వి.ఆర్ ఓసి లో డీజిల్ ట్యాంకర్లు స్టోర్ కు వెళ్లే మార్గం ఏర్పాటు , పి.వి.ఎన్ కాలనీలో సీసీ కెమెరాలు , మెయిన్ డోర్లకు కొత్త లాకింగ్ సదుపాయం ఏర్పాటు , జే.వి.ఆర్ ఓసి లో డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను జీ.కే ఓసి కి పంపించాలని , నూతనంగా కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగంలో చేరే పిల్లలని ఏరియా వీ.టీ.సీ లోనే ట్రైనింగ్ ఇప్పించాలని , ఏరియా వర్క్ షాప్ లో క్యాంటీన్ , స్టేజ్ ఏర్పాటు , మ్యాన్ వే దగ్గర షెడ్ నిర్మాణం , అత్యధికంగా కోల్ డిస్పాచ్ చేసిన జె.వి.ఆర్ సిహెచ్పి ఉద్యోగులకు స్పెషల్ గిఫ్ట్ ఇవ్వాలని , ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఫోర్ మెన్లు , ఇతర డెసిగ్నేషన్లకు సంబంధించిన ఉద్యోగులకు యాక్టింగ్ బత్యం చెల్లించాలని , కొత్తగూడెం నుండి సత్తుపల్లి వెళ్లే ఉద్యోగులకు ప్రగతి వనం వద్ద వెహికల్ షెడ్ ఏర్పాటు చేయాలని , రుద్రంపూర్ డిస్పెన్సరీలో ఉద్యోగులకు ప్లేడే లు ఇప్పించుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఉద్యోగుల ఇతర సమస్యలపై జి.ఎం తో చర్చించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జి.ఎం శాలెం రాజు సానుకూలంగా స్పందించారని కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# గోపిరెడ్డి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ గణేష్ నవరాత్రుల పూజలు

కోదాడ : ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక)

కోదాడ పట్టణ గోపిరెడ్డి నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ . విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు రెడ్డి మల్ల వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు రావెళ్ల కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి బాడిషా రామారావు, కమిటీ సభ్యులు అంబురి వెంకటరెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి, గాయం బ్రహ్మానంద రెడ్డి, పింగళి వెంకటేశ్వర్ రెడ్డి, యర్ర సాని వెంకటరెడ్డి, పరిపూర్ణ చారి తదితరులు భక్తులు పెద్దలు పాల్గొన్నారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# తపాలా అధికారిని సన్మానించిన బౌద్ధ, అంబేద్కర్ సంఘం నాయకులు

వాంకిడి, ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి ,మండల కేంద్రంలోని తపాల కార్యాలయానికి ఇటీవల నూతనంగా వచ్చిన తపాలా అధికారి సంజిత్ కుమార్ ను గురువారం భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ... వాంకిడి మండలంలోని వాంకిడి



కలాన్, ఇందాని, ఖిర్డీ, కనర్గాం , ఖమాన, వెల్గి,బంబార ఉప తపాల కార్యలయాల పరిధిలోని ఉపాధి హామీ పథకం మరియు వృద్ధులకు, వికలాంగులకు ప్రభుత్వం ఇస్తున్న ఆసరా పింఛను నగదును ఆలస్యం చేయకుండా అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మండల భారతీయ బౌద్ధ మహాసభ గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే,సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే ఉపాసకులు పాండుజి, దేవాజీ మహాత్మే, శ్రీధర్,పలువురు గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# జోరు వానలో జోరుగా సాగిన గణనాధుల విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు

-నవరాత్రులు ఘనంగా సాగనున్న ఉత్సవాలు..

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 28( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల పరిధిలోని 26 గ్రామాలలో వాడవాడనా బుధవారం గణనాధుల విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ఉదయం నుండి సాయంత్రం వరకు ఘనంగా జరుపుకున్నారు. అలాగే హిందూ ఆచార సంప్రదాయాలను గౌరవించే, హిందూ భక్తులు తమ ఇంటిలో మట్టి గణపతిని ప్రతిష్ఠపించేసి, కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు జరిపారు. హిందువులకు అత్యంత ప్రీతికరమైన పండుగలో ఒకటైన గణపతి నవరాత్రి ఉత్సవాలు యువకులు, పిల్లలు సంతోష సంబరాలతో బుధవారం మొదటి రోజున ప్రతిష్టాపన ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. భాద్రపద మాసంలో వచ్చే చవితి పర్వదినాన గణపతి విగ్రహ ప్రతిష్టాపన చేసి, సంకల్ప సిద్దితో, విఘ్నాలు తొలగించే, విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు జరిపి, ప్రతిరోజు దీప, దీప, నైవేద్యాలతో స్వామివారికి నివేదిస్తూ, ప్రతిరోజు





ఉదయం,సాయంత్రం ప్రత్యేక పూజలు చేస్తూ, కోరిన కోరికలు తీర్చేందుకు కొబ్బరికాయలు కొడుతూ, భక్తులు మండపాల వద్ద అన్నదానాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. చివరి రోజైనా తొమ్మిదవ రోజున ప్రత్యేక పూజలు పొందిన కలశం, లడ్డు వేలం పాటలో భక్తుల పోటా పోటీగా ధరలు పెంచి, గణనాధుని ఆశీస్సులతో లడ్డు కలశాన్ని చేజిక్కించుకోవడం జరుగుతుంది. వేలంపాట అనంతరం గణనాధుని అలంకరించుకొని, గ్రామ పురవీధుల గుండా తిప్పుతూ, గ్రామస్తులకు దర్శన భాగ్యం కలిగిస్తారు. భక్తులకు పులిహోర ప్రసాదాన్ని అందజేస్తారు. అనంతరం గణపతి విగ్రహాలను సమీపంలోని చెరువు, చెక్ డ్యామ్,మానేరు నదులలో నిమజ్జనం చేయడం జరుగుతుంది. గ్రామ గ్రామాన ప్రతిష్టాపన ఉత్సవాలు ఉదయం 9 గంటలకు మొదలై, వర్షం కారణంగా వల్ల రాత్రి 12 గంటల వరకుపూజా కార్యక్రమాలుపూర్తయ్యాయి. టెంకాయలు కొట్టి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భజన మండలి ఆధ్వర్యంలో భక్తులు భజన కీర్తనలు ఆలపించారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్, సిఐ

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 28:

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిమజ్జన ఘాట్స్ వద్ద జరుగుతున్న పనులను గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కమిషనర్ సాబీర్ అలీ, బాచుపల్లి సిఐ సతీష్ కుమార్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గురువారం నిజాంపేటలోని శ్రీరాములకుంట, పాపయ్యకుంట, బాచుపల్లి పెద్ద చెరువు వద్ద జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశాలు



జారీ చేశారు. నిమజ్జనం సాఫీగా జరిగేందుకు గణేష్ ఉత్సవ సమితి, హిందూ నాయకుల సూచనలు స్వీకరించారు. బాచుపల్లి క్రాస్ రోడ్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వన్ వే అమలు చేయాలని, ఘాట్స్ వద్ద క్రేన్లు ఏర్పాటు చేసి చెత్తను వెంట వెంటనే తొలగించాలని సూచించారు. ఎటువంటి ఆటంకం కలగకుండా పర్యవేక్షించినందుకు నిజాంపేట హిందూ ప్రజలు కమిషనర్, సిఐలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ మందపాటి శ్రీధర్ రెడ్డి, నాయకులు నరేంద్ర చౌదరి, బిక్షపతి యాదవ్, బిసుమన్ రావు, రవి యాదవ్, సచిన్, సంతోష్, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగిపొర్లుతున్న వాగులను పరిశీలించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్,అధికారులు

సంగారెడ్డి ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

రాయికోడ్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోనినగ్వార్-ఇటికేపల్లి గ్రామాల వాగు, కుస్నూర్ లోని గుర్మిళ వాగు,యూసుఫ్ పూర్ లోని పిట్ట వాగు పొంగిపొర్లుతు రాకపోకలకు అంతరాయం కలగడంతో గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్ల అంజయ్య,తహశీల్దార్ ఆశాజ్యోతి,ఎస్సై చైతన్య కిరణ్,మండల నాయకులు,అధికారులతో కలిసి ఆయా ప్రదేశాలను పరిశీలించి వర్షం కారణంగా ఎగువ నుండి వరద ప్రవహంతో వాగులు పొంగిపొర్లుతు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతునందున సమస్యలను మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లి ఆయా గ్రామాల్లో



వంతెనలు నిర్మాణం కొరకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు,అలాగే నాయకులు,అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీకాంత్ వీరభద్రేశ్వర ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావు(సతీష్),డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిద్దన్న



పాటిల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బాలాజీ నర్సింలు,కాంగ్రెస్ పార్టీ యూత్ మాజీ అధ్యక్షుడు ఎ. ప్రభాకర్,రాయికోడ్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కేదరినాథ్ పాటిల్,మాజీ ఎంపీటీసీ పండరీ, నాయకులు జ్ఞానేశ్వర్,ఒగ్గు శ్రీనివాస్,సతీష్ కుమార్ ఇతర నాయకులు ఏఈఓ నిఖిల్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది,పోలీస్ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ని ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలి

-మండల కాంగ్రెస్ నాయకులు తాటికొండ కిరణ్

(తెలంగాణ పత్రిక ఆగస్టు 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

విఘ్నేశ్వరుడు అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, గణేష్ ని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ నాయకులు తాటికొండ కిరణ్ ఆకాంక్షించారు. తిరుమలాయపాలెం మండల కేంద్రం లో గణేష్ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బాబా యూత్ కమిటీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన గణేష్ మండపం లో పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. తిరుమలాయపాలెం గ్రామంలో వినాయక మండపంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ ప్రజల్లో మతసామరస్యం, దైవభక్తి, సమిష్టితత్వం మరింతగా



బలోపేతం కావాలన్నారు. దేశ ఐక్యత, శాంతి, పురోగతి, శ్రేయస్సుకోసం, ఆధ్యాత్మిక చైతన్యాన్ని ప్రజల్లో పెంపొందించడానికి గణేశ్ ఉత్సవాలు నిర్వహణ ఎంతో ఉపకరిస్తుందని అభిప్రాయపడ్డారు. భక్తకోటిపై ఆ గణేష్ ని కరుణాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కిరణ్ ప్రార్థించారు. విఘ్నేశ్వర నిర్వహకులు ఆధ్యాత్మిక క్రమశిక్షణతో,భక్తితో ఆదర్శవంతంగా గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ యొక్క పూజా కార్యక్రమం బాబాయ్ యూత్ కమిటీ సభ్యులు మండల కాంగ్రెస్ నాయకులు తాటికొండ కిరణ్ పొట్ల ప్రవీణ్ కోసమా హరినాథ్ గోకినపల్లి పిచ్చయ్య లింగంపల్లి వీరన్న ఖాతానికి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగపూర్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

కొడిమ్యాల ఆగస్టు 28. తెలంగాణ పత్రిక.

?సింగపూర్‌లోని తెలుగువారు ఎస్టీఎస్ తెలుగు సమాజం ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం కూడా శ్రీ వెంకటేశ్వర టెంపుల్ పీజీ హాల్ ఈ వేడుకలకు వేదికైంది. తెలుగు వారంతా ఒకచోట చేరి అత్యంత భక్తిశ్రద్ధలతో వినాయకుడి పూజలో పాల్గొన్నారు.?ఈ వేడుకల సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వినాయకుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.సుమారు 400 మందికి పైగా దంపతులు కుటుంబ సమేతంగా ఈ పూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. పూజ అనంతరం సొసైటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.?ఈ కార్యక్రమంలో ఎస్టీఎస్ అధ్యక్షుడు బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు జ్యోతిష్మరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నగేష్, సుప్రియ, స్వాతి, అనిల్, కోటిరెడ్డి, మహేష్, కాశిరెడ్డి, జనార్దన్ రెడ్డి, సమ్మయ్య, బైరి రవి, పెద్ది శేఖర్ రెడ్డి, రాజేందర్, సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకలు సింగపూర్‌లోని తెలుగువారిలో ఐకమత్యాన్ని, సాంస్కృతిక స్ఫూర్తిని చాటిచెప్పాయి.



# జలదిగ్బంధంలో మహాత్మా జ్యోతిబాపులే పాఠశాల

-ఇంటి ముఖం పట్టిన విద్యార్థులు

ముధోల్,28ఆగస్టు(తెలంగాణ పత్రిక)



మండలకేంద్రమైన ముధోల్ లోని సాయిమాధవ్ నగర్ కాలనీలో గల మహాత్మాజ్యోతిబాపూలే పాఠశాల భారీ వర్షానికి జలదిగ్బంధమైంది. తల్లిదండ్రులు విద్యార్థులను ఇంటికి తీసుకె ళ్లేందుకు పాఠశాల ఆవరణ మోకాలి వరకు నీటి ఉధృతి ఉండ దంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొ న్నారు. దీంతో పాఠశాల ప్రిన్సిపాల్ అమృతను తెలంగాణ పత్రిక వివరణ కోరగా నిన్నటి నుండి కురుస్తున్న భారీ వర్షం కారణంగా వరద నీరు పాఠశాల లోపల, చుట్టూ చేరడం వల్ల వరదతో పాటు విషస ర్పాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. దీంతో మహాత్మ జ్యోతిబాపూలే ఆర్ సివో సూచన మేరకు విద్యార్థులను ముందస్తు జాగ్రత్త గా ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా చర్యలు తీసు కోవాలని ఆదేశించారని తెలిపారు.

# భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్

(తెలంగాణ పత్రిక ఆగస్టు 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పరిసర ప్రాంతాలలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మట్టి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.. రానున్న రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు, వాగులు,చెరువుల దగ్గరికి వెళ్ళొద్దని కోరారు, రైతులు పొలంలో ఉన్న బావుల దగ్గర వెళ్లేటప్పుడు పూర్తిగా గమనించి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు అలాగే పిల్లలను బయటకు పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు..వర్షాల కారణంగా రోడ్లు మునిగిపోవడం, మురుగునీరు ఉప్పొంగడం,వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని,అవసరమైతే తప్ప బయటికి రావద్దని విజ్ఞప్తి చేస్తున్నాను అధికారులు కూడా అప్రమత్తమై. ఎటువంటి ఆస్తి మరియు ప్రాణ నష్టం జరగకుండా. ముందస్తు చర్యలు చేపట్టాలని అవసరమైన చోట పునరావస్తు కేంద్రాలను కూడా ఏర్పాటు చేయాలని అధికారులకు తెలియజేస్తున్నాను.

# తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుంది

-రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..

(తెలంగాణ పత్రిక ఆగస్టు 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో యూరియా కోరతకు, రైతులు ఇబ్బందులు పడటానికి కేంద్ర ప్రభుత్వమే కారణమని తెలిపారు.. సీఎం రేవంత్ రెడ్డి గారు,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,గత కోన్ని నెలలుగా కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోవడం లేదని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ బద్నాం చేయాలని చూస్తుందని ఆరోపించారు.. యూరియా సమస్యను కోందరూ రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్నారని పేర్కొన్నారు.. ఇలాంటి వారిపట్ల ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. రైతుల సమస్యలపై పార్లమెంట్ వేదికగా తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఆందోళన చేసినప్పటికీ కూడా కోటా మేరకు యూరియా విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు..ఈ సారి ముందస్తు వర్షాలు రావడంతో అన్ని ప్రాంతాల్లోనూ ఒకేసారి అన్ని రకాల పంటలు సాగు అయ్యాయని, దీంతో ఒకేసారి పెద్ద మొత్తంలో యూరియా కావాల్సి వచ్చినప్పటికి,రాష్ట్ర అవసరాల మేరకు యూరియా సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందని స్పష్టం చేశారు.

# విద్యుత్ అమరవీరుల ఆశయాలను సాధిస్తాం




(తెలంగాణ పత్రిక ఆగస్టు 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

విద్యుత్ అమరవీరుల ఆశయాలను సాధించాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పిలుపునిచ్చారు గురువారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో కామ్రేడ్ గజ్జల వెంకటయ్య భవనంలో జరిగిన విద్యుత్ అమరవీరులైన సత్తెనపల్లి రామకృష్ణ బాలస్వామి విష్ణువర్ధన్ రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు పద్మనాభుల సుధాకరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొమ్ము శ్రీను మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని వామపక్షాల ఆధ్వర్యంలో సాగిన మహా ఉద్యమంలో భాగంగా పోలీసు మూకలు జరిపిన కాల్పుల్లో భాగంగా సత్తెనపల్లి రామకృష్ణ బాలస్వామి విష్ణువర్ధన్ రెడ్డిలు కాల్పుల్లో వీరమరణం పొందారని వారి త్యాగం ఎన్నటికీ వృధా కాదని ఫలితంగానే విద్యుత్ చార్జీలు పెంచాలంటే ప్రభుత్వాలు గడగడాల ఆడాల్సిన పరిస్థితి వచ్చిందని మీ ఆశయ సాధన కోసం ఎర్రజెండా బాటలో పయనిస్తామని మీ ఆశయాలను ముందుకు తీసే పోతామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి నెరుసుల వెంకటేష్ బొడ్డు లక్ష్మీనారాయణ సొంటి వెంకటేశ్వర్లు పిడియాల రామారావు జాలా కన్నయ్య కే శంకర్ రేపాకుల భద్రం గోపాలకృష్ణ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఖమ్మం జిల్లాలో వరద స్థితిగతులపై కలెక్టర్ తో ఎంపీ రవిచంద్ర సమీక్ష

(తెలంగాణ పత్రిక ఆగస్టు 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు.. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఖమ్మం జిల్లాలో సంభవించే వరద స్థితిగతుల పై రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సమీక్షించారు. ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న ఆయన.. ఈ మేరకు ఖమ్మం కలెక్టర్ అనుదీప్ తో ఫోన్లో మాట్లాడి భారీ వర్షాలు, వరదల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతానికి జిల్లాలో ఇబ్బంది లేదని, గురువారం కూడా భారీ వర్షం కురిస్తే వరదపోటు ఉండే ప్రమాదం ఉందని కలెక్టర్ తెలిపారు. ఒక వేళ అలాంటి పరిస్థితే వస్తే ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని ఎంపీ వద్దిరాజు కు కలెక్టర్ అనుదీప్ నివేదించారు. ఒకవేళ వరద తలెత్తె పరిస్థితి వస్తే ఎదుర్కొనేందుకు బిఆర్ఎస్ నుంచి కూడా అవసరమైన సహకారం అందిస్తామని ఎంపీ రవిచంద్ర ఈ సందర్భంగా కలెక్టర్ కు తెలియజేశారు.

# కొడిమ్యాల మండలంలో వినాయక మండపాలకు ఉచిత కరెంట్

-నిర్వాహకులు,యువకులు విద్యుత్ శాఖకు కృతజ్ఞతలు

కొడిమ్యాల ఆగస్టు 28 తెలంగాణ పత్రిక.



కొడిమ్యాల మండల కేంద్రంలోని వినాయక మండపాలకు తొమ్మిది రోజుల పాటు ఉచిత విద్యుత్ సరఫరా ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం అమలైంది. మండలంలోని వివిధ వినాయక మండపాల నిర్వాహకులు సంబంధిత అధికారులను సంప్రదించి నమోదు ప్రక్రియ పూర్తి చేసిన అనంతరం, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ కనెక్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు. భక్తులు గ్రామ ప్రజలు,పలువురు యువకులు స్పందిస్తూ, వినాయక నవరాత్రుల వేళ తమ మండపాలకు తక్కువ సమయంలోనే విద్యుత్ అందుబాటులోకి తెచ్చినందుకు ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అడిషనల్ కలెక్టర్‌ని కలిసిన కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ ఆగస్టు 28:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 20, 21, 22, 23 డివిజన్లలో ఉన్న శ్రీ సాయి నగర్, దేవేందర్ నగర్, ఆదిత్య కాలనీ, బాచుపల్లి డబుల్ బెడ్‌రూం హౌసింగ్, రామకృష్ణ ఎన్‌క్లేవ్, వాసవి లేఅవుట్, ప్రశాంతి గోల్డెన్ హిల్స్ లలో స్మశాన వాటిక ఏర్పాట్ కోసం వినతి పత్రం అందజేశారు.అనంతరం అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ నాయకులు, సీనియర్ నాయకులు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

- రోగులకు పండ్ల పంపిణీ

ముధోల్,28ఆగస్టు(తెలంగాణ పత్రిక)



నియోజకవర్గ కేంద్రమైన ముధో ల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకు లు ఘనంగా నిర్వహించారు.గురు వారం స్థానిక ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి లో రోగులకు ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రామారావు పటేల్ ముధోల్ నియోజకవర్గ అభి వృద్ధికి నిరంతరం కృషి చేయడం అభినందనీయమన్నారు.దీంతో ఎమ్మెల్యే నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో ఉండాలని భగవం తుని కోరుకున్నారు. అదే విధంగా ఎమ్మె ల్యేకు పలువురు అభిమానులు వా ట్సాప్ లో చరవాణి ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పీఏసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్,మాజీ సర్పంచ్ బో యిడి అనిల్, రిటైర్డ్ ఉపాధ్యా యులు సాయన్న,మాజీ ఉప సర్పం చ్ మోహన్ యాదవ్, నాయకులు తాటివార్ రమేష్,వరగంటి జీవన్ , మైత్రి సాయినాథ్,బతినోళ్లసాయి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుల కుటుంబాలకు చేయూతను అందించిన పూర్వ విద్యార్థులు

-5000 రూపాయల ఆర్థిక సహాయం..

-క్వింటాల్ బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణీ..

వీణవంక ప్రతినిధి,ఆగష్టు 28 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల కేంద్రానికి చెందిన అక్కినపల్లి లక్ష్మణ్ అనారోగ్య కారణంతో ఇటీవల మరణించగా, గురువారం తనతో చదువుకున్న వీణవంక జడ్.పి.హెచ్.ఎస్ 10 వ తరగతి 2008-09 సంవత్సరం చదివిన మిత్రులు వారి కుటుంబాన్ని పరామర్శించి, లక్ష్మణ్ భార్యకు 5000/- ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. అలాగే రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పూరెళ్ళ సాగర్ తల్లి పూరెళ్ళ రమ ఇటీవల కాలంలో అనారోగ్య కారణంతో మృతి చెందడం జరిగింది. అయితే ఆమె కుమారుడైన పూరెళ్ళ సాగర్ జడ్.పి.హెచ్.సి పాఠశాల 2008-09 సం" 10.తరగతి బ్యాచ్ స్నేహితులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి,వారి కుటుంబానికి ఆర్థిక సాయంలో భాగంగా క్వింటాల్ బియ్యం,5 కిలోల ఆయిల్ క్యాన్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో సుధాకర్,కుమార స్వామి,సాగర్,అభిషేక్,రాకేష్ కుమార స్వామి,అజయ్, తిరుపతిశేఖర్,కృష్ణాజి, శివ,సాగర్,శ్రీనివాస్, రాజేందర్అజయ్, రాకేష్, గోపి,సత్యపాల్,వెంకటేష్, రాజు,అజయ్,యాసిన్, సురేష్ తదితర మిత్రులు పాల్గొన్నారు

# మణుగూరులో గణనాదుల సందడి

-పట్టణంలో తీరొక్క విగ్రహాలను వీక్షించిన అశేష భక్తులు.

-పూజా కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

మణుగూరు ఆగస్టు 28, తెలంగాణ పత్రిక.



మండలంలో విజయ విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు బుధవారం యువజన కమిటీ, చాంబర్ ఆఫ్ కామర్స్, లారీ ఓనర్స్ అసోసియేషన్, బొగ్గు ముఠా, ఇతర ఉత్సవ కమిటీల సభ్యులు ఘనంగా ప్రారంభించారు. సందర్భంగా మండపాలలో నెలకొల్పిన తీరొ క్క గణనాధులను పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రతి సంవత్సరం లాగా కాకుండా ఈ సంవత్సరం మండల పరిధిలో రెండు వందల పైచిలుకు గణనాధులను ఉత్సవ కమిటీ సభ్యులు నెలకొల్పారు. భక్తులు విఘ్నేశ్వరుని వివిధ రంగుల అలంకరణ తో ముస్తాబై విగ్రహాలను తిలకించేందుకు అశేష భక్త జనావళి ఆయా మండపాలలకు చేరి స్వామివారిని దర్శించుకున్నారు. పట్టణంలోని వ్యాపారస్తులకు చెందినటువంటి చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంకు దగ్గర నెలకొల్పిన గణపతి నవరాత్రి ఉత్సవాలను స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తన చేతుల మీదుగా నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు.



అదేవిధంగా సుందరయ్య నగర్ కుంకుడు చెట్లు గుంపు, ప్రాంతంలో స్థానిక యువకులు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను స్థానిక అయ్యగారు శంకరయ్య చారి స్వామి వారికి వేదమంత్రాలు ఉచ్చరిస్తూ గణపతి పూజలు నిర్వహించి అంగరంగ వేగంగా ప్రారంభించారు. సందర్భంగా గ్రామ ప్రజలు ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు కుంకుడు చెట్ల గుంపు యువజన సమితి సభ్యులు పంపిణీ చేశారు.

# సింగరేణి ఇస్తుందా హామి...?

-కనుమరుగవుతున్న కళల భూమి..

-రోహిణి కార్తె మొదలు పెడుతూ రైతుల కల్పవృక్షం వ్యవసాయ భూముల కోసం రాకలు.

-వ్యాస రచయిత.డాక్టర్, తమ్మిషెట్టి. సాంబశివ రావు.

మణుగూరు ఆగష్టు 28, తెలంగాణ పత్రిక.

మృగశిర నక్షత్రం చూపును చూస్తు చేపల వంటను కడుపులో వేస్తూ పొలము అనే ఆకలికి అడుగులు వేస్తూ పెట్టుబడి కోసం ఆలోచనలు చేస్తూ ఫెర్టిలిసర్ (యూరియా, డి ఏ పీ, కాల్షియం, జింక్, పొటాషియం, అమ్మోనియం,%ఒ% కలుపు మందులు, పురుగు మందుల అవసరం కోసం అందరి అంచనాలు ఊహిస్తూ చేనులో చెత్త తీసిన కూలీ ఖర్చు భాగం వేస్తూ, దుగాలాను సరిచేసి, మదులను నీటి సౌలభ్యంగా కొలిచి తీరుస్తూ, మధ్యా మధ్యలో గట్లకు దారులు వేస్తూ దుక్కులు దున్ని మడిని బురదగా మార్చి విత్తనాన్ని నాటు మొక్కకోసం దగ్గరగా ఏపుగా వేసి, మొలకెత్తిన విత్తనాన్ని కొంగల నుంచీ కాపాడుతూ, తొలివర్షానికి దర్శనము ఇచ్చే అశాడ ఎరుపు పురుగు అందాలను చూస్తూ తొలి తడినెలలో వచ్చిన పురుగుల కోసం వచ్చె పక్షులు, కొంగలు సౌందర్యాన్ని తిలకిస్తూ ఎర్రలకోసం పొరగల్లు గుంటలు తీసి చేపలకు ఉచ్చువేసి, రోజులు ఎండను కురిసిన రొండు వర్షాలకు మడులని తొలగించి ఒక్కే భూమిలో వేసిన పట్టివితనాలు ప్రతి మొక్కకోసం పడే మన కష్టాలు కౌలకు తీసుకొని మరి పొలం చెసే మన పని తనం మన వ్యవసాయ ప్రేమికులం అటుపత్తి మొక్కలలో బలం కోసం ఇటు నాటు ముకక ఎదగడం కోసమందరు పడే బాధలు కన్నీళ్లు రేపటి మన పొలం కోసం పసిబిడ్డల కాపాడుకునే తీరు, వైనం అమ్మ కడుపులో బిడ్డను జాగర్తగా పెంచే అమూల్య క్షణాలకు నిదర్శనం మన కష్టం సాక్షం! ఉదయ కాలాన్ని సూర్యుడు లేపుతున్న మన అభ్యుదయ హరిత విప్లవాన్ని నాగలి మన అవయువము గా బుజన పెట్టి చద్దిని సంచిన పెట్టుకొని బండ్ల దారిలో అడుగులు ఆనందముగా వేస్తూ,నీరు కట్టుడు తాతకి బాధ్యత అప్పగిస్తూ రైతు మాటలను ఆయనా అనుకరిస్తూ, పెద్దమ్మ, ముత్యాలమ్మ,మైసమ్మ, సలీదేవర తల్లి, ఉప్పలమ్మ,వనదేవతలు మన తల రాతలను మారుస్తూ వనబోజలతో పొలాలకు, చెరువులకు స్వాగతం తో నమస్కారం చేస్తూ ఉడతల, మిడతల, కాకుల మన కబురులు అన్నీ కలిసి పచ్చని భూమిలో నిలువెచ్చని రైతుల ఉరుకులు నెలల తరబడి వానాలకోసం కన్నీల విన్నపాలు వర్షాలు పడిన క్షేమన రైతుల మురిపాలు, నిరు మడుల్లలోకి జలజల ఫారు, మన ఆనంద బస్సులు జారు,అప్పుడప్పుడు బురదలో జారు, అదే ఊరు పొలం పొలుమేరు మనిషి నమ్మని ఈ లోకంలో బూముని నమ్మి పెట్టుబడి పెట్టే దళారులు, వడ్డీ బడవారు, బందువులు, ప్రభుత్వాలు, ప్రతిరుపాయి నీ ఒక అగ్రిమెంటూ కాగితము గా మార్చి బూమి పెడుతున్న రైతుల బాధల, కష్టాల వేదనల సమయాల్లో చెప్పలేని రుణాలు, పెరుగుతున్న నాటు ధరలు, దొరకని ఆర్థిక వనరులు, అందుబాటులో లేని పైసలకోసం అమ్మకం పెట్టిన అవులను, అలమంద గొడ్లను, వడిన వున్న తాలిబొట్టును, వదులుకున్న మన ఆస్తులను, ఆప్తులను అందరిదీ ఒకటే కన్నీటి వ్యేదా కరువు అనే రగడ కానీ భూమిని నమ్మిన రైతులు ఆ భూమి ఇచ్చే చివరి ఫలితం చీకటి కాగడా ఆనందం ఆర్థిక బంధం, ట్రాక్టర్ యంత్రలకోసం, చెరువు, గోదారి మోటార్ల కోసం పవర్ స్ప్రేర్, పనుల కోసం పడిగాపులు సమయాల్లో దొరికిన సమయాల్లో చెప్పలేని అనుభూతి, పగిలిన పత్తిని కోసం పడిపడి చెసే చేను చెకిరీలు వర్షం రాలకు మునుపే ఇల్లు చేర్చే తెల్ల బంగారాన్ని మన భారాన్ని, అదే మన మనీ హారాన్ని పొట్టమీద వచ్చె పొలం కోసం పొడిచే సూర్యుడు వచ్చేదాకా నీళ్లను చేరుస్తూ ఇళ్లకు చేరిన సమయాల్లో మన కళ్ళల్లో తెలియని ఆనందాలు పట్టయన మడులల్లో నీళ్ళు రైతు రేపటి అపురూపాలు మిగిలింది దేవుని కృపలు, సింగరేణి బూ స్వాధీనం తర్వాత మన జ్ఞాపకాలు మాత్రమే పదిలం చేసుకోండి ఎందుకంటే జరిగేది ఇదే కనుక మన చెరువుల ఇతలు, మన పశు వుల కోసం కాసిన అనుభవాలు, మన ఎడ్లబండ్లు దారులు, మన పొలాల దగ్గర నీళ్లకోసం గొడవలు, నాటుముటకోసం ఎదురుచూపులు, కోతలకోసం వెతుకులాటలు, గట్ల చెట్ల నీడలో కలసి బోజనాలు, మన చెరువు తల్లులకు కొడ్ల, మేకల బలులు పూజలు, చెరువు ఎండే రోజుల్లో బురద మట్టలా కోసం జల్లెలు వెయ్యడం, అలుగులు తెగితే అందరు కలిసి ఇసుక బస్తాల అడ్డువేయడం, దొంగచాటుగా వెళ్ళి నీళ్లు తిప్పడం, ఎడ్లు పడకుండా రాత్రులు కపాలలు, పిచ్చుకల పక్షుల కూతలు, నక్కల అడుగు గుర్తులు, అడవి పందుల పడిచేసిన పోలలో గోతులు, కుందేళ్ళ రాత్రీ వెతలు, తబెల్ల చెరువు వేటలు, పాముల పడగలు, వేడిచిన కుబుసాలు ముంగిస తిరుగుళ్ళు బండెలదొడ్డిలో పడ్డ మన బర్లు, పొలం కోసం చేసే తొలు పూజ ఏరువాక, కుప్పలకు వర్షంలో కప్పిన కవర్లు, పత్తి, మిరప, జొన్న, వరి పొలం ఏదైనా కలిసేటి మనం మోటార్ కోసం వెళ్ళే ఉదయపు కబురులు, గట్ల మీద కోసిన గడ్డి గుర్తులు , బురద నయే చెరువు చెప్పిన సింగరేణి నీళ్ల ముచ్చట్లు మళ్ళింపాడు చెరువు మోసకొచ్చిన వరద పొట్లు, వన భోజన రూట్లు, రావిగట్ట లో చేరిన అలుగు బడవల నీళ్లు దానినుంచి గోదారికి వేసే రాదారి, గొర్రెపేట వాగు ఇసుక చోట్లు పాల చెట్టు తెచ్చిన పండగలు, గుర్తించు కావాల్సిందే మరి.



# ఘనంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భవ దినోత్సవం వేడుకలు

-గూడూరు మండల వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గుర్రం ప్రభాకర్ ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గురువారం రోజున స్థానిక గూడూరు మండల హై స్కూల్ సమీపంలో, 18వ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, గూడూరు మండల వికలాంగుల పోరాట సమితి అధ్యక్షుడు గుర్రం ప్రభాకర్ జెండాను ఎగురవేసి, ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఎం ఆర్ పి ఎస్. రాష్ట్ర నాయకులు పాశం సాంబయ్య, మానుకోట వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి లు ముఖ్య అతిథులుగా హాజరై, వారు మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి స్థాపించి నేటికీ 18 సంవత్సరాలు సంపూర్ణమయ్యాయి. వికలాంగుల హక్కుల పోరాట సమితి స్థాపితం నుండి మందకృష్ణ మాదిగ ఆధ్వర్యం లో, వికలాంగుల హక్కుల పోరాట సమితి దశలవారీగా ఎన్నో ఉద్యమాలు చేపట్టింది. నేడు 2016, 4016 రూపాయలు వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు నేడు చేయూత పెన్షన్లను పొందుతున్నారంటే, అది మందకృష్ణ మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉద్యమాల ఫలితంగానేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాములు, సంపత్, జావేద్ పాషా, శ్రీకాంత్, సమ్మెట కొమ్మాలు, దాసరి రాజూ, పెద్ద సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మంథని మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**-50 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలి**

**-లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

పెద్దపల్లి,ప్రతినిధిఆగష్టు 28 ( తెలంగాణ పత్రిక)

గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షమంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు.మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఎరువుల చెక్ పోస్ట్, మంథని మున్సిపాలిటీకి సంబంధించి డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం ఏక్లాస్ పూర్ గ్రామంలో ఎంపిక చేసిన స్థలాన్ని, మంథని పట్టణ హెడ్ క్వార్టర్ లో ఉన్న పుష్కర ఘాట్ ను కలెక్టర్ సందర్శించారు. అనంతరం మంథని పురపాలక కార్యాలయంలో అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,అడవి సోమన పల్లి గ్రామంలో 223 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాగా 193 బేస్మెంట్, 90 గోడల స్థాయి, 60 స్లాబ్ దశలో ఉన్నాయని తెలిపారు. చివరి దశలో ఉన్న 50 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.యూరియా చెక్ పోస్ట్ వద్ద 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని , సిబ్బంది షిఫ్ట్ పద్ధతిలో నియమించాలని,అక్రమ యూరియా రవాణా ఎట్టి పరిస్థితుల్లోఅనుమతించవద్దన్నారు.మంథని మున్సిపాలిటీ సంబంధించి ఏక్లాస్ పూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ లో సేగ్రిగేషన్ షెడ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు. గోదావరి నదిలో భారీ వరదలు వస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వివిధ ప్రాజెక్టుల నుంచి విడుదల చేస్తున్న అవుట్ ఫ్లో వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైతే లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు.

మంథని పట్టణంలో చేపట్టిన మున్సిపల్ భవనం నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.పట్టణంలో ఆస్తి పన్ను వసూలు ఇంప్రూవ్ చేసుకోవాలని, వాణిజ్య వ్యాపార సంస్థల నుంచి ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ ఫీజులు 100 శాతం వసూలు చేయాలని అన్నారు. పట్టణంలో అనుమతులు లేకుండా ఎటువంటి నిర్మాణాలు జరిగిన వెంటనే కూల్చి వేయాలని అన్నారు. పారిశు ధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకన్న, రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, తహసిల్దార్ కుమార స్వామి, ఎంపిడిఓ శశి కళ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి

**- రాయగూడెనికి చెందిన 60 కుటుంబాలు చేరిక**

**- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దయాకర్ రెడ్డి**

(తెలంగాణ పత్రిక ఆగస్టు 28 గుమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)




ఖమ్మం : నేలకొండపల్లి మండలం రాయగూడెం గ్రామానికి చెందిన సుమారు 60 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి గురువారం చేరాయి. ఈ చేరికలు మాజీ ఎంపీపీ కొర్లకుంట నాగేశ్వరరావు, మండల నాయకులు నంబూరి రామారావు ఆధ్వర్యంలో జరిగాయి. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ చేరికల్లో ముఖ్య అతిథిగా క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై పార్టీలోకి చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ,రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల పంపిణీ, రూ. 500కే వంట గ్యాస్, ఉచిత కరెంటు వంటి అనేక సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి అనేకమంది కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. కొత్తగా చేరిన వారికి పార్టీ లో తగిన గౌరవం కల్పిస్తామని చెప్పారు. రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి మరిన్ని చేరికలు జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, కోసూరి సత్యనారాయణ, నాగరాజు, మధు, బోలినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్

**- శిథిలావస్థలో ఉన్న ఇండ్లలోని వారు సురక్షితమైన ప్రాంతాలకు వెళ్ళాలి.**

**- కమిషనర్ మహమ్మద్ అయాజ్**

హుజురాబాద్ ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక)




జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని లోతట్టు ప్రాంతాలు హౌసింగ్ బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీ, హరితనగర్, కృష్ణ కాలనీ ఆబాదీ జమ్మికుంట ప్రాంతాలలో మేనేజర్ జి రాజిరెడ్డి,టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్లు మహేష్, సదానందం, ఈ ఈ శ్రీకాంత్ లు పలు వార్డులలో తిరిగి లోతట్టు ప్రాంతాలను పరిశీలించారని, గురువారం ఉదయం నుండి తహసీల్దార్ వెంకట రమణ, పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ లతో కలిసి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ముందు జాగ్రత్త చర్యలుగా రాత్రి నుండి మున్సిపల్ శానిటేషన్ అధికారుల, సిబ్బంది పని చేశారని, రాబోయే మరో రెండు రోజుకు అధిక వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ముందుగానే శిథివస్థలో ఉన్న పలు ఇండ్లను నోటీసులు ఇచ్చి కూల్చి వేశామని, మిగిలిన మరికొన్ని శిథిలావస్థలో ఉన్న ఇండ్లలోని వారు చుట్టాల ఇంటికి, సురక్షితమైన ప్రాంతాలకు తరలివెళ్ళాలని ఆయన సూచించారు. ఈ వర్షాల వల్ల అంటువ్యాధులు అధికంగా ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఫోగింగ్, బ్లీచింగ్, లైన్ మిక్స్ చేశామని, గత 15-20 రోజుల క్రితం నీరు నిల్వ ఉన్న చోట గం ఫిష్, ఆయిల్ బాల్స్ వేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, ఇండ్లలో నీరు నిల్వ ఉన్న తొట్టిలో, కొబ్బరి బొండాలలో, టైర్లతో పాటు పలు వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దాని వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ వర్ష కాలంలో కాచి చల్లార్చిన నీటిని తాగాలని ఆయన సూచించారు. కమిషనర్ వెంట మున్సిపల్ అధికారులు, మున్సిపల్ జవాన్లు, పరిశు ద్య కార్మికులు పలువురు ఉన్నారు.

## అకాల వర్షం కారణంగా శేషగిరి నగర్ గ్రామపంచాయతీలో నిరుపేద ఇంటి గోడ కూలింది

**-అధికారులు న్యాయం చేయాల్సిందిగా ఆ నిరుపేద కుటుంబం ఎదురుచూస్తుంది**

**-తక్షణమే అధికారులు స్పందించి. నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని. శేషగిరి నగర్ గ్రామపంచాయతీలో ని రెండో వార్డ్ లో నివసిస్తున్న. కాకెల్లి ఝాన్సీ, భర్త, కాకెల్లి సైమన్. హౌస్ నెంబర్ 11-126, శేషగిరి నగర్ గ్రామపంచాయతీ భారీ వర్షాల కారణంగా. ఇంటి గోడ కూలింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేరు లేకపోతే ప్రమాదం జరిగి ఉండేది. ఇకనైనా అధికారులు. ఆ గృహాన్ని సందర్శించి. అంచనా వేసి ఆ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని. ఆ ప్రాంతంలో నివసించే ప్రజలు కోరుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న గ్రామ సెక్రెటరీ సంఘటన స్థలానికి వెళ్లి. బాధ్యత కుటుంబాన్ని ఓదార్చారు. తక్షణమే ఉన్నతాధికారులకు తెలియపరస్తానని హామీ ఇచ్చారు. గతంలో కూడా ఎన్నో నిర్మాణాలు కుప్పకూలిన. అధికారులు స్పందించలేదు. ఇకనైనా స్పందించా నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలని కోరుకుంటున్నారు.

## నూతన తహసిల్దార్ అనుపమ రావును మర్యాదపూర్వకంగా కలిసిన హిమ్మత్ నగర్ నాయకులు



వీణవంక ప్రతినిధి, ఆగస్టు 28 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలానికి నూతనంగా విచ్చేసిన తహసిల్దార్ అనుపమ రావును, గురువారం హిమ్మత్ నగర్ గ్రామ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని, మొక్కను అందజేశారు. అనంతరం కు తహసిల్దార్ స్వీట్స్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు గెల్లు మల్లయ్య యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్ల కొండల్ రెడ్డి, గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

## రాజన్న దర్శించుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




వేములవాడ, ఆగస్టు,28, తెలంగాణ పత్రిక.

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించడంతో పాటు స్వామివారికి ప్రీతి పాత్రమైన కోడె మొక్కు చెల్లించారు.అటు తదుపరి కళ్యాణ మండపంలో వేద పండితులు మరియు ఆలయ అర్చకులు మంత్రి కి వేద ఆశీర్వచనాలు అందించారు. వారికి ఆలయ కార్యనిర్వాహణాధికారి (ఈవో) రాధాబాయి స్వామివారి శేషవస్త్రం సమర్పించి ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారి జి. శ్రవణ్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ, టెంపుల్ పరిశీలకులు నూగూరి నరేందర్, ప్రోటోకాల్ సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్, జూనియర్ అసిస్టెంట్ సింహాచార్యులు మరియు ఇతర ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## శ్రీ అన్నపూర్ణాదేవి భోజన హెూటల్ ను ప్రారంభించిన ఎస్సై సృజన్



దేవరుప్పుల, ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక):

మండలకేంద్రంలోని జనగామ-సూర్యాపేట ప్రధాన రహదారి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అన్నపూర్ణాదేవి మెస్ హెూటల్ ను దేవరుప్పుల ఎస్సై సృజన్ కుమార్ గురువారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, ఎస్సై సృజన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలనే సంకల్పంతో ప్రారంభించిన సీతారాంపురం గ్రామానికి చెందిన శ్రీ అన్నపూర్ణాదేవి మెస్ హెూటల్ యజమాని వన్నెకాల కుమార్ ను ఎస్సై సృజన్ కుమార్ అభినందించారు. కార్యక్రమంలో విజయ డైరీ జిల్లా చైర్మెన్ కాసారపు ధర్మారెడ్డి, మండల ఎస్సీ, బిసి, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, కాడబోయిన గణేశ్, మహ్మద్ రసూల్, మండల నాయకులు రెడ్డి రాజుల రమేష్, బోనగిరి యాకస్వామి, రామ్ చంద్రు నాయక్, మాజీ ఎంపిటిసి మహ్మద్ జాకీర్, ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు, వ్యాపారవేత్తలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఎస్పీ

సంగారెడ్డి ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

జిల్లావ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రహా దారులు దెబ్బతినడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది ఈ పరిస్థితుల్లో అత్యవసరమైతే తప్ప ఎవరు ప్రయాణాలు చేయకూడదని జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్ తెలిపారు. చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు పొంగిపొర్లుతూ ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయని, వాటి దగ్గర గుమ్మి కూడడం నీటిని చూడడానికి వెళ్లడం లేదా అతి ఉత్సవంతో దాటడానికి ప్రయత్నించడం పూర్తిగా నివారించాల్సిందిగా ఆయన సూచించారు. ఇలాంటి చర్యలు ప్రాణా నష్టానికి దారి తీసే అవకాశం ఉందని ఎస్పీ గారు స్పష్టం చేశారు. అలాగే శీతల వ్యవస్థలో ఉన్న పాత గృహాల్లో ఎవరు నివసించవద్దని నాలాంటి ఇల్లు ఎప్పుడైనా కూల్పోవచ్చని హెచ్చరించారు ప్రజలు తాత్కాలికంగా సురక్షిత ప్రదేశాల్లో ఉండి పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. జిల్లా పోలీస్ శాఖ తరపున అధికారులు, సిబ్బంది అన్ని ప్రాంతాల్లో పరిస్థితులను పర్యవేక్షించాలని ఎక్కడైనా అత్యవసర పరిస్థితి తలెత్తే వెంటనే పోలీస్ కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రజల ప్రాణ భద్రత అత్యంత ప్రాధాన్యం కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండి హెూలీ శు భాగానికి సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక



## వడ్డల్ వాగును పరిశీలించిన తహసిల్దార్

ముధోల్,28ఆగస్టు(తెలంగాణ పత్రిక)



గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ముధోల్ మండలంలోని వడ్డల్ లో లెవెల్ వంతెన పై వర్షపు నీరుతో తీవ్రంగా ప్రవహిస్తుంది. దీంతో గ్రామాలకు వెళ్లే ప్రజలకు రాకపోకలు అంతరాయం ఏర్పడింది.ఈ విషయం తెలుసుకున్న తహసిల్దార్ శ్రీలత వడ్డల్ వాగును గురువారం పరిశీలించి పలు వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ముధోల్ నుండి అబ్దుల్లాపూర్ వయా లోకేశ్వరం వెళ్లే వాహనదారులు ఈ రోడ్డు కుండా ప్రయాణించవద్దని తహశీల్దార్ సూచించారు. ఇతర రోడ్డు మార్గాలను వెళ్లాలని కోరారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మండలంలోని బోరిగాం కూలిన ఇండ్లను తహశీల్దార్ పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వచ్చే ఆర్థిక సాయాన్ని అందజేస్తామన్నారు. తహసి ల్దార్ వెంట వెంట నాయబ్ తహశీల్దార్ తెలంగ్ రావ్,ఆర్ఐ నారాయణ రావు పటేల్, తదితరులు ఉన్నారు.

## శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మట్టి విగ్రహాలు పంపిణీ

( తెలంగాణ పత్రిక ఆగస్టు 28 హనుమకొండ రిపోర్టర్ )



ఈరోజు , వినాయక చవితి పండుగ సందర్భంగా 50 డివిజన్ అధ్యక్షులు సయ్యద్ అఫ్జర్ పాషా మట్టి వినాయకులను పంచడం జరిగింది వినాయక చవితి నవరాత్రులు ప్రజలు జరుపుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు మహమ్మద్ బషీర్ బోట్ల నితిన్ కుమార్.

## కొడిమ్యాల మండలంలో వైభవంగా ప్రారంభమైన వినాయక ఉత్సవాలు

-మండపాల్లో కొలువుదీరిన గణనాథులు

కొడిమ్యాల, ఆగస్టు 28: తెలంగాణ పత్రిక.



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో గణనాథులను భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించారు.?ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు ఐదు రకాల పండ్లను ఉండ్రాళ్లు , పాయసం, గణపతికి నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.చాలామంది భక్తులు తమ తమ ఇళ్లలో గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు.?తొమ్మిది రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో ప్రతిరోజూ సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వాడవాడలా గణనాథులు కొలువుదీరడంతో మండలంలో పండుగ వాతావరణం నెలకొంది.

## వినాయక చవితి ఉత్సవాలు సామరస్యంగా జరుపుకోవాలని సూచించిన

-హద్నూర్ ఎస్సై సుజిత్ కుమార్

సంగారెడ్డి ఆగస్టు 28(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..



సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలకు హద్నూర్ ఎస్సై సుజిత్ కుమార్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు, ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వినాయకుడిని ప్రతిష్ఠించే మండపంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని,భారీ శబ్దం చేసే స్పీకర్లు, డీజే లకు అనుమతి లేనందున తక్కువ శబ్దం వచ్చేవి మైకులు,స్పీకర్లు రాత్రి 10గంటల వరకు మాత్రమే ఉపయోగించాలని,ఇతర మతస్థుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయడం,పాటలు పెట్టడం చేయకూడదని,ఎవరైనా తాము సూచించిన వాటిని అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, అలాగే మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సబ్ ఇన్స్ స్పెక్టర్ ను సన్మానించిన చల్ల నారాయణరెడ్డి

పెద్ద గూడూరు/కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టర్ రాజకుమార్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛాన్నిచ్చి శాలువాతో సన్మానం చేసిన, తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణ రెడ్డి. ఈ కార్యక్రమంలో సాధిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పులుసం సరోజన పాపయ్య, ఉప సర్పంచ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తుల వెంకన్న యాదవ్, ఆలూరి రాజు, కందుల సందీప్ యాదవ్, ధనసరి సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి లో ఉచిత కంటి వైద్య శిబిరం

పెద్దపల్లి జిల్లా,ఆర్సిఆగస్టు28 (తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గల లయన్స్ విజన్ సెంటర్/సవేరా ఆప్టికల్స్ లో,లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో కార్యదర్శి అప్తాల్మిక్ ఆఫీసర్ లయన్.అబ్దుల్ వాసే సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం అత్యాధునిక పరికరాలతో ప్రతి గురువారం విజయవంతంగా నిర్వహిస్తున్నామని క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320ఐ క్యాంప్స్ డిస్ట్రిక్ట్ కమిటీ ఛైర్మన్ లయన్.పూదరి దత్తాగౌడ్ తెలిపారు.జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామన్నారు.

## ముధోల్ లో ప్రధాన రహదారి జలమయం

ముధోల్,28ఆగస్టు(తెలంగాణ పత్రిక)



నియోజకవర్గ కేంద్రమైన ముధో ల్ లోని ప్రధాన రహదారి బస్టాండ్ నుండి వివేకానంద చౌరస్తా వరకు భారీ వర్షానికి జలమయమైంది. ఇటీవలే రూ. లక్షలు వెచ్చించి రోడ్డు నిర్మాణా లు అధికారులు చేపట్టారు. రోడ్డుకు ఇరువైపుల నాళాలు ఏర్పాటు చేయకపోవడంతో వర్షపు నీరు వెళ్లే మార్గం లేక రోడ్డుపై వరద ఉధృతి తీవ్రంగా ప్రవహించింది. సుమారు 5 గంటల వరకు వరద ప్రవాహం కొనసాగడంతో గ్రామస్తులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందుల ను ఎదుర్కొన్నారు.సీసీ రోడ్డు కు ఇరువైపులా నాలాలను ఏర్పాటు చేసి వర్షపు నీటిని వెళ్లే మార్గాన్ని అధికారులు చే యాలని గ్రామస్తులు, ప్రయా ణికులు కోరుతున్నారు.

## సర్పంచ్ బరిలో శివనోళ్లగణపతి

సంగారెడ్డి ఆగస్టు 28(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.



సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం పరిధిలోని ఇసుజుపేట గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో ఇషోర్ పేటకు చెందిన శివునిల గణపతి. ఎస్సీ కులానికి గనుక రిజర్వేషన్ వస్తే రాష్ట్రంలో ఎస్సీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశారు ఈ మేరకు ఇసుజుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ ఎస్సీ రిజర్వేషన్ అయ్యే అవకాశాలు నిండుగా ఉన్నాయి, ఈ నేపథ్యంలో ఎస్సీ వర్గానికి చెందిన శివనల్ల గణపతి సర్పంచ్ బరిలో ఉండేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు తన వర్గానికి సమాచారం అందించారు, గతంలో ఎస్సీ సర్పంచులు విజయం సాధించారు, ఈసారి కూడా సామాజిక వర్గానికి సంబంధించిన వారితో పాటు పార్టీ కార్యకర్తలతో మంతనాలు జరిపిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు గానే కాకుండా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా గారికి ముఖ్య అనుచరుడిగా ఉన్నారు, పార్టీ కార్యకర్తలు సహకరిస్తే గెలుపు తనదే అవుతుందని భావించి ఎన్నికల్లో పోటీ చేస్తానని గణపతి ప్రకటించారు.

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని పరామర్శించిన చాంద్ పాషా



తెలంగాణ పత్రిక ఆగస్టు 28 జగిత్యాల జిల్లా ప్రతినిధి

నిన్న రాత్రి జగిత్యాల సంజయ్ కుమార్ కాలు బెణికి కింద పడదంతో ఎడమ కాలు క్యాషియర్ కావడంతో 47 వార్డ్ కౌన్సిలర్ ఎస్.కె చాంద్ పాషా మరియు 47,48 వార్డ్ ఇంచార్జ్ జెల్ల రవీందర్ పోలోజు శ్రీనివాస్ చింటూ ఇమ్రాన్ మూన్ సాబ్ శేఖర్ హర్షత్ ఫెరోస్ రెడ్డిమల్ల సురేష్ హర్షత్ బొద్దుల గజేందర్ మరియు తదితర నాయకులు పాల్గొని డాక్టర్ సంజయ్ కుమార్ ని పరామర్శించడం జరిగింది.

## ఆర్యవైశ్య పేద మెరిట్ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం

(తెలంగాణ పత్రిక ఆగస్టు 28 ఉమ్మడి ఖమ్మం జిల్లాలో)



ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్రరావు ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ప్రముఖ ఆర్యవైశ్య రియల్ ఎస్టేట్ వ్యాపారి కేసా సత్యం- వాణి దంపతులు వారి కుమారులు కళ్యాణ్ కుమార్ - రూప్సీ , హరీష్ కుమార్ - మౌనిక ల ఆర్థిక సహకారంతో ఖమ్మం జిల్లాలోని పదిమంది పేద మెరిట్ ఆర్యవైశ్య విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థికి 5,000 రూపాయలు చొప్పున మొత్తం 50 వేల రూపాయలను స్కాలర్షిప్గను అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ , ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి , ఆర్గనైజింగ్ సెక్రటరీ పాల్వాయి వెంకటేశ్వరరావు , ఉపాధ్యక్షులు విన్నమూరి వెంకట సుబ్బారావు , రాయపూడి బలరామమూర్తి , మీడియా కమిటీ చైర్మన్ కొత్తూరు రమేష్ , విద్యా కమిటీ నుండి గుంటుపల్లి వెంకటేశ్వరరావు , వేమిశెట్టి మోహన్ దాస్ , ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి రాయపూడి రవికుమార్ , వర్కింగ్ ప్రెసిడెంట్ మా శెట్టి వరప్రసాద్ , కోశాధికారి రాయపూడి జయరాం , ఉపాధ్యక్షులు కేసా వెంకట గురునాథం , కోదుమూరు భద్రయ్య , వెంకటేష్ మరియు ఇతర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా పసుమర్తి సీతాచంద్రరావు మాట్లాడుతూ ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికి చదువు ఎంతో అవసరమని చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని అలాంటి చదువు కోసం పెద్దమనసుతో ఆర్థిక సహాయం అందించిన కేసా సత్యం కుటుంబానికి ధన్యవాదాలు తెలుపుతూ వారి కుటుంబానికి వాసవి మాత ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు .

## ఓటిపి లేకుండానే మీ అకౌంట్ ఖాళీ... కొత్త సైబర్ మోసం

తెలంగాణ పత్రిక బ్యూరో,(తెలంగాణ పత్రిక)



వన్ టైమ్ పాస్వర్డ్ (ఓటీపీ),ఏ కార్డు కూడా లేకుండా మీ బ్యాంక్ ఖాతా నుండి డబ్బును విత్డ్రా చేసుకునే కొత్త రకమైన సైబర్ మోసం వెలుగులోకి వచ్చింది. నేరస్థులు నిరంతరం ప్రజలను మోసం చేయడానికి కొత్త మార్గాలను కనుగొంటున్నారు. జార?ండ్లో సర్గి్యా ఒక ఘటన చోటు చేసుకుంది.ఒక వృద్ధ మహిళ తన ఖాతా నుండి 10,000 రూపాయలు విత్డ్రా చేసుకుంది. జార?ండ్లోని గర్వా జిల్లాలోని స్కామర్లు ప్రధానమంత్రి కిసాన్ యోజన నుండి ప్రయోజనాలను పొందడానికి సహాయం చేస్తున్నారనే నెపంతో ఆ మహిళను సంప్రదించారు.ఆ తర్వాత వారు ఆమె ఖాతాను యాక్సెస్ చేయడానికి,డబ్బును ఉపసంహరించుకోవడానికి ఆమె కళ్ళను స్కాన్ చేశారు.మరుసటి రోజు ఆమె బ్యాంకుకు వెళ్లి చూడగా నిధులు పోయాయని ఆ మహిళ మోసాన్ని కనుగొంది.

మోసం ఎలా జరిగిందంటే...?

చాలా బ్యాంకు ఖాతాలు ఒక వ్యక్తి ఆధార్ కార్డుతో అనుసంధానించబడి ఉన్నాయని విషయం అందరికి తెలిసిందే.ఈ లింక్తో వేలిముద్ర,ఐరిస్ స్కాన్ వంటి బయోమెట్రిక్ స్కాన్ ఉపయోగించి డబ్బును ఉపసంహరించుకోవచ్చు. బ్యాంకులు ఈ లావాదేవీలపై పరిమితులను నిర్దేశిస్తున్నప్పటికీ, స్కామర్లు ఈ వ్యవస్థను దోపిడీ చేయగలిగారు.వారు మహిళ ఆధార్ నంబర్ను ఉపయోగించి ఆమె బ్యాంకు ఖాతాను కనుగొని, ఆమెకు తెలియకుండానే, అక్రమంగా డబ్బును ఉపసంహరించుకున్నారు. ఈ రకమైన మోసాల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి అప్రమత్తత అవసరం.మీ ఆధార్ కార్డుతో జాగ్రత్తగా ఉండండి.మీ వ్యక్తిగత పత్రాలను,ముఖ్యంగా మీ ఆధార్ కార్డును ఎవరికీ ఇవ్వకండి. మీరు దానిని పంచుకోవాల్సిన అవసరం ఉంటే,యు ఐ డి ఎ ఐ వెబ్సైట్లో రూపొందించబడే వర్చువల్ ఆధార్ నంబర్ను ఉపయోగించడాన్ని పరిగణించండి. యు ఐ డి ఏ ఐ వెబ్సైట్ మీ కార్డులోని బయోమెట్రిక్ సమాచారాన్ని లాక్ చేయడానికి కూడా మిమ్మల్ని అనుమతిస్తుంది. దీని అర్థం ఎవరూ మీ వేలిముద్రలు కానీ ఐరిస్ స్కాన్ను ఉపయోగించి మీ డేటాను యాక్సెస్ చేయలేరు. అయితే,మీరు బయోమెట్రిక్ సేవను ఉపయోగించాల్సిన ప్రతిసారీ దాన్ని మాన్యువల్గా అన్లాక్ చేసి, ఆపై దాన్ని మళ్ళీ లాక్ చేయాలి.

## అమర వీరులకి విప్లవ జోహార్లు

మునగాల – ప్రతినిధి, ఆగస్టు 28, (తెలంగాణ పత్రిక)



ప్రభుత్వ కర్కశ పాలనకు ఎదురుగా పెంచిన విద్యుత్ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా ముగ్గురు వీరులు భలయ్యారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. గురువారం సిపిఎం పార్టీ మునగాల మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ పోరాట అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘట్టించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆగస్టు 28న చంద్రబాబు ప్రభుత్వ పాలనలో విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా 9 వామపక్ష కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో హైదరాబాద్ నడిబొడ్డున బషీర్బాగులో చేపడుతున్న ప్రజలపై పోలీసులు సాగించిన దామనకాండ కాల్పుల్లో తమ ప్రాణాలను త్యాగం చేశారని అనేకమంది ప్రజల పైన పోలీసుల లాఠీ చార్జీలు కుర్రాళ్ళతో తొక్కించి మరో జలియన్ వాలాబాగును మరిపించే విధంగా పోలీసులు నెత్తుటి ఏరులు పారించారని నర మేధానికి నేటితో 25 ఏండ్లు నిండినై అన్నారు. ఈ ఉద్యమంలో బాలస్వామి విష్ణువర్ధన్ రామకృష్ణారెడ్డి ప్రాణాలర్పించారని శ్రద్ధాంజలి ఘటిస్తూ ఉద్యమ స్ఫూర్తితో సర్దుబాటు చార్జీలకు వ్యతిరేకంగా ప్రజల ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం, మండల సీనియర్ నాయకులు చందా చంద్రయ్య, బి.కృష్ణారెడ్డి, డి స్టాలిన్ రెడ్డి, శాఖ కార్యదర్శిలు గడ్డం వినోద్ కిన్నెర వెంకన్న, శ్యామ్ సుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కలెక్టర్, ఎస్పీ గ్రేట్ ఆఫీసర్స్







-కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
-దగ్గరుండి పర్యవేక్షించి.. క్షేమంగా తరలింపు
-ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన ఏడుగురు క్షేమం
-కేంద్ర హెూం శాఖ సహయ మంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్థానిక శాసనసభ్యులు కేటీఆర్ పర్యవేక్షణ
-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే, అధికార యంత్రాంగం ముమ్మర చర్యలు

గంభీరావుపేట, తెలంగాణ పత్రిక ఆగస్టు - 28

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకున్న వారిని దగ్గరుండి పర్యవేక్షించి.. క్షేమంగా తరలించారు. ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన వారిని క్షేమంగా ఇంటికి తరలించే వరకు విశేష సేవలు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే గ్రేట్ ఆఫీసర్స్ అని కొనియాడి, వారికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్టు అవతలి వైపు పశువులను మేపేందుకు వెళ్లిన రైతులు జంగం స్వామి, పిట్ల స్వామి, పిట్ల మహేష్, పిట్ల నర్సింలు, ధ్యానబోయిన స్వామి, మరో ఇద్దరు బిసే ప్రదీప్, బిసే ఛాయా అక్కడే చిక్కుకుపోగా, కలెక్టర్, ఎస్పీ సహాయక చర్యలను ముమ్మరం చేశారు. చిక్కుకున్న వారికి ఆహార సదుపాయం కల్పించారు. ఆర్మీ హెలికాప్టర్ల ద్వారా..ప్రాజెక్ట్ వద్ద చిక్కుకుపోయిన వారిని హకీంపేటలోనే సైనిక హెలికాప్టర్లు చేరుకొని క్షేమంగా గమ్యం చేర్చారు.

**ఎప్పటికప్పుడు పర్యవేక్షణ**

ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన వారి పరిస్థితి పై కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎప్పటికప్పుడు ఆరా తీశారు. వారికి సహాయం అందించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. గురువారం ఉదయమే ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేరుకొని క్షేమంగా చేరుకున్న వారిని పరామర్శించారు.

**క్షేమంగా ఇంటికి..**

ప్రాజెక్ట్ వద్ద చిక్కుకుపోయి ఇబ్బంది పడుతున్నారనే విషయం తెలుసుకున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే అక్కడికి చేరుకున్నారు. బుధవారం మధ్యాహ్నం నుంచి అర్ధరాత్రి 2 గంటల వరకు అక్కడే ఉన్నారు. లింగన్నపేట లో వాగులో చిక్కుకుపోయిన ప్రవీణ్ ను క్షేమంగా ఒడ్డుకు చేర్చే వరకు కలెక్టర్, ఎస్పీ దగ్గరుండి పర్యవేక్షించి.. ఎన్డీఆర్ ఎఫ్ బృందానికి సలహాలు సూచనలు అందించారు. గురువారం ఉదయమే మళ్లీ ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్దకు కలెక్టర్, ఎస్పీ చేరుకొని పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనించారు. ప్రాజెక్టులో నీటి మట్టం, ఎగువ నుంచి ఎంత వస్తుందని ఆరా తీస్తూ.. ప్రాజెక్ట్ వద్ద చిక్కుకుపోయిన వారికి మనోధైర్యం కల్పించారు. ఏడుగురు క్షేమంగా గమ్యం చేరుకోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఘటన విషయం తెలిసి దగ్గరుండి అందరిని క్షేమంగా తరలించడంలో విశేష కృషి చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే గ్రేట్ ఆఫీసర్స్ అని, వారికి అధికార యంత్రాంగాన్ని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేకంగా అభినందించారు.

# స్థానిక సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

-సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు చందు నాయక్,మండల కమిటీ సభ్యులు తావు నాయక్

యాచారం ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక ):-





రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా ఉన్నదని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు చందు నాయక్,మండల కమిటీ సభ్యులు, మాజీ ఎంపీటీసీ తావు నాయక్ అన్నారు.గురువారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపియం మంతన్ గౌరెల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సమస్యల మీద 2వ వార్డులో ఇంటింటికి తిరిగి సర్వే చేయడం జరిగింది.అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించి గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ మంతన్ గౌరెల్లి గ్రామంలో రెండవ వార్డులో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని అన్నారు.బోర్ నీళ్లు 15 రోజులకు ఒకసారి వచ్చిన ఒకటి లేదా రెండు బిందెలు మాత్రమే వస్తుందని అన్నారు.నీళ్ల కోసం ప్రజలు వ్యవసాయ పొలాల నుండి నీళ్లు తీసుకొస్తుంటే ఆ పొలాల రైతులు నీళ్ల కోసం రాణించడం లేదని త్రాగడానికి నీరు లేక ప్రజలు చాలా ఇబ్బందికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా కొన్నిచోట్ల పైపులు లీకేజ్ వల్ల అసలు నీళ్లు రావడంలేదని అన్నారు.తక్షణమే కొత్త పైపులైన్ వేయించి ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు అందేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా వీధిలైట్లు లేక కొన్నిచోట్ల చీకటి మయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.డ్రైనేజీ కూడుకుపోయి మురికి నీళ్లు రోడ్లపై వచ్చి దుర్వాసన వస్తుందని అన్నారు.అదేవిధంగా సిసి రోడ్లు అక్కడక్కడ తవ్వి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగే విధంగా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.కావున ప్రభుత్వం తక్షణమే మిషన్ భగీరథ నీరు,బోర్ నీరు,వీధిలైట్లు,డ్రైనేజీ,సీసీ రోడ్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో బిందెలతో గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి వారం రోజుల్లో మిషన్ భగీరథ నీరు సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం పార్టీ మంతన్ గౌరెల్లి గ్రామ శాఖ కార్యదర్శి కందుల శ్రీరాములు,పార్టీ నాయకులు బట్టు జంగయ్య,కే.కుమార్,ఎస్ రవి,ఎస్ భాస్కర్ నాయక్,కాటిక విష్ణు,పోలేరాజు,కనక యాదయ్య,ఎర్ర వంశీ,అలంపల్లి ప్రవీణ్,కనుక క్రాంతి,ఈర్ల భానుప్రసాద్,పటాన్ అమ్జాద్ ఖాన్,ఈర్ల క్రాంతి,పటాన్ మబ్బులు,కనక నరసింహ,కనుక విష్ణు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రహదారులు దెబ్బతినడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది

-ఈ పరిస్థితుల్లో అత్యవసరమైతే తప్ప ఎవరూ ప్రయాణాలు చేయకూడదని
-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,29 (తెలంగాణ పత్రిక):





జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రహదారులు దెబ్బతినడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో అత్యవసరమైతే తప్ప ఎవరూ ప్రయాణాలు చేయకూడదని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు పొంగిపొర్లుతూ ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయని, వాటి దగ్గర గుమికూడడం, నీటిని చూడటానికి వెళ్లడం లేదా అతిఉత్సాహంతో దాటడానికి ప్రయత్నించడం పూర్తిగా నివారించాల్సిందిగా ఆయన సూచించారు. ఇలాంటి చర్యలు ప్రాణ నష్టానికి దారితీసే అవకాశం ఉందని ఎస్పీ స్పష్టంచేశారు.అలాగే శిథిలావస్థలో ఉన్న పాత గృహాలలో ఎవరూ నివసించవద్దని, అలాంటి ఇళ్లు ఎప్పుడైనా కూలిపోవచ్చని హెచ్చరించారు. ప్రజలు తాత్కాలికంగా సురక్షిత ప్రదేశాలలో ఉండి పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు.జిల్లా పోలీసు శాఖ తరపున అధికారులు, సిబ్బంది అన్ని ప్రాంతాల్లో పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారని, ఎక్కడైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.ప్రజల ప్రాణ భద్రత అత్యంత ప్రాధాన్యం కాబట్టి, అందరూ అప్రమత్తంగా ఉండి పోలీసు విభాగానికి సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది : ఎమ్మెల్యే

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక)



భారీ వర్షాలతో నష్టపోయిన రైతులు, ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడించారు. గురువారం జన్నారం మండలంలోని చింతగూడ, తిమ్మాపూర్, తపాలాపూర్ గ్రామాలలో భారీ వర్షాలతో దెబ్బతిన్న వరి, మొక్కజొన్న,పత్తి పంటలను, ఇళ్లను ఆయన పరిశీలించారు. అనంతరం జన్నారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. భారీ వర్షాలతో జరిగిన నష్ట వివరాలను విభాగాల వారీగా రూపొందించి తనకు నివేదికలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమర్ షరీఫ్, తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఎస్సై అనూష , పలు శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటల సాగుచేసే రైతులకు రాయితి జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య



మునగాల - ప్రతినిధి, ఆగస్టు 28, (తెలంగాణ పత్రిక)

ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు కలుపును నివారించుకునేందుకు మల్చింగ్ పేపర్, ఎకరానికి రూ. 8 వేల చొప్పున సబ్సిడీ అందించడం జరుగుతుందని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు. గురువారం మండలంలోని మొద్దుల చెర్వు గ్రామంలో సాగవుతున్న ఉద్యాన పంటలను సందర్శించి అనంతరం అయన మాట్లాడుతూ తక్కువ కాలంలో ఎక్కువ ఆదాయాన్ని అందించే ఉద్యాన పంటలను సాగుచేసి రైతులు అధిక ఆదాయం పొందాలని కోరారు. అధిక ఆదాయాన్ని ఇచ్చే పండ్లు కూరగాయలు, ఇతర వాణిజ్య, ఉద్యాన పంటల సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాయని, వివిద పథకాలకు సంబందించిన 2025-26 వార్షిక ప్రణాళికలు రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసిందన్నారు. ఆయిల్ పామ్ విస్తరణ పథకం, సమగ్ర ఉద్యాన అభివృద్ధి పథకం, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, సూక్ష్మ నీటి పారుదల పథకం, వెదురు మిషన్ పథకాలకు దరఖాస్తు చేసుకునే రైతులు అధికారులకు దరఖాస్తు చేసుకువాలని సూచించారు. కొత్త తోటల పెంపకం కొరకు ప్రభుత్వం పెద్ద మొత్తంలో రాయితి అందజేస్తుందని చెప్పారు. పాత మామిడి తోటల పునరుద్ధరణ పథకం కింద రైతులకు ఎకరానికి రూ. 9600 రాయితీ అందించడం జరుగుతుందన్నారు. రైతులు ప్రభుత్వం అందించే రాయితిలను సద్వినియోగం చేసుకొని ఉద్యాన పంటల సాగు వైపు మొగ్గు చూపాలన్నారు. అనంతరం మాధవరం గ్రామంలో ఉన్న ఆయిల్ పామ్ నర్సరిని సందర్శించారు. మొక్కల పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారులు రంగు ముత్యం రాజు, యానాల సుధాకర్ రెడ్డి, వంగూరి అనిల్ రైతు వేంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## గుంతల రోడ్డు పట్టించుకునే వారే లేరు మంత్రి గారి ఇలాకలో...ఈ రోడ్డు సమస్య తో ప్రజలు నా నా ఇబ్బందులు పడుతున్నారు హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో

అక్కన్నపేట మండల్. తెలంగాణ పత్రిక. 028



అక్కన్నపేట అంబేద్కర్ చౌరస్తాకు వెళ్లే మెన్ రహదారి పైన మూల మీద ప్రమాద గుంతలు పడి ప్రజలకు రాకపోకలకు చాలా ఇబ్బంది కలుగుతున్న హుస్నాబాద్ లో ఉన్నటువంటి %=/దీ% అధికారులు మరియు స్థానిక మంత్రి వర్యులు పోన్నం ప్రభాకర్ గారి దృష్టిలో ఈ సమస్య ఉన్న పట్టించుకోవడం లేదు కాబట్టి ఈ ప్రజా సమస్యను వెంటనే తీర్చే విధంగా ప్రభుత్వ ఉన్నతా ధికారులు చర్యలు చేపట్టాలని హుస్నాబాద్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా తరపున స్థానిక మంత్రి గారికి అలాగే సంబంధిత అధికారులకు నియోజకవర్గ ప్రజల తరపున పట్టణ ప్రజల పక్షాన మరియు ఈ రోడ్డు మీద వచ్చిపోయేటువంటి ప్రయాణికుల తరపున విజ్ఞప్తి చేస్తున్నాము...మీ'రైనా నాయక్ బండి సంజయ్ అన్న వీరాభిమాని...

## కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యువతకు మత్తు పదార్థాల నిర్మూలన పైన అవగాహన



వాజేడు( తెలంగాణ పత్రిక)న్యూస్ ప్రతినిధి ఆగస్టు 28

వాజేడు మండలం వాజేడు గ్రామంలో మత్తు పదార్థాల నిర్మూలన కార్యక్రమం ఎంపీడీవో ఆఫీసులో కాఫేడ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యం లో ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై.జె.సతీష్, ప్రభుత్వ ఇంటర్ కాలేజ్ లెక్చరర్ ఆదిలక్ష్మి, జెడ్. పి.హెచ్. స్కూల్ టీచర్ మల్లయ్య, జెడ్. పి.హెచ్. స్కూల్ పి.ఈ.టి రాజ్యలక్ష్మీ పాల్గొన్నారు. ఎస్సై.జె.సతీష్ మాట్లాడుతూ గంజాయి కి యువత ఎక్కువగా బానిస అవుతున్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని మత్తు పదార్థాలు అంటే హానికరమైన రసాయన పదార్థాలని వాటిని వినియోగిస్తే జీవితం నాశనానికి దారితీస్తుందని శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని తెలియజేశారు. చదువుపై దృష్టి పెట్టి మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి వాజేడు మండల కోఆర్డినేటర్ జి కామేష్ వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి హనుమంత్ యానిమేటర్స్ ప్రసాద్, భాస్కర్, స్వరూప, రమాదేవి మరియు యువత పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న వాగులు



ముధోల్, 28ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఎడతెరిపిలేకుండా కురు స్తున్న భారీ వర్షాలకు వాగులు, వంక లు పొంగి పొర్లుతున్నాయి. మండ లంలోని మచ్కల్ ,ముద్గల్ గ్రామాల వద్ద వంతెనను ఎస్సై బిట్ల పెర్సిస్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను అడిగి తెలుసుకున్నా రు. గ్రామాలకు వెళ్లకుండా ముళ్ళ పొదలను వేయించారు.భారీ వర్షా లు కు రుస్తున్నందున ప్రజలు బయ ట కు వెళ్లకూడదని ఇండ్లలో ఉండా లని సూచించారు. పాత ఇండ్లల్లో నివసిస్తున్న వారు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యు త్ తీగలు, చెరువులు, వాగులు వద్ద కు పిల్లలు, వృద్ధులు వెళ్లకుండదన్నా రు. ఏవైనా విపత్తు సంభవించినట్ల యితే వెంటనే పోలీసు,రెవెన్యూ అధికారులకు సమాచా రం అందిం చాలన్నారు.ు

## హుడా కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుని పూజలు

శేర్లింగంపల్లి నియోజకవర్గం (తెలంగాణ పత్రిక ) ఆగస్టు 28,



శేర్లింగంపల్లి నియోజకవర్గం హుడా కాలనీలో హుడా కాలనీ ఉత్సవ కమిటీ వారు గత 31 స: సంవత్సరం నుండి గణనాథ న్ని ఉత్సవాలు ఇక్కడ నిర్వహిస్తున్నామని కమిటీ వారు తెలిపారు, ఆ గణనాథుని ఆశిస్తూ వల్ల అందరూ సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా ఉన్నారని సకాలంలో వర్షాలు కురిసి సస్యశ్యామలముగా మన మన ప్రాంతాలు ఉన్నాయని, మన దేశము లో అందరూ సుఖశాంతులతో శాంతియుతంగా వర్ధిల్లాలని ఆ గణనాథుడు అందరి కోరికలు నెరవేర్చాలని కోరుకుంటూ, ఈ సంవత్సరం కూడా అందరూ వచ్చి ఆ స్వామివారి యొక్క తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆశిస్సులు పొందాలని కోరుచున్నాము అని కమిటీ వారు తెలిపారు. కమిటీ సభ్యులు దుర్గా నరేందర్, సాయిచంద్, ఆకాష్,రాజు, వెంకట్, శ్రీనివాస్, రవిశంకర్, కిషోర్, కిరణ్, సాయి,లడ్డు, సుబ్బు తదితరు కమిటీ సభ్యులు తెలిపారు.

## నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండలం మునిపల్లి గ్రామంలో వాగు ప్రవాహం అవతలి వైపు చిక్కుకున్న పశువుల కాపరి శంకర్‌ను ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సురక్షితంగా రక్షించాయి

-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

-లక్ష్మణచందా మండల ఎంపీడీఓ రాథోడ్ రాధ

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి ఆగస్టు 28 ( తెలంగాణ పత్రిక )



నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండలం మునిపల్లి గ్రామంలో గోదావరి ప్రవాహం అవతలి వైపు చిక్కుకున్న పశువుల కాపరి శంకర్‌ను ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సురక్షితంగా రక్షించాయి. వరద నీటి ప్రవాహం తీవ్రంగా ఉన్నా, ప్రత్యేక ప్రణాళికతో రెండు బోట్ల సాయంతో బృందాలు అక్కడికి చేరుకొని శంకర్‌ను కాపాడాయని చెప్పారు. అంతకుముందు అధికారులు డ్రోన్ ద్వారా ఆహార పదార్థాలు, సెల్‌ఫోన్‌ను పంపించి, అతనితో నిరంతరం సంప్రదింపులు కొనసాగించారని కలెక్టర్ వివరించారు. ఈ ఆపరేషన్‌లో లక్ష్మణచందా ఎంపీడీఓ రాథోడ్ రాధ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు, స్థానికులు సమన్వయంతో కృషి చేయగా, వారందరికీ కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. భారీ వరద ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## రత్నాపూర్ అంగన్వాడి టీచర్, ఆయా సస్పెన్షన్ వెయిట్

-నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ హేమా భార్గవి

శివ్వంపేట/తెలంగాణ పత్రిక 28



అంగన్వాడి విధుల పట్ల నిర్లక్ష్యం వహించి, పిల్లల అస్వస్థ కారణమైన అంగన్వాడీ టీచర్ నవీన, ఆయా రాజమ్మను జిల్లా కలెక్టర్ విధులను తొలగించి నట్లు నర్సాపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ హేమ భార్గవి మేడం తెలిపారు. గురువారం శివ్వంపేట మండలం రత్నాపూర్ లో గ్రామస్తులతో సిడిపిఓ హేమబర్గవి మేడం శివ్వంపేట సెక్టార్ సూపర్వైజర్ సంతోష సమావేశం నిర్వహించారు. రత్నాపూర్ అంగన్వాడి కేంద్రంలో తాగునీటిలో సుందెలుక పడడంతో ఆ నీళ్లు తాగిన ఎనిమిది మంది చిన్నారులు అస్వస్థత గురికాగా జిల్లా కలెక్టర్, డిఎంహెచ్వో, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆర్జెడి, జిల్లా డి డబ్ల్యు ఓ , అధికార యంత్రాంగం తక్షణం అప్రమత్తమై పిల్లలకు మూడు రోజులపాటు మెరుగైన వైద్యం అందించి వారిని సంపూర్ణ ఆరోగ్యం గా ఉండేలా కృషి చేశారు. ఈ విషయమై అధికారుల ఆదేశాల మేరకు రత్నాపూర్ లో పిల్లల తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులతో సమావేశం నిర్వహించగా అంగన్వాడి టీచర నవీన ఆయాల రాజమ్మపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టీచర్, ఆయాను విధుల నుంచి తొలగిస్తున్నట్లు తెలిపారు. రత్నాపూర్ అంగన్వాడి కేంద్రం బాధ్యతలను మరో అంగన్వాడి టీచర్ కు బాధ్యతలు అప్పగించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో అంగన్వాడీ టీచర్, ఆయాలను నియమించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## అదనపు ఆదాయం ఉపాధి అవకాశాలు పెంచేలా మోడల్ డెమో ఫామ్

-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 27 ఆగస్టు ( తెలంగాణ పత్రిక)

జిల్లా లో ప్రజలకు అదనపు ఆదాయం మరియు ఉపాధి అవకాశాలు పెంచేలా మోడల్ డెమో ఫామ్ ను రూపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం బూర్గం పహాడ్ మండలం మోరంపల్లి బంజర గ్రామపంచాయతీ పరిధిలోని కెనాల్ పక్కన ఉన్న నీటిపారుదల శాఖ భూమిలో నూతనంగా ఏర్పాటు చేయు మోడల్ డెమో ఫామ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ డెమో ఫామ్ ను ఏ విధంగా అభివృద్ధి చేయాలి అనే దానిపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ డెమో ఫామ్



లో కూరగాయల సాగు, మట్టితో ఇటుకల తయారీ యూనిట్, వెదురు మరియు వాక్కాయ కంచె, క్వాయిల్ యూనిట్ షెడ్ మరియు సోలార్ డ్రైవర్ ఏర్పాటు చేయడంతో పాటు మునగ చెట్లు పెంచే విధంగా ప్రణాళికలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ మోడల్ డెమో ఫామ్ ద్వారా రైతులకు మాత్రమే కాకుండా మహిళలకు కూడా ఉపాధి అవకాశాలు కలగడం, సరికొత్త వ్యవసాయ పద్ధతులు పరిచయం కావడం ద్వారా అదనపు ఆదాయ వనరులు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి ఎన్ ప్రసాద్, ఆర్ ఐ నరసింహారావు, ఎస్సార్ఎల్పి ఏఈ సందీప్, ఎంపీ ఓ బాలయ్య, ఏపీఓ విజయలక్ష్మి, ఏపీఎం హేమంతిని, పంచాయతీ సెక్రెటరీ భవాని, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడే తత్వం అలవర్చుకోవాలి.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి







-ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని ఏకాగ్రత తో లక్ష్య సాధనకు కృషి చేయాలి

-సోషల్ మీడియా కు పరిమితంగా చూడాలి

-మిషన్ వాత్సల్య పీఎం కేర్స్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు పోస్టాఫీస్ డిపాజిట్ పుస్తకాలు అందించిన జిల్లా కలెక్టర్

(తెలంగాణ పత్రిక ఆగస్టు 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఎక్కడ ఉన్న, ఏం చదివిన కష్టపడే తత్వం ఉన్నప్పుడే అనుకున్నది సాధిస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మిషన్ వాత్సల్య కార్యక్రమంలో భాగంగా పీఎం కేర్స్ పథకం క్రింద పిల్లలకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, పిల్లలకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు పీఎం కేర్స్ క్రింద 10 లక్షల రూపాయల పోస్టల్ డిపాజిట్, వారి చదువు, కెరీర్ పరంగా స్థిర పడే విధంగా ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో కోవిడ్ బారిన పడి తల్లిదండ్రులను కోల్పోయిన 13 మంది పిల్లలను గుర్తించినట్లు, వారి పేర 10 లక్షల పోస్టల్ డిపాజిట్ చేసినట్లు, ఇట్టి మొత్తం వారికి 23 సంవత్సరాల వయస్సు నిండగానే డ్రా చేసుకొనుటకు అవకాశం కల్పించినట్లు అన్నారు. ఇట్టి డబ్బును వృధా చేయక ఉపాధికల్పనకు, అభివృద్ధి కి సద్వినియోగం చేసుకోవాలన్నారు. విభిన్న కుటుంబ నేపథ్యం, వివిధ స్థాయిలో ఉన్న, ఎక్కడ ఉన్న, ఏం చదివిన కష్టపడే తత్వం ఉన్నప్పుడే మంచి ఫలితం ఉంటుందని అన్నారు. కష్టం ఎప్పుడు వృధా కాదని, సులభంగా వచ్చింది ఏదైనా ఎక్కువ రోజులు నిలవదని అన్నారు. కాలం ఎంతో విలువైనదని, పోయిన కాలం ఎన్నటికీ తిరిగి రాదని అన్నారు. జీవితంలో ఇది సాధించాలన్న కష్టపడాలని అనుకున్న లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. జీవితంలో అప్ అండ్ డౌన్స్ సహజమని, ఒకే రోజు అన్ని మన దగ్గరకు రావని అన్నారు. తాను 3 సార్లు సివిల్స్ పరీక్షలు రాసిన ఫలితం రాలేదని, నిరుత్సాహం చెందక, ఎక్కడ పొరపాట్లు చేసాను అని దీక్షతో పొరపాట్లు సరిదిద్దుకొని ఐఏఎస్ అయ్యానని కలెక్టర్ అన్నారు. అకుంఠిత దీక్షతో కష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించానని అన్నారు. పరాజయం నుండి, నిరంతర ప్రయత్నం తో విజయం వైపు సాగాలన్నారు. సోషల్ మీడియా నియంత్రణ తో ఉపయోగించాలని, సోషల్ మీడియా తో సమయాన్ని వృధా చేసుకోవద్దని అన్నారు. సోషల్ మీడియా బదులు ఆటలు ఆడితే శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఇంటర్ నెట్ ను మంచి విషయాలు నేర్చుకోవడానికి వాడాలన్నారు. చదువును మించింది లేదని, కష్టపడి చదివితే ఉన్నత స్థానం చేరుకోవచ్చని కలెక్టర్ అన్నారు. కాలం చాలా విలువైనదని, పోతే తిరిగి రాదని, ఇప్పుడు కాలాన్ని వృధా చేసి, తర్వాత బాధపడితే ఎటువంటి ప్రయోజనం ఉండదని అన్నారు. కాలం రీత్యా పిల్లలు ఎంతో ధనవంతులని, సోమరితనం వీడి, క్రమశిక్షణ తో కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డబ్బు నిర్వహణ, ఎక్కడ ఎలా పెట్టుబడి పెట్టాలనే అవగాహన కల్గివుండాలని, డబ్బు ను పొదుపుగా ఖర్చుపెడుతూ అభివృద్ధి చెందాలన్నారు. మంచిగా స్థిరపడి, ఉన్నత స్థానానికి చేరుకోవడమే, తల్లిదండ్రులకు మనం ఇచ్చే బహుమతి అని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్లు భద్రపర్చుకొనే ఫోల్డర్, ఆర్థిక అక్షరాస్యత పై అవగాహనకు సంబంధించి పుస్తకం, పోస్టల్ డిపాజిట్ పుస్తకం లు పిల్లలకు, కలెక్టర్ అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా బాలల సంరక్షణ కమిటీ చైర్ పర్సన్ భారతి రాణి, జిల్లా బాలల పరిరక్షణ అధికారిణి విష్ణు వందన, సంక్షేమ శాఖ అధికారులు, పిల్లలు, పిల్లల సంరక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు విధిగా పాఠశాలలు తనిఖీ చేయాలి






- జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య .

-తనిఖీ వివరాలు విధిగా స్కూల్ ఎడ్యుకేషన్ మొబైల్ యాప్ లో నమోదు చేయాలి

-చదువులో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

సంగారెడ్డి ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

మండల విద్యాధికారులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రెగ్యులర్ గా తమ పరిధిలోని పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్యలో కొనసాగుతున్న వివిధ రకాల కార్యక్రమాలపై విషయాల వారీగా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రెగ్యులర్ గా పాఠశాలలను సందర్శించి అక్కడ కొనసాగుతున్న కార్యక్రమాలను స్కూల్ ఎడ్యుకేషన్ మొబైల్ యాప్ నందు విధిగా అప్లోడ్ చేయవలసిందిగా ఆదేశించారు. ముఖ గుర్తింపు హాజరులో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనలు ప్రత్యేకించి కరెంటు సదుపాయం, మరుగుదొడ్లు, తాగునీరు తదితర విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పాఠశాలలలో విద్యార్థుల వాస్తవిక నమోదు, డైస్ డాటా మధ్య వ్యత్యాసము ఉండకూడదు అని సూచించడం జరిగింది. విద్యార్థుల ఆధార్ నమోదు మరియు ఆన్లైన్ డేటా ఎంట్రీ సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలో కొనసాగుతున్న ఎఫ్ఎల్ఎన్ ,ఎల్ఐపి లో నిర్దేశించిన కార్యక్రమాలను సమయసారిని ప్రకారం పూర్తిచేయాలని, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కృత్రిమ మేధా ఆధారిత విద్యాబోధనను సమర్థవంతంగా వినియోగించుకోవాలని పిల్లలకు అట్టి విషయాలలో సందేహాలను నివృత్తి చేస్తూ అభ్యసన సామర్థ్యాలను పెంపొందించుకునేలా చూడాలన్నారు. 59 పూర్వ ప్రాథమిక పాఠశాలల మంజూరు ను దృష్టిలో ఉంచుకొని అన్ని పాఠశాలలలో ఆ విద్యార్థులకు అవసరమైన వాతావరణాన్ని కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం కార్యక్రమంలో భాగంగా అన్ని పాఠశాలలలో అందరు విద్యార్థులకు గుడ్డు పంపిణీ చేసేలా ప్రధాన ఉపాధ్యాయులు చూసుకోవాలని ఆదేశించారు. ఇన్స్పైర్ మానక్ నామినేషన్ కు సంబంధించి జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంటనే వారి విద్యార్థులచే నామినేషన్లు పూర్తి చేయాలని ఆదేశించారు. స్వచ్ఛ హరిత విద్యాలయ పురస్కార్ 2025 కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు సెప్టెంబర్ 15 లోగా స్వచ్ఛ హరిత విద్యాలయ పురస్కారానికి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి. మన జిల్లా నుండి ఎక్కువ పాఠశాలలు రాష్ట్రస్థాయి పురస్కారాలు పొందేలా ప్రధాన ఉపాధ్యాయులు వారి వారి పాఠశాలలను నమోదు చేసుకోవాలి. జిల్లాలోని అన్ని పాఠశాలలలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమావేశాలు ప్రతినెలా క్రమం తప్పకుండా నిర్వహిస్తూ ఎక్కువమంది తల్లిదండ్రులను సమావేశాలలో భాగస్వాములు చేసేలా తగిన ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో పాఠశాల పరిస్థితులు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, వారి ప్రగతి ప్రదర్శన జరగాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ , జిల్లా విద్యాధికారి ,యస్ వెంకటేశ్వర్లు , సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు బాలయ్య వెంకటేశం తాజుద్దీన్ సుప్రియ, అన్ని మండలాల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కామ్రేడ్ విజయలక్ష్మి సేవలు మరవలేనివి

**-విజయలక్ష్మి సంతాప సభలో ఎమ్మెల్సీ ప్రజాకవి గోరటి వెంకన్న...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)





ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సిపిఎం పార్టీ మాజీ నాయకులు కామ్రేడ్ దేశం వెంకట్ రెడ్డి గారి సతీమణి కామ్రేడ్ విజయలక్ష్మి గారి సంతాప సభ కల్వకుర్తి పట్టణంలోని టీఎస్ యుటిఎఫ్ భవనంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా కవి ఎమ్మెల్సీ గోరటి వెంకన్న పాల్గొని ప్రసంగిస్తూ కామ్రేడ్ డి. వెంకట్ రెడ్డి గారి దంపతులు సిపిఎం పార్టీ కోసం పేద ప్రజల అభ్యున్నతి కోసం చేసిన కృషి అనిర్వచనీయమని ఆయన వద్ద చదువుకోవడం వల్ల నాలాంటి వాళ్ళం ఆ రోజుల్లో దళిత సామాజిక వర్గానికి చెందిన దాదాపు 200 మందిని ప్రభుత్వ ఉద్యోగాలు పొంది సగరువంగా బ్రతుకుతున్నామంటే ఆయన పేద ప్రజల కోసం పేద విద్యార్థుల కోసం చేసిన కృషి అని అన్నారు. విద్యార్థుల కు సైన్సు, మూఢనమ్మకాలు, రాజకీయ విద్య వీటి పట్ల అవగాహన కల్పిస్తూ అనేక విద్య గోస్టులు నిర్వహించారని సిపిఎం పార్టీ గొప్ప సిద్ధాంతం అని నమ్మి వర్గ రహిత కులమత తారతమ్యాలు లేని సమాజం కోసం పనిచేయాలని భావించి దానికి సిపిఎం పార్టీ సరైన మార్గమని భావించి ఉన్నత వర్గంలో పుట్టినప్పటికీ ఆయన గెజిటెడ్ హెడ్మాస్టర్ ఉద్యోగానికి రాజీనామా చేసి కమ్యూనిస్టు పార్టీలో కొనసాగారని అనేక గ్రామాలలో భూసదస్సులు నిర్వహించారని సీలింగ్ భూములు గైరానుభూములు భూమిలేని పేదలకు పంపిణీ చేయించారని దానికి ఆయన సతీమణి విజయలక్ష్మి గారి సహకారం చాలా గొప్పదని ఆమె కూడా ఉమ్మడి జిల్లా అఖిలభారత మహిళా సంఘం లో ఉపాద్యాక్షురాలుగా పనిచేస్తూ పార్టీకి సేవ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు ,వివిధ ప్రజా సంఘాల నాయకులు సిపిఎం పార్టీ నాయకులు సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని ఆమెకు ఘనంగా నివాళులర్పించారు.

**విద్యుత్ అమరవీరులకు శ్రద్ధాంజలి...**

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తిలోని మహబూబ్నగర్ చౌరస్తాలో విద్యుత్ పోరాట అమరవీరులకు ఎమ్మెల్సీ గోరటి వెంకన్న పూలమాలవేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శి ఏ. రాములు మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆగస్టు 28వ తేదీన విద్యుత్తు మీటర్లకు వ్యతిరేకంగా విద్యుత్ చార్జీలు తగ్గించాలని, విద్యుత్ సంస్థను ప్రైవేటుకరించకూడదని ఆరు నెలలుగా సిపిఎం పార్టీ చొరవ తీసుకొని ఇతర వామపక్షాలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాట%శీ% నిర్వహించిందని ఆగస్టు 28- 2000 సంవత్సరంలో చలో సెక్రటేరియట్ పిలుపు ఇవ్వగా వేలాదిమంది తరలి వచ్చారని బషీర్బాగ్ లో జరిగిన ఈ పోరాటాన్ని అణచివేసేందుకు ఆనాటి చంద్రబాబునాయుడు ప్రభుత్వం కాల్పులు జరుపగా సిపిఎం పార్టీ కార్యకర్తలు రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామి అమరులయ్యారని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే తర్వాత వచ్చిన ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలు పెంచడానికి భయపడ్డాయని ఈ సందర్భంగానే రైతులకు ఉచిత విద్యుత్తు అందించటం ఇప్పటికీ కూడా దీపం పథకం లాంటి పథకాలు ఆ పోరాట ఫలితమేనని అన్నారు. ఈ సందర్భంగా ఆనాడు అమరులైన విద్యుత్ పోరాట అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సి. ఆంజనేయులు జిల్లా నాయకులు ఏపీ. మల్లయ్య పరశురాములు సి.బాల్రెడ్డి ,అబ్దుల్లా ఖాన్ సిపిఎం సీనియర్ నాయకులు ఆర్. రామ్రెడ్డి, బాలస్వామి తూముకుంట భాస్కర్ రెడ్డి ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రామార్జున్ సిపిఎం నాయకులు కిషోర్, జగన్, కృష్ణారెడ్డి, సిద్ధయ్య, తాంద్ర శ్రీను .ఎల్. బక్కయ్య, సిపిఐ నాయకులు పరశురాములు పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు బాలయ్య, కృష్ణయ్య, రామకృష్ణారెడ్డి ,కృష్ణారెడ్డి ఖాదర్ పాషా తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాలకు తెగిన సింగ సముద్రం పెద్ద కాలువ కట్ట

**-ముందస్తు ప్రణాళికలు లేక లేకపోవడంతో ఇబ్బందులు**

**-మరమ్మత్తులు చేపట్టాలి అంటూ రైతులు విజ్ఞప్తి**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 28



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని సింగసముద్రం పెద్ద కాలువ ఎగువ మానేరు నిండి నీరు ఎక్కువ అయినప్పుడు ఈ కాల్వ ద్వారా పోతుంది, రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కట్ట తెగిపోయి పొలంలోనికి నీరు వెళ్తుంది, పొలాలు కొట్టుకపోవడంతో రైతులు నష్టపోతున్నారు అధికారులు ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతోనే ఈ పరిస్థితి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, నిత్యం ఈ కట్ట ద్వారా పంట పొలాలకు వెళ్లే రైతులు పాడి రైతులు రాత్రి పగలు రవాణా కొనసాగిస్తుంటారు ఒకవేళ అదుపుతప్పితే ప్రాణాలు పోవడమే అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని ఇప్పటికైనా మరమ్మతులు చేపట్టి రైతులకు పంట నష్టం ప్రాణ నష్టం కాకుండా చూడాలని చిలక స్వామి, శంకర్, బోయన్న గారి రామచంద్రం, గంధ్యడపు రాజు, వేషాల రామచంద్రం, రమేష్, పల్లె శ్రీనివాస్, తోపాటు ఇతర రైతు కోరుతున్నారు

# యూరియా రైతులందరికీ అందించాలి






**-సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన.**

**-తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా.**

మణుగూరు ఆగస్టు 28, తెలంగాణ పత్రిక.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా సరఫరాను పెంచి రైతులందరికీ మిరియాను అందించాలని, కేంద్ర ప్రభుత్వం వివక్షను విడనాడాలని, రాష్ట్రవ్యాప్తంగా బ్లాక్ మార్కెట్లో యూరియా అధిక ధరల అమ్మకాలను నివారించాలని కోరుతూ సిపిఐ పార్టీ ,రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం ఉదయం సిపిఐ కార్యాలయం నుండి బైక్ ర్యాలీ అంబేద్కర్ సెంటర్ మీదుగా తాహాసిల్దార్ కార్యాలయం చేరుకొని గంట సేపు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కావాలనే ఉద్దేశంతో తెలంగాణరాష్ట్రం పై వివక్ష చూపుతుందని, రాష్ట్రానికి ఇవ్వాల్సిన 10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ను సరఫరా చేస్తామని చెప్పి,కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేసే చేతులు దులుపుకుందని వారు ఆరోపించారు. రాష్ట్రం లో రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారని,చిన్న,సన్నకారు రైతులు యూరియా కోసం లైన్ లో నిలబడి ఎదురుచూపులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా ను కొంతమంది దళారులు బ్లాక్ మార్కెట్లో అధిక ధరల కు అమ్ముతున్నారని,వీరిపై చర్యలు చేపట్టాలి వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రానికి యూరియా పంపిణీ చేయాలని, రాష్ట్రం లో రైతులు ఇబ్బందిపడకుండా యూరియా అందించాలని వారు డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, సిపిఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ లు మాట్లాడుతూ జిల్లాలో మండలంలో వరి ,పత్తి మిర్చి ,మొక్కజొన్న, ఆకుకూరలు కూరగాయలు ఇతర పంటలు సాగు చేసుకుంటున్నా రైతులకు యూరియా సకాలంలో సరిపడా సరఫరా చేయలేకపోవడం వల్ల రైతులు నష్టాల బారిన పడే పరిస్థితి ఏర్పడిందని అప్పులు చేసి సాగు ప్రారంభించిన రైతులకు యూరియా అందకపోవడం వలన దిగుబడి సన్నగిల్లి భారీ స్థాయిలో నష్టం వచ్చి అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడిందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పంపించాల్సిన యూరియాని వెంటనే పంపించాలని లేకపోతే పెద్ద ఎత్తున రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తంలి చేశారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి జిల్లా మండల రైతాంగానికి సరిపడా యూరియాను సకాలంలో సరఫరా చేసి వారిని ఆదుకోవాలని ఎరువులు, పురుగుమందులు వ్యవసాయ పరికరాలు సబ్సిడీతో ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్య,జిల్లా సమితి సభ్యులు కుటుంబరావు, ఎడారి రమేష్, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు రాయల భిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు, మహిళా సమైక్య మండల అధ్యక్ష కార్యదర్శులు బోలగాని సమ్మక్క దుబ్బాక నిర్మల కే సుజాత, పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్ ఎస్ కే సర్వర్, మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్, రైతు సంఘం నాయకులు దండుగుల బాబు , ఐతనమైన వెంకన్న ,పాయం లక్ష్మయ్య ,బాడిస సతీష్ నోముల రవి, కనీతి సత్యనారాయణ , ఆధర్ల రాములు కన్నెబోయిన ప్రసాద్, బోసెట్టి సంపత్, పులిగల రమేష్, యనమల సుధాకర్, చిక్కుల శివ, రంజిత్, పాయం శీను,గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.,

# షెడ్యూల్డ్ ప్రాంతాల సర్వేర్లు వల్లనే 1/70 చట్టానికి తూట్లు

**-ఆదివాసి సంక్షేమ పరిషత్ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్**

వెంకటాపురం( తెలంగాణ పత్రిక) ఆగస్టు 28



ములుగు (జిల్లా) వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మండల తహశిల్దార్ గారికి షెడ్యూల్డ్ ప్రాంతాల చట్టాలను పరిరక్షించలని మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ! భారతరాజ్యాంగంలో ఆర్టికల్ 244(1)ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాల ద్వారా ఆదివాసులకు ప్రత్యేకంగా ఎన్నో హక్కులు ఉన్నాయని వాటిని అమలు చేయడంలో ప్రభుత్వ అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. ఆదివాసులు సాగులో ఉన్న భూములకు పట్టాలు గూర్చి రెవెన్యూ అధికారులు అడుగుతే అసైన్మెంట్ అని కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో వలస గిరిజనేతరులకు ధరణి పేరుతో ప్రభుత్వ భూములు వెంకటాపురం మండలంలో అంకన్నగూడెం(జడ్),వీరభద్రవరం(జడ్) సూరవీడు(జి)(జెడ్)చిన్నడ(జడ్), వెంకటాపురం(జడ్)నూగురు (జి),మరికాల(జడ్) బోదాపురం(జడ్)(జి)ప్రభుత్వ భూములు అక్రమ పట్టాలకు సర్వేర్లుల ద్వారానే ఆద్యం పోశారని మండిపడ్డారు. షెడ్యూల్డ్ ప్రాంతాల1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములు సర్వేర్లు తప్పుడు రిపోర్టుల ప్రకారం అక్రమ పట్టా పాస్ పుస్తకాలు గిరిజనేతరులు పొందారన్నారు. భూభారతి (ఆర్.ఓ.ఆర్)చట్టం-2025లో షెడ్యూల్డ్ ప్రాంతాల చట్టాలకు విరుద్ధంగా 1970 సంవత్సరం తర్వాత గిరిజనేతరులకు వచ్చిన అక్రమ పట్టా పాస్ పుస్తకాలు,సర్వేర్లుల రిపోర్టులపై సమగ్ర విచారణ జరిపి ఎల్.టీ.ఆర్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు,కార్యదర్శి కుర్సం శంకర్,బొగ్గుల రాజ్ కుమార్,తాటి నాగరాజ్,పూనెం అర్జున్,సోడి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలకు సెలవు ఇప్పించి, బస్సు క్యాన్సిల్ చేయండి.

**-చీటికిమాటికి నాయకన్ గూడెం,కరివిరాల మోడల్ స్కూల్ కి వెళ్లే బస్సులు రద్దు చేస్తున్న ఆర్టీసీ అధికారులు**

**-వాగులు రాకపోయినా వాగు వస్తుందని నెపంతో బస్సు రద్దు చేస్తున్న అధికారులు**

**-ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు విద్యార్థులు -**



కోదాడ : ఆగస్టు 28 ( తెలంగాణ పత్రిక )

కోదాడ ఆర్టీసీ డిపో నుండి ఎన్నో పోరాటాల ఫలితంగా సరిహద్దు జిల్లా ఖమ్మం నాయకన్ గూడెం కూసుమంచి బస్సు గత సంవత్సర కాలంగా నడుపుతున్నారు దీంతో సరిహద్దు జిల్లా పరిధితో పాటు కోదాడ నియోజకవర్గం మోతే మండలం లోని పలు గ్రామాల్లో ఉద్యోగాలు చేసే ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, రోజువారి కూలీలు ఖమ్మం వైద్యశాలకు వెళ్లే పేద ప్రజలు ఖమ్మంలో చదివే విద్యార్థులు సౌకర్యవంతంగా వినియోగించుకుంటున్నారు కాగా ఇటీవల ఆర్టీసీ అధికారులు చినుకు పడితే చాలు బస్సు రద్దు చేయడం పరిపాటిగా మారింది కోదాడ శివారులోని పెద్ద చెరువు వద్ద వాగు వస్తుందని సాకు చూపిస్తూ బస్సులు రద్దు చేస్తున్నారు కోదాడ అనంతగిరి గ్రామాల మధ్య రాకపోకలు కొనసాగుతూనే ఉన్నాయి వాగు వస్తే మున్సిపల్ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తారు కానీ అటువంటి సంఘటన ఏమీ లేకపోయినా గురువారం ఆర్టీసీ బస్సులు రద్దు చేశారు. దీంతో కరివి రాల మోడల్ స్కూల్ నాయకునిగూడెం వెళ్లే ప్రయాణికులు బస్సు కోసం ఎదురు చూస్తూ ఇబ్బందులు పడుతున్నారు.ఆదాయం వచ్చే వైపే బస్సులు నడుపుతారా.కోదాడ నుండి నాయకులు గూడెం వెళ్లే బస్సును చీటికిమాటికి రద్దు చేయడం దీన్ని హైదరాబాదు వైపు తిప్పడం అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు గ్రామీణ ప్రాంతాలకు సేవలందిస్తాం ప్రయాణికుల సేవే మా కర్తవ్యం అని ప్రకటనలు చేస్తూ ప్రచారం చేసుకుంటున్నా ఆర్టీసీ అధికారులు ప్రతిదానికి డబ్బులు లెక్క పెట్టితే విలువ ఏముంటుందని ప్రయాణికులు వాపోతున్నారు.విద్యాసంస్థలకు సెలవు ఇప్పించి బస్సును రద్దు చేయండి.రాష్ట్రంలో అత్యంత వర్షపాతం ఉన్న జిల్లాలకే జిల్లా కలెక్టర్లు సెలవులు ప్రకటిస్తున్నారు సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఇప్పటివరకు సూర్యాపేట జిల్లా విద్యాసంస్థలకు సెలవు ప్రకటించలేదు. జిల్లా కలెక్టరే సెలవు ప్రకటించినప్పుడు ఆర్టీసీ అధికారులు బస్సులను రద్దు చేయడం పట్ల ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్కు సంప్రదించి విద్యాసంస్థలకు సెలవులను ప్రకటించి బస్సులను రద్దు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## వాగు వెంట ఉన్న రహదారులు మూసివేత



నంగునూరు, ఆగస్టు 28(తెలంగాణ పత్రిక):
రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పొంగి పొర్లుతున్న మోయ తుమ్మెద వాగును సిద్దిపేట జిల్లా నంగునూరు మండల తహసీల్దార్ జి.సరిత గురువారం సందర్శించారు. మండల పరిధిలోని ఖాతా, ఘనపూర్ గ్రామాలకు వెళ్లే వంతెనలపై నుండి నీటి ప్రవాహం ఉండడంతో ప్రయాణికులకు రాకపోకలు నిలిపివేసినట్లు తెలిపారు. వంతెన వద్ద రోడ్డుకు అడ్డంగా ట్రాక్టర్లు నిలిపి నంగునూరు - ఘనపురం, ఖాత(జాలపల్లి)-నంగునూరు రహదారుల గుండా వెళ్ళకుండా రాకపోకలు నిలిపివేశారు. అక్కెనపల్లి - బస్వాపూర్ వద్ద వంతెనపై నుండి వాగు ప్రవహిస్తోందని చెప్పారు. వాగు మరింత ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉందని ప్రయాణికులు ఎవరూ అటువైపు వెళ్లవద్దని సూచించారు. సెల్ఫీల కోసం, చేపల వేటకు వెళ్లి ప్రమాదం తెచ్చుకోవద్దని తహశీల్దార్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలో భారీ వర్షాల కారణంగా ఎలాంటి నష్టం జరిగినా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 08457230000 లేదా మండల తహసీల్దార్ 8978180312 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ లింగం పాల్గొన్నారు.

## కత్తి కార్తీక ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

- కత్తి కార్తీక గౌడ్



దుబ్బాక, ఆగస్టు28 (తెలంగాణ పత్రిక):
దుబ్బాకలో రెండవ రోజు గణేశుని నవరాత్రి ఉత్సవాలను గురువారం కత్తి కార్తీక ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నందు నిర్వహించిన కార్యక్రమాలలో కత్తి కార్తీక గౌడ్ పాల్గొన్నారు. స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు అన్నదానం చేసి, అన్నప్రసాదాలను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నారింజ డ్యామ్ ను సందర్శించిన

-జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి

జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 28(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ మండలం బుర్దిపాడు గ్రామం నుండి కార్యకర్తలు ఫోన్ చేసి నారింజ అవుట్ ఫ్లో ఎక్కువ ఉన్నందువల్ల గ్రామంలోనికి నీళ్లు వస్తున్నాయి అని ఫోన్ చేయడంతో గ్రామానికి వెళ్లి అదేవిధంగా కొత్తూరు డ్యామ్ వద్దకు వెళ్లి డ్యాం దగ్గర వాచ్ చేస్తున్న ఇరిగేషన్ ఏఈ జానకిరామ్ మరియు రూరల్ పోలీస్ ఏ ఎస్ఐ వేణు రుక్మొద్దీన్ గిర్ధవర్ తదితరులతో మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ఇన్ఫ్లో అవుట్ ఫ్లో బ్యాలెన్స్ చేయాలని అధికారులకు తెలిపి ఎలాంటి పరిస్థితులైన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు కార్యక్రమంలో కొత్తూరు బి గ్రామ మాజీ సర్పంచ్ జగన్మోహన డిడ్గి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ సతీష్ నిసార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న మోయ తుమ్మెద వాగు

-నంగునూరు, ఘనపురం మధ్య నిలిచిన రాకపోకలు

-కట్టెలు, ట్రాక్టర్ అడ్డంపెట్టి రహదారిని మూసివేసిన పోలీసులు

-వాగు ప్రవాహం తగ్గేవరకు ఈ రహదారి వెంట వెళ్లవద్దని సూచన

నంగునూరు, ఆగస్టు 28(తెలంగాణ పత్రిక):



ఎగువన కురిసిన వర్షాలతో సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని మోయ తుమ్మెద వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. నంగునూరు నుంచి గణపురం వెళ్లే రహదారిలో చెక్ డ్యాం మత్తడి దూకి ప్రవహిస్తుండడంతో రహదారిపై నుంచి నీరు ప్రవహిస్తోంది. దీంతో నంగునూరు ఘనపురం గ్రామాల మధ్యల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రహదారి వెంట ఎవరు వెళ్లకుండా రాజగోపాల పేట ఎస్ఐ టి.వివేక్ ఆధ్వర్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలో చేపట్టారు. ఈ చర్యల్లో భాగంగా భాగంగా రోడ్డుకు అడ్డంగా కట్టెలు, ట్రాక్టర్ పెట్టి రహదారిని మూసివేశారు. వాగు ప్రవాహం తగ్గేవరకు ఎవరు ఈ దారి వెంట వెళ్లవద్దని ఎస్సై వివేక్ సూచించారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-జోరు వానలో తడుస్తూ నీళ్ల ఉధృతిని పరిశీలించిన ఎమ్మెల్యే

- సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్,

సత్తుపల్లి, ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక)





గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సత్తుపల్లి పట్టణం జలమైంది. సత్తుపల్లి పట్టణ పరిధిలోని వేంసూర్ రోడ్డు, కాకర్లపల్లి రోడ్డు, సిద్ధారం రోడ్డు నందు భారీ వర్షాల కారణంగా ఎగువ నుంచి భారీగా వరద నీరు రోడ్లపై వస్తుండటంతో ఆ ప్రాంతాలను సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ జోరు వానలో తడుస్తూ నీళ్ల ఉధృత్తిని పరిశీలించారు. అలాగే తామర చెరువును పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజ్ఞప్తి చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇళ్లల్లో చిన్నపిల్లలు ఉంటే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి మున్సిపాలిటీ కమిషనర్ నరసింహ, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## గణేష్ ఆలయంలో గణపతి పూజా కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా దంపతులు

సత్తుపల్లి, ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక)





వినాయచవితిని పురస్కరించుకుని సత్తుపల్లి పట్టణం జలగం పార్క్ వద్ద మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, తోట గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ ఆలయంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గణపతి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ మాలధారణ కమిటీ తో కలిసి పీఠం వద్ద పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజాల రాణి గణేష్, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, ప్రసన్న గణపతి కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు. తుమ్మూరు రామారావు రోడ్ లో... గణపతి నవరాత్రుల సందర్భంగా పట్టణ పరిధిలోని తుమ్మూరు రామారావు రోడ్ లో శ్రీ మహా గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన గణపతి పూజా కార్యక్రమం లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ భక్తులు, మహిళలతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, దాసరి చిట్టి, గణేష్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# పండుగ పూట తప్పని పడిగాపులు







-వర్షాన్ని లెక్కచేయకుండా యూరియా కోసం

క్యూ లైన్

-ఉదయం నుంచి క్యూ కట్టిన రైతులు

-అయినా దొరకని యూరియా బస్తాలు

-మండల వ్యవసాయ అధికారిని అడ్డుకున్న రైతులు.....

నంగునూరు, ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక):
పండుగ పూట రైతులు యూరియా బస్తాల కోసం నానా యాతనలు పడ్డారు. రాష్ట్రమంతా వినాయక చవితి పర్వదిన వేడుకల్లో ఉంటే సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని ఆగ్రోస్ ఎదుట బుధవారం కురుస్తున్న జోరువానను లెక్క చేయకుండా యూరియా బస్తాల కోసం క్యూ కట్టారు. బ్యాంకు తడుస్తూ వరుసలో నిలబడ్డప్పటికీ రతులందరికీ సరిపోయే బస్తాలు దొరకక పోవడంతో రైతుల నిరాశతో వెనుదిరిగారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదని ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్నప్పటికీ, క్షేత్ర స్థాయిలో రైతుల కష్టాలు తీరడం లేదు. ఇందుకు వర్షాన్ని లెక్క చేయకుండా పండుగ పూట యూరియా కోసం రైతులు క్యూ కట్టడమే సజీవ సాక్ష్యం. యూరియా కోసం నంగునూరులో విధవరం రైతులు పడరాని పాట్లు పడ్డారు. రైతులు ఉదయం నుంచే యూరియా బస్తాల కోసం క్యూ కట్టారు. కేవలం 550ల బస్తాలు మాత్రమే అందుబాటులో ఉండడంతో సగం మందికి కూడా యూరియా దక్కలేదు. ఈ సందర్భంగా బస్తాల కోసం రైతుల మధ్య తోపులాట జరిగింది. రాజగోపాల్ పేట పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. గంటల తరబడి వేచి చూసిన రైతులు యూరియా దొరకదని తెలిసి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వంపై ఆవేదనను వెళ్లగక్కారు. యూరియా అందుబాటులో లేక పంటల సాగుకు తాము ఇబ్బందులు పడుతుంటే, కొరత లేదని ప్రభుత్వం చెప్పడంపై రైతులు మండి పడ్డారు. ప్రభుత్వం సరైన ప్రణాళికతో యూరియాను అందుబాటులో ఉంచడంలో విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యూరియాను రైతులకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. యూరియా లేక తమ పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు.



### మండల వ్యవసాయ అధికారిని అడ్డుకున్న రైతులు

బుధవారం నంగునూరులోని ఆగ్రోస్ కేంద్రానికి 554 యూరియా బస్తాలు మాత్రమే వచ్చాయి. క్యూ లైన్లో రైతులు ఎక్కువ మంది ఉండడం, వర్షం కురుస్తుండడంతో రైతులకు టోకెన్లను వ్యవసాయ అధికారులతో పాటు, నంగునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధికారులు అందించారు. ఈ క్రమంలో వచ్చిన బస్తాల కంటే ఎక్కువ టోకెన్లు అందించారు. దీనికి తోడు ఆగ్రోస్ కేంద్రంలో బస్తాలను ఇచ్చేందుకు అవసరమైన ఓటీపీ కోసం రైతుల వద్ద ముందుగానే ఆధార్ కార్డులు తీసుకున్నారు. ఈ క్రమంలో రాసిన టోకెన్ల కంటే ఎక్కువ ఆధార్ కార్డులు తీసుకున్నారు. దీంతో అందరికీ బస్తాలు అందలేదు. ఆగ్రహించిన రైతులు మండల వ్యవసాయ అధికారి బి.గీతను అడ్డుకున్నారు. కదలకుండా కారు చుట్టుముట్టారు. తమకు యూరియా బస్తాలు ఇచ్చే వరకు కదలనిచ్చేది లేదంటూ అడ్డుకున్నారు. సుమారు రెండు గంటల పాటు కదలనివ్వలేదు. విషయం తెలుసుకున్న రాజగోపాలపేట ఎస్సై వివేక్ ఆధ్వర్యంలో పోలీసులు నంగునూరుకు చేరుకుని రైతులకు నచ్చజెప్పి పంపించారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## అధికారుల నిర్లక్ష్యం/ జలమయం అయిన నివాస ప్రాంతాలు రోడ్లు ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం

జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 28(తెలంగాణ పత్రిక)

జాహిరాబాద్ నియోజకవరగంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం తిరిగి పరిశీలించడం జరిగింది బారి వర్షాలకు రోడ్లు వెంచర్ లు అన్ని జలమయం అయ్యాయి వాగులు వంకలు బోర్లి పోతున్నాయి ప్రతిసారి వర్షాలు కురుస్తున్న సమయంలో ఇదే అదనుగా భావించి అల్లనా పశువదశాల వ్యర్థాలను నాళాలో ప్రవహిస్తున్న నీటిలో వదులుతున్నాడు దింతో చుట్టూ ప్రక్కల దుర్గంధంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు ప్రజలు అనారోగ్యానికి గురి అయ్యే అవకాశాలున్నాయి అల్లనా వ్యర్థాలను వదులుతున్న ప్రదేశాన్ని స్వయంగా పరిశీలించడం జరిగింది ఈ వ్యర్థాలు మొత్తం నారింజలో కలిసి నారింజ నీరు మొత్తం కలుషితమవుతున్నది ఈ విషయమై గత



జూన్ మాసంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులకు ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన నాటి నుండి నేటి వరకు చర్యలు తీసుకున్నది లేదు అధికారులు అల్లనా యాజమాన్యంతో కుమ్ముక్కై ఏ చర్యలు తీసుకోవడం లేదు మరియు నాళాలు కాలువలు మళ్లించి చిన్నవిగా చేసి అధికార పార్టీ నాయకులు వ్యాపారులు అక్రమంగా వెంచర్ లు ఏర్పాటు చేయడం జరిగింది ఆ అక్రమ వెంచర్ ల లో మొత్తం నీరు నిలబడి చేరువులను తలపిస్తున్నాయి గతంలోనే అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది వారు స్పందిస్తే ఇలా జరిగేదికాదు ప్లాట్లు కొనే వారు క్షుణ్ణంగా పరిశీలించి కొనుగోలు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి దీనికి కారణం ఇరిగేషన్ అధికారుల అసమర్థతే, మరియు ఈ బారి వర్షాలకు రోడ్లపై బారి లోతుగా నీరు నిలబడి అల్గోల్ మరియు రాయిపల్లి డి గ్రామాలకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి నారింజ పూర్తిగా నిండుకొని గేట్లు చేడిపోయి సరిగ్గా తెరుచుకోనందున నీరు వెనక భాగాన నిలబడి పంటపొలాల్లో నీరు నిలబడి పంట నష్టం జరుగుతున్నది గేట్లపై నుండి నిరంత వృధాగా కర్ణాటకకు తరలిపోతున్నది అధికారులు,ప్రభుత్వం చర్యలు తీసుకొని ఉంటే నీటిని కపడుకోనేవారం ఇప్పటి కైనా అధికారులు ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ శికారి గోపాల్ చల్లా శ్రీనివాస్ రెడ్డి సి యం విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్ ప్రతినిధి ఆగష్టు 28(తెలంగాణ పత్రిక)

ఈ రోజు శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి కొత్తూర్ శివారులో గల నారింజ బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇరిగేషన్ శాఖ అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు ముఖ్యంగా వరద నీటి ఉద్రితిని నిరంతరం పర్వేక్షించాలని అధికారులను అదేశంచారు ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంతాల లో నివాసముండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండరాదని నీళ్లలో ఉన్న కరెంటు పోల్స్ ను తాకడం మరియు



దగ్గర నుండి వెళ్లడం చేయరాదని పొంగి పొర్లే వాగులు వంకలను చూడటానికి వెళ్లకూడదని జలాశయాలు నిండుకుండల మారి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని పొంగిపోరిలే వాగులను దాటడానికి ప్రయత్నించకూడదని అన్నారు గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు సైతం లెక్క చేయకుండా నియోజవర్గం లో పర్యటిస్తూ వివిధ శాఖల అధికారులను తగిన సూచనలను చేస్తూ ,ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలని పలు శాఖల అధికారులను ఆదేశించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఎమ్మెల్యేతో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం,పాక్స్ చైర్మన్ మచ్చేందర్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మాజి పట్టణ అధ్యక్షులు మోహియోద్దీన్, మండల బీసీ సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్,ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్ మాజి సర్పంచ్ లు కరణ్ రాజ్ జగదీష్ శంకర్ కొత్తూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమేష్ రెడ్డి,నాయకులు శ్రీకాంత్ అరుణ్ పాప్ నాథ్ భీమ్ రావు రాథోడ్ నవీన్ తేజ శశి వర్ధన్ రెడ్డి,బి ఆర్ ఎస్వీ నాయకులు ఫయాజ్ గ్రామ నాయకులు యేసు అతీఫ్, రౌఫ్ రాజు శివరాజ్ తదితరులు ఉన్నారు

## వరద బాధితులకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుంది

–ఉమ్మడి జిల్లాల ఇన్చార్జి మంత్రి సీతక్క

కామారెడ్డి ,ఆగష్టు 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోని వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క తెలిపారు. గురువారం ఆమె కామారెడ్డి హౌజింగ్ బోర్డు, జిఆర్ కాలనీల్లో పర్యటించారు. హౌజింగ్ బోర్డు వద్ద వరద ధాటికి దెబ్బతిన్న బ్రిడ్జిని స్వయంగా పరిశీలించారు. అనంతరం జిఆర్ కాలనీలో ముంపుకు గురైన ఇండ్లలో బాధితులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాలనిలోకి వస్తున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబాలకు షబ్బీర్ అలీ ఫౌండేషన్ ద్వారా పండ్లు, ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశా రూ అనంతరం విలేకరుల తో మాట్లాడుతూ ఇంతటి విపత్తు జరగడం



బాధాకరమన్నారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో అర్ధరాత్రి మొదలైన వర్షం తెల్లారేసరికి బీభత్సం సృష్టించడం ఊహించని పరిణామమని తెలిపారు. వరద ధాటికి ఒక డాక్టర్, మరొక ఇద్దరు చనిపోయినట్టుగా తెలిసిందన్నారు. వారి కుటుంబాలను ఆదుకుంటామని సీఎం చెప్పారన్నారు. వరద ఉధృతి తీవ్రంగా ఉన్నట్టు గుర్తించామన్నారు. వరదలపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు చేపడుతుందన్నారు. ప్రాణ నష్టం ఎక్కువగా జరగకపోవడం సంతోషకరమైన విషయమని, ఆస్తినష్టం బాగానే ఉన్నట్టుగా తెలుస్తుందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరం అయితే తప్ప బయటకు రావద్దన్నారు. అధికారులతో సమీక్ష చేపట్టి సహాయక చర్యలను ముమ్మరం చేస్తామని పేర్కొన్నారు. ఆస్తినష్టం వివరాలను అధికారులతో సమీక్షిస్తామని తెలిపారు. మంత్రి వెంట ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కార్, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి









పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 28 ( తెలంగాణ పత్రిక )

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి గురువారం పరిశీలించారు.రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏరియల్ మార్గం ద్వారా పెద్దపల్లి జిల్లా లోని గోలి వాడ పంప్ హౌస్ వద్ద ఉన్న హెలిపాడ్ వద్దకు హెలికాప్టర్ ద్వారా చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు అనంతరం అంతర్గాం లోని శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు ను సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి, టి పి సి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పరిశీలించారు.లి ప్రాజెక్టుకు వస్తున్న వరద, ప్రస్తుతం ఉన్న నీటి నిలువ, దిగువకు వదులుతున్న వరద మొదలగు వివరాలను ముఖ్యమంత్రి తెలుసుకున్నారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణ పకడ్బందిగా ఉండాలని, వరద ముగిసే సమయానికి ప్రాజెక్టు నీటి నిల్వ పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు చేపట్టాలని సీఎం సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. వరద పెరిగే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు గోదావరి నీటిని తెలంగాణ రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా జంక్షన్ లాగా ఎల్లంపల్లి ప్రాజెక్టును ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిందని సీఎం తెలిపారు. నిపుణులు, ఇంజనీర్ల సూచనలు, సలహాలు తీసుకొని కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ , అన్నారం, సుందిల్ల ప్రాజెక్టు పునరుద్దరణ, మరమ్మత్తు అవకాశాలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట ఇరిగేషన్ సి.ఈ. సుధాకర్ రెడ్డి, ఎస్.ఈ. శ్రీనివాస్ గుప్తా, అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు, ఆర్డీవో గంగయ్య, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం

– రాజగోపాలపేట ఎస్సై వివేక్



నంగునూరు, ఆగష్టు 28(తెలంగాణ పత్రిక):

మట్టి గణపతిని పూజించి పర్యావరణం కలుషితం కాకుండా రక్షించాలని రాజగోపాలపేట ఎస్ఐ వివేక్ అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో నల్ల పోచమ్మ రోడ్డులోని దేవి నవరాత్రోత్సవ మండపం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన వినాయకుడి 22వ వార్షికోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా సాదుల రాజు ఆధ్వర్యంలో గ్రామస్థులకు మట్టి గణపతులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్ పేట ఎస్ఐ వివేక్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. పర్యావరణాన్ని కాపాడే లక్ష్యంతో మట్టి గణపతులను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోల రమేశ్ గౌడ్, చౌడుచర్ల జైపాల్ రెడ్డి, కోల మహేందర్ గౌడ్, ,కోల శ్రీధర్ గౌడ్, బూరుగు శ్రీనివాస్ గౌడ్, కోల సతీశ్ గౌడ్, ఎల్లాగౌడ్, వినోద్, వెంకటరెడ్డి, సాదుల పవన్ కుమార్, అరుణ్ , హరీశ్, కృష్ణ, నితీశ్, అభిలాష్, మనోజ్ కుమార్, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

–జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ జిల్లా:- ప్రతినిధి ఆగష్టు 28 తెలంగాణ పత్రిక

నిర్మల్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని, అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడిన కలెక్టర్, అత్యవసరమైతే తప్ప ఎవరూ ఇళ్ల నుండి బయటకు రాకూడదని కోరారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్నవారు, లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారిని గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించామని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబరు 9100577132 ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ప్రాజెక్టులు, చెరువులు పూర్తిస్థాయిలో నిండిపోవడంతో ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, ప్రజలు లోతట్టు పరిసరాలకు వెళ్లరాదని, మత్స్య కారులు, పశు కాపరులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. రోడ్లు, వంతెనలు దెబ్బతిన్న ప్రాంతాల్లో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. లక్ష్మణచందా మండలంలోని మునిపల్లి గ్రామంలో వాగు అవతలి వైపు చిక్కుకుపోయిన శంకర్ అనే పశువుల కాపరిని ఎన్డీఆర్ఎఫ్ బృందాల సహకారంతో సురక్షితంగా రక్షించగలిగామని కలెక్టర్ వివరించారు. జిల్లా ప్రజలంతా సురక్షితంగా ఉండాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపడుతున్నారని కలెక్టర్ భరోసా ఇచ్చారు.

ఈ విలేకరుల సమావేశంలో డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉప్పల ట్రస్ట్ సహాకారంతో రెండు ఇళ్ల నిర్మాణం

–నిరుపేదలకు అండగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్..



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ నగర్ కి చెందిన రెండు నిరుపేద వైశ్య కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో పూర్తిస్థాయి ఇండ్లను నిర్మించడంలో భాగంగా స్లాబు చెత్తూ రెండు ఇండ్లుకు వేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇంటి నిర్మాణస్తులు కల్వకుర్తి పట్టణానికి చెందిన శివ వసంత – స్వామి గుప్తా మరియు వేముల పార్వతమ్మ వారు ఉప్పల వెంకటేష్ అన్న కి రుణపడి ఉంటామని, వెంకటేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# సుంకిని విలేజ్ ను తనిఖీ చేసిన బోధన్ సబ్ కలెక్టర్ వికాస్

28.8.2025 తెలంగాణ పత్రిక.. బోధన్



మహాఉమ్మడి నిజాంబాద్ జిల్లా బోధన్ డివిజన్లోని. పోతంగల్ మండలం. సుంకిని గ్రామాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ వికాస్ మహా. అలాగే పలు గ్రామ లను సుంకిని గ్రామం లోతట్టు ప్రాంతమైన మంజీర నదికి దగ్గరగా ఉండటం వలన. ఆ గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భారీ వర్ష ప్రభావం ఉండడం వలన. పక్కనే మంజీరా నది ఉండడం వలన నది ప్రహం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులు సూచించారు. అలాగే బోధన్ డివిజన్ లోని కోపర్గా హంగర్ గా మరియు సాలురా గ్రామాలలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా గ్రామంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండడానికి దప్పు చాటింపులు వేయించాలని అధికారులను కోరారు.

# వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన మంత్రి ఎంపీలు



కామారెడ్డి ,ఆగస్ట్ 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రం లోని జి ఆర్ కాలనీలో వరద ప్రభావిత ప్రాంతాల పర్యటనలో మంత్రి శ్రీమతి సీతక్క , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ , జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ కామారెడ్డి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ , ఎంపీ సురేష్ శెట్కార్ పరిశీలించారు. వర్షాల కారణంగా రహదారులు కోతకు గురైన పరిస్థితులను, లోతట్టు గ్రామాల్లో ముంపు ముప్పును మంత్రి సీతక్క , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ , ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలను ఆరా తీశారు.

# నర్మాలలో బండి సంజయ్ కేటీఆర్ అలాయి బలాయి

-చిరునవ్వులతో పలకరింపులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 28



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని నర్మాల గ్రామానికి వచ్చిన కేంద్ర మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ మాజీమంత్రి స్థానిక శాసనసభ్యులు కేటీఆర్ విషయంలో తెలంగాణ రాజకీయాల్లో అరుదైన దృశ్యం కనిపించింది. నిత్యం ఇద్దరూ ఒకరిపై మరొకరు మాటల బాణాలు సంధిస్తూ.. పాలిటిక్స్ లో మరింత అగ్గి రాజేస్తారు. అలాంటి ఈ ఇద్దరు టఫ్ నేతలు సిరిసిల్ల జిల్లాలో ఎదురుపడి పరస్పరం షేక్ హ్యాండ్ ఇచ్చుకున్నారు. చిరునవ్వులతో అప్యాయంగా పలకరించుకున్నారు. కాసేపు సరదాగా ముచ్చటించుకున్నారు. దీంతో అక్కడ ఒక్కసారిగా సందడి వాతావరణం నెలకొంది.

# భారీ వర్షానికి ఔరంగానగర్ గ్రామంలో కుప్పకూలిన ఇల్లు

సంగారెడ్డి ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....



సంగారెడ్డి జిల్లా రాయికోడు మండలంలో ఔ రంగ్ నగర్ గ్రామంలో భారీ వర్షం కారణంగా కుప్పకూలిన ఇల్లు. ఇల్లు కూలిన బాధతో బాధితుడు ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతూ బాధితులు బి రాములు, బి బాలరాజ్, బి కవిత, బి హనుమంతు, భారీ వర్షాల కారణంగా వారి ఇల్లు కూలిపోవడంతో గ్రామ ప్రజలు ఆదుకోవాలని కోరుకుంటున్నారు. కానీ ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తుండటంతో బాధితులు కన్నీటి పరివంతం చెందారు. ఉన్న ఇల్లు కూలిపోవడంతో పునరావాసం కోసం వేరే వారి గుడిసెలో ఉండడం జరిగినది కనుక గ్రామస్తులు కూడా సహాయం అందించడం జరిగింది, కావున ఈ సమయంలో ప్రభుత్వం కుటుంబానికి ఆదుకోవాలని కోరుకుంటున్నాను అని బాధితుడు బి రాములు తెలిపారు. కార్యదర్శి గాని, మండల అధికారులు చూసి మా యొక్క బాధను అర్థం చేసుకొని సొంత ఇంటి కలలు కల్పిస్తున్నటువంటి పార్టీలకు అతీతంగా మేము నడుచుకుంటాము కాబట్టి మా యొక్క ఇల్లుకు ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు బాధితులు తెలిపారు.

# భారీ వర్షాల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు

-అనంతారం వాగు,ధర్మపురి గోదావరి ప్రాంతాన్ని,రాయపట్నం బ్రిడ్జిని సందర్శించిన జిల్లా ఎస్పీ

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) ఆగస్టు 28



జిల్లా లో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు అన్నారు.జిల్లా కేంద్రంతో పాటు అనంతారం వద్ద గల వాగును, ధర్మపురి గోదావరి ప్రాంతాన్ని, రాయపట్నం బ్రిడ్జిని సందర్శించారు. ఈ సందర్భంగా నది వద్ద ప్రస్తుత నీటి మట్టం, ప్రవాహం వేగం, సేఫ్టీ బారికేడ్లు, రక్షణ చర్యలను పరిశీలించారు. భారీ వర్షాల వల్ల ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల నుండి నీటి ప్రవాహం కొనసాగుతున్న దృశ్య నీటి ప్రవాహం ఉధృతంగా ఉంటుంది కావున నది పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నీటి ప్రవాహాని అంచనా వేయకుండా స్నానాలు చేయడానికి నది లోపలికి వెళ్లే ప్రయత్నం చేయవద్దన్నారు. వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు,కాలువలు,కుంటలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాల సమీపంలోకి వెళ్లవద్దని సూచించారు.అత్యవసర పరిస్థితిలో తప్ప బయటకు రాకూడదని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉండాలని, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని,ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా చైతన్య పర్చాలని సూచించారు. ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ధర్మపురి సి.ఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్.ఐ ఉదయ్ కుమార్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.

దుబ్బాక, ఆగస్టు28 (తెలంగాణ పత్రిక):



అక్బర్ పేట భూంపల్లి మండలంలోని కూడవెల్లి చిన్న వాగు ఉధృతంగా ప్రవహించడంతో చిన్న నిజాంపేట రహదారి రాకపోకలను గురువారం అధికారులు కూడవెల్లి దేవస్థానం వద్ద తాత్కాలికంగా నిలిపివేశారు. వాగు పై ప్రవాహం పెరిగిపోవడంతో వాహనదారులు, పాదచారులు ఎవరు రహదారిపై ప్రయాణించకుండా పోలీసులు హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కానిస్టేబుల్ మహేష్, నరసింహులుతో గస్తీ ఏర్పాటు చేశారు. ఖాజీపూర్ చెరువుకు ప్రవాహం పెరగడంతో రోడ్డుపైకి పెద్ద ఎత్తున వరద రావడంతో అక్కడ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజలను రాకపోకలపై నియంత్రణ లో ఉంచడం జరుగుతుందన్నారు. ఎవరూ ఆ ప్రాంతంలో ప్రయాణించవద్దని హెచ్చరించారు. భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలగకుండా అధికారులు తీసుకుంటున్న జాగ్రత్తలను ఆయన అభినందించారు. బుధవారం సాయంత్రం నుండి పొలం పనుల వద్దకు వెళ్లిన ముగ్గురు రైతులను కాపాడిన ఎన్డిఆర్ఎఫ్ సిబ్బందికి, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, అధికార యంత్రాంగానికి దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చెరువులు నిండుకుండలా ఉన్నాయని, అవసరమైతే తప్ప బయటకు రావద్దని ఏలాంటి ఇబ్బందులు ఎదురైనా జిల్లా అధికార యంత్రాంగానికి, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మానసిక వ్యాధితో బాధపడుతూ బ్రిడ్జిపై నుండి దూకి యువకుడు ఆత్మహత్య

-గురువారం ఉదయం యువకుడు మృతదేహం లభ్యం

(తెలంగాణ పత్రిక ఆగస్టు 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





మానసిక వ్యాధితో బాధపడుతూ బ్రిడ్జిపై నుండి దూకి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మంగళవారం తిరుమలాయపాలెం మండల పరిధిలోని రాకాసి తండా గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన సమాచారం మేరకు, మహబూబాబాద్ జిల్లా,మరిపెడ మండలం, వీరారం గ్రామానికి చెందిన సిద్ధముల.ఆదెమ్మ తన చిన్న కుమారుడు మునేష్ (25) మానసిక వ్యాధితో బాధపడుతున్నాడని, తన పెద్ద కొడుకు, కోడలుతో కలిసి మంగళవారం సాయంత్రం సుమారు 09 గంటల సమయంలో వారి ఆటోలో చిలకోడుపాడు గ్రామంలో ఓ భూత వైద్యుడు వద్దకు తీసుకెళుతున్న క్రమంలో రాకాసి తండా బ్రిడ్జి సమీపానికి రాగానే రోడ్డుపై గుంతలు,బురద ఉన్నందున ఆటో నెమ్మదిగా వెళుతున్న క్రమంలో ఒక్కసారిగా మునేష్ ఆటోలోనుండి కిందకు దూకి వెంటనే బ్రిడ్జిపై నుండి ఏటిలోకి దూకి ఆత్మహత్య కు పాల్పడినట్లు వారు తెలిపారు.కుటుంబ సభ్యులు యువకుడి ఆచూకీ గుర్తించేందుకు ప్రయత్నించిన రాత్రి సమయం కావడంతో అతడి ఆచూకీ లభించలేదు.! గురువారం గ్రామస్తులతో కలిసి సహాయక చర్యలు చేపట్టినప్పటికీ ఆ యువకుడి మృతదేహాన్ని గుర్తించలేకపోయారు. మరుసటి రోజు గురువారం ఉదయం మృతదేహం లభ్యం కావడంతో మృతుడి అన్నయ్య ఉప్పలయ్య ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# గ్రామ పంచాయతీల వారీగా ఓటర్లు జాబితా ప్రదర్శన

తెలంగాణ పత్రిక /ఆగస్టు 28/ అడవిదేవులపల్లి :



తెలంగాణ ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం గురువారం నాడు గ్రామ పంచాయతీల యెక్క వార్డ్ ల వారిగా డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ జాబితా ను అడవిదేవులపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలు మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయములో పబ్లికేషన్ చెయ్యడం జరిగిందని. ఎంపీడీవో మాతంగి రమేష్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి ఓటర్ లీస్ట్ గ్రామ పంచాయతీలలో మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని అదేవిధంగా గ్రామ పంచాయతీల వారిగా డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల వివరాలను మండల ప్రజా పరిషత్ కార్యాయం అడవిదేవులపల్లి లో పబ్లిష్ చేయుట జరిగిందని తెలిపారు కావున ఓటరు జాబితా పరిశీలించి గురువారం నుండి అనగా తేదీ 28.08.2025 నుండి తేది.30.08.2025 వరకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే సమర్పించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ మోషిన్ బిన్ అహ్మద్ పంచాయతీ కార్యదర్శులు చింతల శ్రీనివాస్ మరియు దుర్గయ్య, కృష్ణారెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశు వాహన సేవలు వినియోగించుకోవాలి

-జిల్లా మేనేజర్ రాజుకుమార్.

ఏటూరునాగారం(ములుగు) ఆగస్ట్28 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:



అత్యవసర పరిస్థితుల్లో ఎవరికి ఏ ఆపద వచ్చిన వెంటనే గుర్తొచ్చేది అంబులెన్స్ అలాంటి అత్యవసర వాహనాలు పెద్దలకే కాకుండా నవజాత శిశువుల నుండి 4 సంవత్సరాలలోపు పిల్లలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో ప్రభుత్వం ఏర్పాటు చేసిన నియో నెటల్ అంబులెన్స్ సేవలు బాలింత తల్లులకు ఇదో వరం అని ఈ ఉచిత సేవలు జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని 108,102 అత్యవసర వాహనాలకార్యనిర్వహణశాఖాధికారి రాజుకుమార్ సూచించారు. ఇందులో అప్పుడే పుట్టిన నవజాత శిశువుల జ్వరం,శ్వాశకోశ వ్యాధులు,ఉమ్మనీరు మింగడం, బరువు తక్కువగా,మూర్ఛ, కామెర్లు మొదలగు వ్యాధులకు కావాల్సినమందులు,అవసరం ఉన్నమందులతోపాటు,ప్రాణవాయువును అందించే కృత్రిమంగా ఆక్సిజన్ ని తయారుచేసుకునే ఇంక్యుబేటర్,నూతన శిశువుల నాడీ వ్యవస్థను గుర్తించే పరికరాలు, ఫోటో థెరపీ ,చిన్నపిల్లల గుండె సంబంధిత (పనితీరు) చికిత్స లు అందించడానికి అనుభవం ఉన్న అంబులెన్స్ టెక్నిషియన్ లు అందుబాటులో ఉండి24 గంటలు సేవలు అందిస్తారని సూచించారు.ఈ సేవలు ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుమొదలు,మండల ,జిల్లా స్థాయి ఆసుపత్రుల వరకు అలాగే 108 కి సమాచారం అందిస్తే ఇంటి వద్దకు వచ్చి అవసరమైన ప్రధమ చికిత్స అందించి మెరుగైన వైద్య సేవల కొరకు దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తారని ఇట్టి ఉచిత సేవలు జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# క్రైస్తవ హక్కుల రక్షణ సమితి ఉపాధ్యక్షులు మరియు దక్షిణ భారతదేశ ఇంచార్జిగా బిషప్ డా" పీటర్ నాయక్ లకావత్ నియామకం

(తెలంగాణ పత్రిక ఆగస్టు 28 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)







ఖమ్మం ప్రాంతానికి చెందిన బిషప్ డా" పీటర్ నాయక్ లకావత్ ను క్రైస్తవ హక్కుల రక్షణ సమితి ఉపాధ్యక్షులు మరియు దక్షిణ భారతదేశ ఇంచార్జిగా నియమిస్తూ నియామక పత్రాన్ని ఇటీవలే వరంగల్ రామన్నపేట పెంతేకోస్తు దేవుని మందిరంలో జరిగిన కార్యక్రమంలో క్రైస్తవ హక్కుల రక్షణ సమితి నేషనల్ ప్రెసిడెంట్ బిషప్ డా" జన్ను యిర్మీయా అందించారు . వీరితోపాటు జాతీయ కమిటీ లోనికి కొందరిని తీసుకొని వారికి కూడ పదవి బాధ్యతలను అప్పగించడం జరిగినది . ఈ సందర్భంగా నేషనల్ ట్రెజరర్ బ్రదర్ మాట్ల రాజు , కో- ఆర్డినేటర్ మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు రెవ.పి. విలియంకేరి , ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన , హనుమకొండ జిల్లా ఇన్చార్జి రెవ.పి.థామస్ రెడ్డి , నేషనల్ ఉపాధ్యక్షులు వరంగల్ జిల్లా అధ్యక్షులు రెవ.డా. జూపాక యాకోబు లు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో క్రైస్తవ హక్కుల రక్షణ సమితి నేషనల్ కల్చరల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బ్రదర్ జన్ను జోషి , బోయాజ్ , నేషనల్ అడ్వైజర్ పాస్టర్ జన్ను ఏసుపాదం , నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బ్రదర్ గుంటుకు రమేష్ , తెలంగాణ రాష్ట్ర అడ్వైజర్ బ్రదర్ ఎడ్ల కన్నయ్య , బ్రదర్ గుంటుకు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు .

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# వరదలతో కామారెడ్డి జిల్లా అతలాకుతలం

**కామారెడ్డి ,ఆగస్ట్ 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లా లోని చెరువులు నిండుకుండలా నిండుకొని కొన్ని చెరువులు కట్టలు తెగిపోగా గ్రామాలకు నుండి జిల్లా కేంద్రానికి రవాణా సౌకర్యం పూర్తిగా నిలిచిపోయింది వాగులు వంకలు పొంగి ప్రవహిస్తుండడంతో రాకపోకలు ఎక్కడికక్కడ నిలిపివేస్తూ పోలీస్ అధికారులు రెవెన్యూ అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు ప్రజలను వాహనదారులను ఎక్కడికి వెళ్ళనీయకుండా పూర్తి కాంక్షలు విధించారు బుధవారం చవితి పండగ రోజు కామారెడ్డి జిల్లా కేంద్రంలో మూడు కార్లు దోమకొండ మండలం సంగమేశ్వర్ ఎడ్ల కట్ట వాగులో ఒక కారు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాయి దీనితో అధికారులు పూర్తి జాగ్రత్తలు తీసుకున్నారు అలాగే ఎల్లారెడ్డి నియోజకవర్గంలో నీటిలో చిక్కుకున్న పదిమందిని ఎస్పీ రాజేష్ చంద్ర నాయకత్వంలో రిస్క్ టీం సహాయంతో క్షేమంగా రక్షించగలిగారు అలాగే బిపేట మండలం యాడారం గ్రామంలో చెరువు వద్ద నీటిలో చిక్కుకొని పోయిన గ్రామ రైతులను ప్రెస్క్యూటివ్ బృందం సహాయంతో ఎస్పీ రాజేష్ చంద్ర సురక్షితంగా రక్షించగలిగారు దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామం వద్ద ఎడ్ల కట్ట వాగు ప్రవాహంలో కారు చిక్కుకుపోయారు. జేసీబీ సహాయంతో కారులో ఉన్న జేసీబీ సాయంతో



కాపాడేలోపు వరద ఉధృతికి వారు కొట్టుకుపోయారు. రాజంపేట మండలం తలమడ్ల రైల్వే ట్రాక్ కింద నుంచి వరద నీరు ఉధృతంగా పారడంతో రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. రాజంపేట మండలం కొండాపూర్ లేత మామిడి తండాలో నీటి ప్రవాహంతో సుమారు 15 కుటుంబాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. తమను హెలికాప్టర్ ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వేడుకున్నారు.

**సాహసం చేసిన పోలీసులు.**

కామారెడ్డి హౌసింగ్ బోర్డు కాలనీలో పారుతున్న వరద ప్రవాహంలో చిక్కుకున్న వృద్ధురాలు, ఓ మహిళ, చిన్నారిని కామారెడ్డి పట్టణ సీఐ నరహరి పోలీసు సిబ్బంది రెస్క్యూ చేసి కాపాడారు. కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి ప్రాంతంలో వాగు ప్రవాహంతో రాకపోకలు నిలిచిపోయాయి.దబస్వన్నపల్లి, ఆర్గొండ ప్రాంతాల్లో వరద ఉధృతితో రెస్క్యూ ఆపరేషన్?కు ఆటంకాలు ఎదురయ్యాయి. కామారెడ్డి నియోజకవర్గంతో పాటు



ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ ప్రాంతాల్లో వరద నీరు ముంచెత్తింది. పలు ప్రాంతాల్లో రహదారులు తెగిపోయాయి. గున్కుల్? శివారులో నిజాంసాగర్ మంజీర వాగులో చిక్కుకున్న ఐదుగురుని పోలీసులు సురక్షితంగా రక్షించారు. రాజంపేట లో గోడ కూలి ఆర్ఎంపీ డాక్టర్ మృతి చెందాడు సంగమేశ్వర్ ఎడ్ల కట్ట వాగులో టూవీలర్ పై వెళ్తున్న వ్యక్తి బైక్ తో సహా వరదలో కొట్టుకుపోయాడు ఇంతవరకు ఆయన ఆచూకీ వెహికల్ ఆచూకీ లభించలేదు.

**రేపు విద్యాసంస్థలకు సెలవు**

జిల్లాలో భారీ వర్షం నేపథ్యంలో జిల్లాలోని విద్యాసంస్థలకు గురువారం సెలవు ప్రకటిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మరో 24 గంటల పాటు భారీ వర్షాలు ఉండడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. వరద ప్రాంతాల్లో పర్యటించవద్దని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని సూచించారు. సహాయం కోసం అధికారులను సంప్రదించాలని స

# వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు సూచనలు పాటించాలి

**-వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సూచన**

**కామారెడ్డి, ఆగస్ట్ 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాల కారణంగా ఏర్పడిన అత్యవసర పరిస్థితులు ఆరోగ్య శాఖ సంసిద్ధత ఏర్పాట్లను సమీక్షించడానికి ఈ రోజు రాష్ట్ర వైద్య ,ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డా.రవీందర్ నాయక్ మరియు తెలంగాణా వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా.అజయ్ కుమార్ కామారెడ్డి లో పర్యటించారు.. ఇట్టి పర్యటన లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో గల అత్యవసర వైద్య సేవల సదుపాయాల గురించి ఆరా తీశారు. అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి మరియు ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.గౌరవ ఆరోగ్య శాఖ



మంత్రి వర్యుల ఆదేశాల మేరకు ప్రతి మండల స్థాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలో గ్రామాల వారీగా ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరాలు ప్రతి రోజు నిర్వహించాలి మరియు ఇట్టి ఆరోగ్య శిబిరాల నివేదికలు రోజు వారీగా ఉన్నతాధికారులకు సమర్పించాలని సూచించారు. హౌసింగ్ బోర్డు కాలనీ , సత్య గార్డెన్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం లో ఆరోగ్య శాఖ తరపున ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేవునిపల్లి ని సందర్శించి పరిశీలించి మందుల కొరత ఇతర మౌలిక అవసరాల కొరత లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కామారెడ్డి జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి అని ఆదేశించారు. అధిక వర్షాల వల్ల ఏర్పడే సమస్యల వలన జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ తరపున ఏర్పాటు చేసిన అత్యవసర సేవలు , ఇతర ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శకాధికారి డా.చంద్రశేఖర్ , ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు , వైద్యు సిబ్బంది పాల్గొన్నారు.

# కోటగిరి ఉమ్మడి మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-డిసిసిబి మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి.**

**కోటగిరి తెలంగాణ పత్రిక ఆగష్టు 28.**

బాన్సువాడ నియోజకవర్గంలో భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి సూచించారు.రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో ఉమ్మడి కోటగిరి మండలంలోని ముంపు ప్రాంతాలను భాస్కర్ రెడ్డి పరిశీలించారు.సుంకిని గ్రామానికి ఆనుకుని పారుతున్న మంజీరా నది ప్రవాహాన్ని పరిశీలించిన ఆయన ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.రెండు రోజులుగా బాన్సువాడ నియోజకవర్గ వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలు





ఏవైనా సమస్యలు ఉంటే కంట్రోల్ కంట్రోల్ రూమ్ నెంబర్ కు ఫోన్ చేయాలని లేదా స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. నిజాంసాగర్ ప్రాజెక్టుకు ఇంట్లో భారీగా పెరుగుతున్నందున మంజీరా నదిలో నీటిని విడుదల చేస్తున్నారని మంజీరా నది ఉధృతి మరింత పెరుగనుందని ప్రజలకు తెలిపారు. మంజీరా పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మంజీరా నది ఉధృతి తగ్గేవరకు ప్రజలు అటువైపు వెళ్ళొద్దని రైతులు పొలాలకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజలకు పార్టీ కార్యకర్తలు అండగా ఉండాలని సమస్య ఉన్నవారికి భరోసా కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. తాను అందుబాటులోనే ఉంటానని ఏ సమస్య వచ్చినా తనకు వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు, ఉమ్మడి కోటగిరి మండలం మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్, కోటగిరి ఎస్సై సునీల్ ,సుంకిని మాజీ సర్పంచ్ మాధవరావు పటేల్, జుబేర్,షాజీ పటేల్, ఎజాజ్ ఖాన్, మాజీ ఎంపీటీసీ హనుమంతరావు పటేల్,స్థానిక నాయకులు ప్రజలు ఉన్నారు.

# వాహనదారులు జాగ్రత్తగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ఏటూరునాగారం(ములుగు) ఏటూరునాగారం ఆగస్ట్28 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**

జిల్లా లో రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలు, ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేసి అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా చేపట్టాలని స్పష్టం చేశారు. రహదారులపై నీరు ప్రవహిస్తున్న మార్గాల్లో ప్రయాణాలు జరగకుండా తగిన నియంత్రణ చర్యలలో భాగంగా ట్రాక్టర్లు లేదా ఇతర వాహనాలను అడ్డు పెట్టాలని ఆదేశించారు. ప్రజలు, వాహనదారులు ప్రభుత్వం మరియు అధికార యంత్రాంగం ఇచ్చే సలహాలు, సూచనలు కచ్చితంగా పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కంట్రోల్ రూమ్‌లో



24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వరద ఉధృతి ఎక్కువ ఐతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జాలర్లు చేపల వేటకు వెళ్లకుండా ఉండాలని కలెక్టర్ హెచ్చరించారు. అలాగే వర్షాల కారణంగా పశువులు ప్రమాదానికి గురికాకుండా చూడాలని, వాటిని మేత కోసం బయటకు వదలకుండా యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రజలందరినీ అప్రమత్తంగా ఉండాలని కోరుతూ ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణ నష్టానికి దారితీయొచ్చనని హెచ్చరించారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నట్లు తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- ఎమ్మెల్సీ అంజిరెడ్డి**



**నంగునూరు, ఆగస్టు 28(తెలంగాణ పత్రిక):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కృషి చేయాలని బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి కార్యకర్తలకు సూచించారు. గురువారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కేంద్రంలో కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ బలోపేతం చేయాలని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడి పనిచేయాలన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. నంగునూరులో పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఖానాపూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఆ గ్రామ మాజీ సర్పంచ్ కేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు చౌడుచర్ల వెంకట రాంరెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పరకాల తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు గంధం పరమేశ్వర్ రెడ్డి, రజనీకర్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పప్పు సురేందర్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, రజనీకర్, సతీశ్, రాంరెడ్డి, కిషన్, యాదయ్య, భాస్కర్, పరమేశ్వర్, కృష్ణ ప్రసాద్, అజయ్, అంబదాసు, రామ్ ప్రసాద్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ ఛాంపియన్ తానిపర్తి చికిత కు స్వాగతం

**-కుమారి తానిపర్తి చికితకు నా అభినందనలు..**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు .**



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 28 ( తెలంగాణ పత్రిక )**

ఆర్చరీ విభాగంలో ప్రపంచ యూత్ ఛాంపియన్ గా నిలిచిన చికిత పెద్దపల్లి నివాసి అయినందుకు ఎంతో గర్వకారణంగా ఉంది.అండర్ 21 కేటగిరి ఫైనల్ లో కొరియాకు చెందిన పార్క్ యేరీన్ పై విజయం సాధించి స్వర్ణ పతకం చేజిక్కించుకున్న పెద్దపల్లి నియోజకవర్గ ముద్దుబిడ్డ ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన కుమారి. తానిపర్తి చికిత మొదటి సారిగా హైదరాబాద్ కి విచ్చేసిన సందర్భంగా రాజీవ్ గాంధీ విమానాశ్రయంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రివర్యులు వాకిడి శ్రీహరి , రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పలువురు ఎమ్మెల్సీ బలమురి వెంకట్ తో కలిసి ఘన స్వాగతం పలికారు తదుపరి ఎమ్మెల్యే విజయరమణ రావు శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఈదుకుంటూ వెళ్లి....విద్యుత్ సరఫరా పునర్దించిన సిబ్బంది

**దుబ్బాక, ఆగస్టు28(తెలంగాణ పత్రిక):**



తోగుట మండల పరిధిలోని వెంకట్రావుపేట కు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో నిండుకుండలా నిండిన వనం చెరువులోకి ఈదుకుంటూ వెళ్లి మరమ్మతులు చేశారు. ఈ సంఘటన గురువారం జరిగింది వివరాలు ఈ విధంగా మండల పరిధిలోని వెంకట్రవుపేట వనం చెరువు నిండికుండలా నిండింది. చెరువు మధ్యలోని ఓ స్తంభంపై ఇన్సులేటర్ ఫెయిల్ అయి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది, ఆ స్తంభం వనంచెరువు మధ్యలో ఉంది గత మూడు రోజులు కురుస్తున్న భారీ వర్షాలకు నిండుకుండల నిండింది ఎలాగైనా విద్యుత్ సరఫరా అందించాలన్న లైన్మెన్ మల్లేశం, సిబ్బందితో ఈదుకుంటూ వెళ్లి ఇన్సులేటర్ సరిచేసి విద్యుత్ సరఫరా చేశారు. ఈదుకుంటూ వెళ్లి మరమ్మతులు చేసిన విద్యుత్ అధికారులకు, సిబ్బందిని ప్రజలు అభినందించారు.

## పాలేరు వాగులో గల్లంతైన కిన్నెర ఉపేందర్

**అనంతగిరి : ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక)**



అనంతగిరి మండలం గొండ్రియాలలోని పాలేరు వాగులో కిన్నెర ఉపేందర్ అనే యువకుడు గల్లంతు. పాలేరు వాగు దాటేందుకు పందెం వేసుకున్న ముగ్గురు యువకులు వరద పోటెత్తడంతో కొట్టుకుపోవడంతో అతని కోసం రెస్క్యూ ఆపరేషన్ గాలింపు చర్యలను నిర్వహిస్తున్న పోలీసులు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన ఆదివాసి ప్రజలు

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 28 (తెలంగాణ పత్రిక)



జన్నారం మండలంలోని పాలగోరి గ్రామ ఆదివాసి ప్రజలు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు వారి భూమి యొక్క సమస్యను తెలిపారు. గురువారం జన్నారం మండల కేంద్రానికి ఎమ్మెల్యే వచ్చిన సందర్భంగా ఆయనకు వారు వినతి పత్రం సమర్పించారు. జన్నారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో బ్యానర్ పట్టుకుని దాదాపు 6 గంటలు శాంతియుత నిరసన తెలిపారు. తమ పూర్వికులకు సర్వే నంబర్ 112లో ఇంటి మరియు వ్యవసాయ భూమి 631 ఎకరాల 33 గుంటల భూమి ఉండేదని, ఆ భూమి తమకు ఇప్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘాల నాయకులు, ఆదివాసులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులుగా ముత్తే సత్తయ్య ఎన్నిక

లక్షెట్టిపేట, ఆగష్టు 28,తెలంగాణ పత్రిక:



మంచిర్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఉపాధ్యక్షులుగా లక్షెట్టిపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ ముత్తే సత్తయ్య ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ప్రకటించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ గురువారం తెలిపారు. రాష్ట్రంలోని పలువురికి వివిధ హోదాల్లో బీజేపీ పదవులను ప్రకటించింది. దీనిలో భాగంగా ముఖ్యమైన పలువురు సీనియర్స్, రాజకీయ అనుభవం గల నాయకులను పదవులకు ఎంపిక చేశారు. పార్టీని బలోపేతం చేయడంలో కీలకంగా వ్యవహరించే నాయకులను ఎంపిక చేశారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్ష పదవిని కట్టబెట్టినందుకు మరింత బాధ్యతతో అందరినీ కలుపుకుని శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధికి పాటుపడుతానని ముత్తే సత్తయ్య వెల్లడించారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీజేపీకే పట్టం కడతారన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## దోమకొండ మండలంలో వరద ప్రాంతాలను పర్యటించిన అధికారులు నాయకులు



కామారెడ్డి, ఆగస్టు 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలో భారీ వర్షాలు కురిసి వరద ఉధృతి వల్ల నష్టపోయిన పలు గ్రామాలను గురువారం దోమకొండ ఎంపీడీవో నాయకులు సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. సంగమేశ్వర్ లో 10 ఆవులు నాలుగు గేదెలు మృతి చెందాయి రెండు ఆవులకు మాత్రమే ఇన్సూరెన్స్ ఉండగా మిగతా వాటికి లేవని బాధితుడు పోచయ్య తమ ఆవేదన తెలిపారు. సంగమేశ్వర్ గ్రామ దాటిన తర్వాత రెండు స్థలాల్లో రోడ్డు పూర్తిగా తెగిపోయింది అలాగే గొడుముకుల గ్రామంలో మరో రెండు చోట్ల తార్ రోడ్డు తెగిపోయింది. సంగమేశ్వర్ లో రెండు ఇళ్లలో నీళ్ళు చేరగా నిరాశ్రయులు అయ్యారు 35 మందికి మధ్యాహ్న భోజనం పథకం కింద భోజనాన్ని అందించడానికి పరిశీలించారు అలాగే గొట్టుముక్కల గ్రామంలో నిరాశ్రయులైన మరో 10 మందికి భోజన వసతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అనంతరెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్ తాటిపల్లి శ్రీకాంత్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి సంతోష్ రెడ్డి నాయకులు నల్ల శ్రీనివాస్ గోపాల్ రెడ్డి గ్రామాల లీడర్లు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మురళీనాయక్‌ను కలిసిన బ్రాహ్మణపల్లి కాంగ్రెస్ నాయకులు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌ను క్యాంప్ కార్యాలయంలో గూడూరు మండలం, బ్రాహ్మణపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి, పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్‌గౌడ్ మాట్లాడుతూ... పేదలు, గిరిజనులు అధికంగా ఉన్న బ్రాహ్మణపల్లి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని, అర్హులు అధికంగా ఉన్న నేపథ్యంలో మరికొన్ని ఇండ్లు కూడా మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని అనేక అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బ్రాహ్మణపల్లి గ్రామంలో చేపడుతోందని, ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరుపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామాన్ని ఎమ్మెల్యే సందర్శించాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూపతి శ్రీనివాస్, పూణెం యాకయ్య, బత్తుల రామన్న, జున్నూరి వెంకన్న, పబ్బోజు యాకాచారి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాతిపదికన వరద సహాయక చర్యలు చేపట్టాలి

-ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్

కామారెడ్డి ,ఆగస్టు 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకించి ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిర్మల్ జిల్లాలలో కొన్ని గంటల లోపే 49 సెంటీమీటర్ల నుండి 60 సెంటీమీటర్ల వరకు వర్షాలు కురవడంతో చెరువుల కట్టలు తెగి, చిన్న నీటి తరహా మరియు భారీ నీటి తరహా ప్రాజెక్టులన్ని ప్రమాదపు హెచ్చరికలతో ప్రవహిస్తూ, నివాసిత ప్రాంతాల్లోని ఇళ్లల్లోకి, పొలాల్లోకి నీరు చేరిందని, రోడ్లు, పల్లెలు, పట్నాలు జలమయమై, జలనిగ్బంధనంలో ప్రజలు బిక్కుబిక్కుమంటూ ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకుని జీవిస్తున్నారని, ఈ స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికను వరద సహాయక చర్యలు చేపట్టాలని ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్ డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లాలోని 44 హైవే పూర్తిగా నీట మునిగిపోయింది. హైదరాబాద్ నాగపూర్ హైవే లో ట్రాఫిక్ పూర్తిగా స్పందించిపోయిందని ఆయన అన్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు.

## బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనను విజయవంతం చేద్దాం

-కాంగ్రెస్ పాలన అంటే.. సెటిల్మెంట్లు, రియల్ఎ స్టేట్, కమీషన్లు

-రైతులు యూరియా కోసం రోడ్డెక్కిన పట్టింపు లేని ప్రభుత్వమిది

-బీఆర్ఎస్ నాయకులను వేధిస్తున్న గులాబీ జెండా వదలట్లేదు.

-నాయకులే పోయారు... కార్యకర్తలతో పార్టీ బలంగా ఉంది.

-వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.... అందరి లెక్కలు తెలుస్తాం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 28 తెలంగాణ పత్రిక





కొత్తగూడెం : ఎన్నికల్లో అలవి కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలయ్యాక హామీలను తుంగలో తొక్కి రైతులను, కార్మికులను, ఉద్యోగులు అన్నీ వర్గాల ప్రజలను మోసం చేసారని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూధన రావు విమర్శించారు. గురువారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మాజీ జెడ్పీటీసీ, ఎంపీపీ, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పదేళ్ళ కాలంలో మాజీ సీఎం కేసీఆర్ రైతులకు కన్నీళ్లు రాకుండా కాపాడుకున్నారని, అన్నీ వర్గాల ప్రజలు మెచ్చే విధంగా పరిపాలన చేసి కష్టాలను రూపుమాపారని గుర్తు చేశారు. కానీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపు హామీలతో మార్పు కావాలి అంటూ అబద్ధపు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం పార్టీ ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అంటేనే ఒకరెమో సెటిల్మెంట్లు, ఇంకొకరు రియల్ ఎస్టేట్, మరొకరు కమీషన్లతో దండుకుంటూ పాలనను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. పదేళ్ళ కాలంలో ఎన్నడూ యూరియా సమస్య రానీయకుండా పాలన చేస్తే సీఎం రేవంత్రెడ్డి ప్రభుత్వం రైతులను రోడ్డుమీదకు తీసుకువచ్చి యూరియా కోసం గంటల తరబడి లైన్లో వేచి ఉండేలా చేశారని, బీజేపీ, కాంగ్రెస్ కు చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపిస్తే వారు ఏ ఒక్క రోజు రైతుల కష్టాలు, ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేంద్రం చేసే పనులకు అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని ధ్వజమెత్తారు. ఏ ఒక్క ఎంపీ కూడా తెలంగాణ ప్రజల కష్టాల గురించి ఒక్కనాడు కూడా నోరు మెదపలేదని, వారి ధ్యాసంతా మాజీ సీఎం కేసీఆర్ పేరును తుడిచివేయాలనే కుట్రలు, కుతంత్రాలు, ప్రయత్నాలు చేస్తున్నారని కానీ కేసీఆర్ పేరును తుడిచివేయడం వారి జేజేమ్మల తరం కూడా కాదని స్పష్టం చేశారు. ప్రజలు ఛీ... కొడుతున్న ఇంకా ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదని, ఇంకా వారు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను ఇబ్బందులు పెట్టాలని, జైలులో వేయాలని జపం చేస్తున్నారే తప్ప పాలనపై పట్టు సాధించలేదని, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులే పాలనపై పెదవి విరుస్తున్నారని ఎద్దేవా చేశారు. యూరియా కోసం రైతులు కష్టాలు పడుతుంటూ ఏ ఒక్క మంత్రి, ఎమ్మెల్యే కూడా పీఏసీఎస్ కేంద్రాన్ని సందర్శించి రైతుల కష్టాలు వినలేని దౌర్భాగ్యస్థితిలో పాలకులు ఉన్నారని మండిపడ్డారు.స్థానిక సంస్థల్లో మెజారిటీ స్థానాలు మనవే.స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన సర్వేలో మెజారిటీ స్థానాలు బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందనే ఎన్నికలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆలస్యం చేస్తోందని, కోర్టు మొట్టికాయలు వేయడంతో ఎన్నికల నిర్వహణకు సన్నద్ధమవుతున్నారని వారు తెలిపారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఈ నెల 10, 11న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్యక్రమం ఉన్నందున నియోజకవర్గం వారీగా సమావేశాలు ఉంటాయని ప్రతీ ఒక్కరూ తమ అభిప్రాయాలు స్వేచ్ఛగా చెప్పవచ్చన్నారు. రాష్ట్రమంతటా మెజారిటీ స్థానాలను, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మెజారిటీ జెడ్పీటీసీలను గెలిచి జిల్లా పరిషత్ లను గెలవబోతున్నామని వారి సర్వేలో వెల్లడైందని వారు చెప్పారు. ఇటీవల కొంతమంది ఎమ్మెల్యేలు పార్టీ మారిన కానీ గ్రామస్థాయిలో ఒక్క కార్యకర్త కూడా వారి వెంట వెళ్ళకపోవడం బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్, కేటీఆర్ పైన ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. పార్టీ మారిన వారు ఏ పార్టీలో ఉన్నారో వారికే తెలియదని, కొంతమంది బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని చెబుతున్నారని వారందరూ మరీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగే సమావేశాలకు ఎందుకు రావడం లేదని, ఎక్కడ ఉండాలో అక్కడే ఉన్నామని ఎమ్మెల్యేలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. పార్టీ మారని మన బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వేధింపులకు గురిచేసి, అరెస్టులు చేస్తున్నారని, రౌడీ షీట్ తెరుస్తామని బెదిరిస్తున్నారని అయినా కూడా ఏ ఒక్కరూ బెదరకుండా గులాబీ జెండాను వీడకుండా పార్టీని అంటిపెట్టుకొని ఉన్నారని వారందరినీ కండ్లలో పెట్టి కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా కాంగ్రెస్ నాయకులే వీధి రౌడీల్లాగా ప్రవర్తిస్తున్నారని, గత పదేళ్ళలో ఏనాడు కూడా బీఆర్ఎస్ నాయకులు అలా ప్రవర్తించలేదని, వచ్చేది. బీఆర్ఎస్ ప్రభుత్వమేనని వారందరినీ గుర్తు పెట్టుకుంటామని, వారికి తగిన రీతిలో బుద్ధి చెప్తామని హెచ్చరించారు. అధికారం శాశ్వతం కాదని వారు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి వారి రిజర్వేషన్ ప్రకారం టిక్కెట్లు కేటాయిస్తామని ఎవరూ అధైర్యపడాల్సిన పని లేదని, కార్యకర్తలను కాదని తాము ఏమి చేయమని అంతిమ నిర్ణయం అధిష్టానందేనని ఎటువంటి పైరవీలకు చోటు లేకుండా తామంతా అభ్యర్థుల కోసం శ్రమిస్తామని భరోసానిచ్చారు. స్థానిక సంస్థల్లో పోటీ చేసే ఆశావాహులంతా తమ బయోడేటాను పార్టీ కార్యాలయంలో ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, బానోతు హరిప్రియానాయక్, మెచ్చా వెంకటేశ్వరరావు, భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ మానె రామకృష్ణ, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ కాపు సీతాలక్ష్మీ, పార్టీ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మండల అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, సర్పంచ్లు, వార్డు సభ్యులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.మరణించిన నాయకులకు సంతాపం.బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేసి ఇటీవల అనారోగ్యంతో మరణించిన అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేటకు చెందిన తూతా నాగమణి, వైరా నియోజకవర్గంకు చెందిన జడల వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం నుంచి వారు చేసిన కార్యక్రమాలు, ఎదురైన ఇబ్బందులను గుర్తు చేసుకొని వారి సేవలను కొనియాడారు.

# ప్రతి ఒక్క రైతుకు యూరియా అందజేస్తాం

-ఎవరు ఆందోళన చెందవద్దు.

-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) ఆగస్ట్28 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్.





జిల్లాలో వ్యవసాయ పంటలను పండిస్తున్న ప్రతి ఒక్క రైతుకు యూరియా బస్తాలను అందజేయడం జరుగుతుందని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయాన్ని జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ తో కలిసి యూరియా స్టాక్రికార్డులనుపరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం 200 మంది రైతుల పేర్లను నమోదు చేసుకోగా వారికి ఈ రోజు యూరియా బస్తాలను అందజేయడం జరుగుతుందని, గురువారం పేర్లు నమోదు చేసుకున్న వారికి సాయంకాలం వరకు బస్తాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రైతులందరికీ పూర్తిస్థాయిలో యూరియా బస్తాలను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అపోహలను నమ్మి రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు. గురువారం వర్షం తగ్గుముఖం పట్టడం వల్ల ఒకేసారి రైతులందరూ కార్యాలయానికి చేరుకున్నారని, యూరియా బస్తాలు దొరికే పరిస్థితి లేదంటూ కొందరి తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. రానున్న రోజులలో జిల్లాలోని రైతులందరికీ సరిపడ యూరియా బస్తాలను నిలువ చేస్తామని, దీనికి ప్రతి ఒక్క రైతు సహకరించాలని కోరారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com